సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం | 25 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 35
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం పంచమి సా.6.49, ఉత్తరాషాఢ రా.9.00, వర్జ్యం రా.1.09 నుంచి 2.49 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.20 నుంచి 9.05 వరకు తిరిగి రా.10.29 నుంచి 11.19 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




5 లో

- 331 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్
- కీలకమైన 26,000 స్థాయిని కోల్పోయిన నిఫ్టీ
- ఐటీ మినహా అన్ని రంగాల షేర్లలో అమ్మకాలు
- శుక్రవారం నాటి పతనం నుంచి కోలుకున్న రూపాయి

## కర్ణాటకలో సీఎం మారనున్నారా?



6 లో

నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వందేనన్న సిద్దరామయ్య

కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొత్త చర్చకు తెరతీసేలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తే.. ఐదేళ్లు సీఎంగా కొనసాగుతానని అన్నారు. సీఎం మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉందని వెల్లడించారు.

### భద్రతా మండలి సంస్కరణలు

# ఇకపై ఆప్షన్ కాదు

- ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశం ఐబిఎస్ఏది
- ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగుదాం
- ఐబిఎస్ఏ నేతల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ
- దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశం పలు అంశాలపై చర్చ
- స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు పరస్పర అంగీకారం



6 లో

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఒక ఎంపిక కాదని అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా- ఐబిఎస్ ఏ నేతల శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం విచ్ఛిన్నమై విభజనలతో కనిపిస్తున్న ఈ సమయంలో ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని ఐబిఎస్ ఏఅందించగలదని మోదీ చెప్పారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా-డ-సిల్వాలకు ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు.

## పార్టీల విరాళాలకు లెక్కా పత్రం ఉండదా?

- రాజకీయ పార్టీలకు 'క్యాష్ డొనేషన్స్'పై పిటిషన్
- కేంద్రం, ఈసీకి నోటీసు జారీ చేసిన సుప్రీంకోర్టు
- కాంగ్రెస్, బీజేపీలకు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ

వివరాలు-6లో

### 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

# ప్రమాణ స్వీకారం



6 లో

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రధాని మోడీ, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు కేంద్ర మంత్రులు హాజరు

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

## కూంబింగ్‌లు ఆపేయండి

- ఫిబ్రవరి వరకు సమయమిస్తే జనజీవన స్రవంతిలో కలుస్తాం
- ఆయుధాలు వదిలేసి సాధారణ జీవితం గడుపుతాం
- స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట మావోయిస్టుల లేఖ



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### తెలంగాణా

## దిగ్బంధనం



3 లో

- జీవో నెంబర్ 46ను ఉపసంహరించుకోవాల్సిందే
- మోసం చేసే ప్రయత్నాలు మానుకోకపోతే భరతం పడతాం : ఆర్. కృష్ణయ్య
- నమ్మించి నట్టేట ముంచిన ప్రభుత్వంపై ధ్వజమెత్తిన వకులాభరణం కృష్ణ మోహన్
- ప్రకటించింది ప్రభుత్వమే అన్యాయం చేస్తుంది ప్రభుత్వమే : ఎన్. శంకర్

### స్వయం సహాయక మహిళా

## సంఘాలకు శుభవార్త

- రూ. 304 కోట్ల వడ్డీలేని రుణాలు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క



2 లో

స్వయం సహాయక మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వము జమ చేసింది. మొత్తం 3,57,098 సంఘాలకు ఈ నిధులు చేరాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పంచాయతీ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క.. సెర్ప్ సీఈఓ దివ్యాదేవరాజన్, జిల్లా డిఆర్డిఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఏటూరునాగారం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

### మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే

# మా లక్ష్యం

- మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- కొడంగల్‌లో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సీఎం



2 లో

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.

## అంతా ఇంతే!




చదువుకోకపోతే రాజకీయ నాయకులు అవ్వొచ్చు కదా !

### కమలం పార్టీ నేతలకు

# రాష్ట్ర అధ్యక్షుడే టార్గెట్ ?

- తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిపై విమర్శలు తీవ్రం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ గల్లంతు
- బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా అట్టర్ ప్లాప్ అయ్యిందా..?
- పార్టీ సోషల్ మీడియాపై రాష్ట్ర అధ్యక్షుడు గరం గరం
- అసలు కాషాయ పార్టీలో దుర్భర పరిస్థితి దేనికి నిదర్శనం ?







3 లో

ఇటీవల రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామ చంద్రరావుపై సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి. మరోవైపు ఇతర పార్టీల విమర్శలు యధాతథం. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి డిపాజిట్ గల్లంతవ్వడంతో విమర్శలు మరింత తీవ్రమవుతున్నాయి.

### రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి

# వేగంగా అడుగులు



2 లో

- ఒక్కోదగ్గర ఒక్కో విధంగా ఆలయాల అభివృద్ధి
- బాసర నుంచి కీసర దాకా అన్ని డెవలప్ చేస్తున్నం దేవాదాయ శాఖ
- ప్రజా ప్రభుత్వంలో దేవాలయాల ఆదాయం ఘనంగా పెరిగింది
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యత : మంత్రి కొండా సురేఖ

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు
# ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

● కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా ● రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
● కొడంగల్ లో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సీఎం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 24): మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రూ. 5.83 కోట్లతో నియోజకవర్గంలో 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, రూ. 5.01 కోట్లతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణం, రూ. 3 కోట్లతో నియోజకవర్గంలో 10 భవనాల నిర్మాణం, రూ. 3.65 కోట్లతో బంజారా భవన్ కోసం అదనపు సౌకర్యాలు (కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా మరియు విద్యుదీకరణ),రూ. 1 కోటితో కొడంగల్‌లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌కు శంకుస్థాపన, రూ. 1.30 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం.రూ. 1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రూ. 4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు %ఽ% కాంపౌండ్ వాల్స్ నిర్మాణం,రూ. 4.45 కోట్లతో సిసి రోడ్లు %ఽ% భూగర్భ డ్రైనేజీలు (యుజిడిలు) నిర్మాణం, రూ. 2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు గ్రంథాలయ భవనాల ప్రారంభం, రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ,రూ. 5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం, రూ. 4.50 కోట్లతో కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రాల్లోని కోటి మంది ఆడపడుచులను గౌరవించే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ఆడపడుచుల పేరుననే చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత



ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకోవడం, ఆర్టీసీ లో అద్దె బస్సులు నడిపించే విధంగా వెయ్యి మంది మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించుకునేందుకు సహకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత వి విద్యుత్తును అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక, విద్యా రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా కృషి చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా



మైనార్టీ శాఖ ద్వారా 625 లబ్ధిదారులకు ఆర్థిక సహాయ నిమిత్తం వికారాబాద్ , నారాయణపేట జిల్లాలోని కొంతమంది లబ్ధిదారులకు పౌల్ట్రీ, గొర్రెల ఫామ్ ఏర్పాటు నిమిత్తం ఆర్థిక సహాయ చెక్కులను ముఖ్యమంత్రి అందజేశారు.కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న ఆర్టీసీ బస్సును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల సభ్యులకు 300 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ముఖ్య మంత్రి అందజేశారు.కొడంగల్, కోస్గి, మద్దూర్,బొంరాస్ పేట, దౌల్తాబాద్, గుండుమల్, కొత్తపల్లి, దుద్యాల మండలాలలో అక్షయ పాత్ర వారు మధ్యాహ్న భోజనం అందిస్తున్న హరే కృష్ణ ఫౌండేషన్ కిచెన్ షెడ్ కు భూమి పూజ చేశారు. అక్షయ పాత్ర ద్వారా 312 పాఠశాలల్లోని 28 వేల విద్యార్థులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పోలీస్ హౌసింగ్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి, విజయ కుమార్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నా యక్, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేక అధికారి వెంకట్రెడ్డి, అక్షర పాత్ర ఫౌండేషన్ చైర్మన్ సత్య గౌడ చంద్రప్రభు దాస్‌జీతోపాటు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ

● 3.50 లక్షల ఎస్‌హెచ్‌జీలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు
● ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను నేడు మంగళవారం పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణి పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డేలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందయించడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరిత గతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు.

# రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి వేగంగా అడుగులు

● ఒక్కోదగ్గర ఒక్కో విధంగా ఆలయాల అభివృద్ధి ● బాసర నుంచి కీసర దాకా అన్ని డెవలప్ చేస్తున్నం దేవాదాయ శాఖ
● ప్రజా ప్రభుత్వంలో దేవాలయాల ఆదాయం ఘనంగా పెరిగింది ● భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యత : కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల ఆదాయం గతం కంటే ఘనసీయంగా పెరిగింది. గత ప్రభుత్వంలో పదేండ్లు ముఖ్యమంత్రి చేసిన ఒక నాయకుడు కేవలం ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేయగా... ప్రజా ప్రభుత్వంలో మాత్రం అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు సర్కారు కృషి చేస్తున్నది. అందుకే, ఆదాయం పెద్ద ఎత్తున పెరిగింది. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు ఆదాయం వస్తే... ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతున్నాయి.

కార్తీక మాసంలో... యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి ప్రజా ప్రభుత్వంలో భారీ ఆదాయం వచ్చింది. ఈ సమయంలోనే స్వామివారిని దర్శించుకున్న మొత్తంగా 20 లక్షల 52 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రజా ప్రభుత్వం భక్తులకు వసతులు కల్పించడం పెరగడంతో... భక్తుల సంఖ్య పెరిగిందని ఎండోమెంటు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. టెంపుల్ కు ఆదాయం 17 కోట్ల 62 లక్షల 33 వేల 331 రూపాయలు వచ్చాయి. అయితే, గతేడాది ఆదాయ 14 కోట్ల 30 లక్షల 69 వేల 481 రూపాయలు వచ్చిన పరిస్థితి ఉంది. మొత్తంగా పరిశీలిస్తే... గతేడాది కంటే 3 కోట్ల 31 లక్షల 63 వేల 850 ఆదాయం స్వామివారి దేవాలయానికి అధికంగా వచ్చింది. అయితే, ఈ ఆదాయం కూడా టెంపుల్ అభివృద్ధికే ఉపయోగించనున్నామని దేవాదాయ శాఖ స్పష్టం చేస్తున్నది.

గత ప్రభుత్వం కేవలం ఒక టెంపుల్ మాత్రమే డెవలప్ చేసిన పరిస్థితి ఉన్నది. అయితే, మా ప్రభుత్వం మాత్రం వేములవాడ, భద్రాద్రి, కొండగట్టు, ధర్మపురి మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని చాలా దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నం. బాసర, కీసర%ౕా% భద్రాద్రి, భద్రకాళి ఐనవోలు, కొమురవెల్లి ఇలా ఎన్నో టెంపుల్ లను డెవలప్ చేస్తున్నం. వాటి విస్తరణ పనులు నడుస్తున్నాయి. వీలైనంత వేగంగా పనులు చేపడుతున్నం. టెంపుల్ పనులు పూర్తి చేసేదాకా మేం నిద్రపోం. అయితే, భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేసేందుకే తాము ఈ చర్యలు చేపడుతున్నారు

# పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం

### ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ మేరకు వివరాలను సమర్పించింది. ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొంది. అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి సమర్పించిన సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్లను ఎన్నికల సంఘానికి పంపింది. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లతో పాటు.. లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ల ప్రక్రియను కూడా పూర్తి చేసింది. కాగా.. నేడు హైకోర్టులో స్థానిక ఎన్నికల పిటిషన్ పై విచారణ జరగాల్సి ఉండగా.. ప్రధాన జడ్జి సెలవులో ఉండటంతో రేపటికి విచారణ వాయిదా పడింది. ఈ విచారణ అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. 12,733 పంచాయతీల్లో ఉన్న 1,12,288 వార్డుల్లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది.

# స్వయం సహాయక మహిళా సంఘాలకు శుభవార్త

● రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం ● ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్వయం సహాయక మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వము జమ చేసింది. మొత్తం 3,57,098 సంఘాలకు ఈ నిధులు చేరాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పంచాయతీ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క. సెర్ప్ సీఈఓ దివ్యాదేవరాజన్, జిల్లా డిఆర్డిఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఏటూరునాగారం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా నిలబెట్టడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరఫునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు. ఇవి కాకుండా పట్టణ మహిళా సంఘాలకు సుమారు రూ. 300 కోట్ల వడ్డీ లేని రుణాలను చెల్లించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల ఆర్థిక భద్రత కోసం వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ, వారి అభివృద్ధికి దారితీసే పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలపై వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వాటిని భరిస్తోందని, మహిళల సాధికారతను శాశ్వతంగా నిలబెట్టే విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

గత ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని, స్వయం సహాయక మహిళలు కష్టపడి పొదుపుగా పెట్టుకున్న అభయహస్తం నిధులను కూడా కాజేసిందని గుర్తు చేశారు. మహిళల కష్టాన్ని



దోచుకున్న బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కే లేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు నిధులను పారదర్శకంగా, సకాలంలో అందిస్తూ వారి ఆర్థిక శక్తిని మరింతగా పెంచే దిశగా కృతనిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు.

## నేను రాజీనామా చేయడం లేదని స్పష్టం చేసిన కడియం..

● స్పీకర్ నిర్ణయం తర్వాత నా కార్యాచరణ ఉంటుందని ప్రకటన..
● ఏ నిర్ణయమైనా నియోజకవర్గ ప్రజల సహకారం నాకు ఉంటుంది ● చాలామంది ఎమ్మెల్యేలు, మంత్రులు అవుతారు..
కడియం అంటేనే ఓ బ్రాండ్..



నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సన్నాక సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు.. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం.. మరోవైపు, స్పీకర్ గడ్డం ప్రసాద్.. పార్టీ ఫిరాయింపులపై ఎమ్మెల్యేల వివరణ తీసుకుంటున్న సమయంలో.. తన రాజీనామాపై జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన కడియం శ్రీహరి.. నేను రాజీనామా చేయడం లేదని స్పష్టం చేశారు.. అయితే, స్పీకర్ నిర్ణయం తర్వాత నా కార్యాచరణ ఉంటుందని.. ఏ నిర్ణయమైనా నియోజకవర్గ ప్రజల సహకారం నాకు ఉంటుందన్నారు.. చాలామంది ఎమ్మెల్యేలు, మంత్రులు అవుతారు.. కానీ, తొందరగా ప్రజలు వాళ్లను మర్చిపోతారు.. కానీ, నన్ను మర్చిపోయిన వాళ్లు లేరని.. కడియం అంటేనే ఓ బ్రాండ్ అని పేర్కొన్నారు.. ఇక, జూబ్లీహిల్స్ ఎన్నికలపై బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేశాయి.. కానీ, బీజేపీకి డిపాజిట్ కూడా రాలేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఒక్క సర్పంచ్ కూడా గెలుచుకోదు అని జోస్యం చెప్పారు కడియం శ్రీహరి.. బీఆర్ఎస్ తోనే కాంగ్రెస్ కు పోటీ అన్నారు.. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవంగా బలపరిస్తే గ్రామ అభివృద్ధి కి 10 లక్షల రూపాయలు ఇస్తాం.. సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే 25 లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధికి ఇస్తాను అని ప్రకటించారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. కాగా, తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారం హాట్ టాపిక్ అయిన విషయం విదితమే..

# ఆపరేషన్ కగార్‌తో విదేశాలకు మావోలు?

● నూతన వ్యూహానికి ఆదిలోనే పోలీసుల చెక్! ● పథకం అమలుక్రమంలో పట్టుబడిన హిడ్మా?
● మారేడుమిల్లిలో వరుస రెండు ఎన్‌కౌంటర్లు ● అనుమానాలూ.. ప్రశ్నలూ.. ఊహాగానాలు
● మావోయిస్టు పార్టీ ప్రకటిస్తేనే వాస్తవాలు తెలిసేది ● ఇప్పటికే విదేశాల్లో సీనియర్ నేత గణపతి?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ మావోయిస్టు పార్టీని అల్లకల్లోలం చేస్తోంది. అగ్రనాయకత్వమే లక్ష్యంగా భద్రతాబలగాలతో దాడులు చేస్తూ ఊచకోత కోస్తోంది. మార్చి 31 డెడ్‌లైన్‌గా దండకారణ్యమంతా నెత్తురుటేర్లు పారిస్తోంది. కేంద్రం దెబ్బకు వందల మంది ఎన్‌కౌంటర్లలో మృత్యువాతపడుతుండగా, మిగిలిన వారు ప్రాణ రక్షణకు లొంగిపోతున్నారు. మెజారిటీ నాయకత్వాన్ని కోల్పోయి పూర్తిగా దెబ్బతిని కోలుకోలేని స్థితిలోకి చేరిన పార్టీ 'ఆఖరి వ్యూహాన్ని' అమలు చేసేందుకు సిద్ధమైందా? అంటే ఔనని అంటున్నారు. అనేక తర్జన భర్జనలు, చర్చల అనంతరం ఆమోదించిన ఈ చివరి ప్రణాళిక 'విదేశాల్లో షెల్టర్' అమలు సైతం.. నిఘా వర్గాల చేతికి చిక్కి 'భారీ' నష్టాన్ని చవిచూసినట్లు భావిస్తున్నారు. నిన్నటి వరకు మాడ్ కేంద్రంగా సాగిన మావోయిస్టుల చర్చ ఒక్కసారిగా 'ఆంధ్రప్రదేశ్' వేదికగా మారడానికి ఇదే ప్రధాన కారణమనే ఊహాగానాలు సాగుతున్నాయి. కొద్దికాలం వరకు శత్రు దుర్భేద్యంగా ఉంటూ మావోయిస్టులకు పెట్టని కోటలా ఉన్న అబూజ్ మాడ్.. ఆపరేషన్ కగార్ కారణంగా చిన్నాభిన్నామై తలదాచుకునేందుకు నాయకత్వం తల్లడిల్లుతున్నది. ఈ పరిస్థితుల్లో వెంటాడుతున్న శత్రువు నుంచి పార్టీ ప్రధాన నాయకత్వ రక్షణకు 'విదేశీ షెల్టర్' వైపు మొగ్గుచూపారని భావిస్తున్నారు. ఈ క్రమంలో కొంత నాయకత్వాన్ని శ్రీలంకకు తరలించేందుకు ప్రయత్నించేందుకు చేసిన ప్రణాళిక అమలులోనే పోలీసు ఇంటెలిజెన్స్ వర్గాల చేతికి చిక్కి 'హిడ్మా'తో సహా పలువురు ఆయన ముఖ్య టీం మారేడుమిల్లి అడవిలో ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టు తెలుస్తున్నది.

**విదేశీ షెల్టర్ వ్యూహాత్మక నిర్ణయం?**

మావోయిస్టు పార్టీ పై అప్రతిహతంగా సాగుతున్న నిర్భంధం, పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా అనేక మంది కేంద్ర కమిటీ సభ్యులు ఎన్‌కౌంటర్‌లలో ప్రాణాలు కోల్పోవడంతో పాటు పార్టీ కేంద్ర కమిటీ నాయకులు మల్లోజుల వేణుగోపాల్, తక్కెళ్ళపల్లి వాసుదేవరావులు వందల మంది నాయకులు, కేడర్ సహా ఆయుధాలతో లొంగుబాట్లు జరిగాయి. దీని తర్వాత మరికొంత మంది పోలీసుల ముందు లొంగిపోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్టు ప్రచారంలో ఉన్న దేవ్‌జీ నాయకత్వంలో వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. అదే 'విదేశాల్లో షెల్టర్'! పొరుగు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకల్లో ఏది అనుకూలంగా ఉంటుందని పరిశీలించి శ్రీలంకను ఎంపిక చేసినట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. నేపాల్‌పై భారత్ పట్టు, బంగ్లాదేశ్‌లో అస్థిర రాజకీయ పరిస్థితులున్నందున శ్రీలంక వైపు మొగ్గు చూపినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే హిడ్మా నాయకత్వంలో ఏపీ మీదుగా శ్రీలంకకు వెళ్ళేందుకు అవసరమైన ప్రణాళిక కొనసాగుతున్న క్రమంలో జరిగిన లీక్.. మొత్తం ప్లాన్‌ను దెబ్బతీసినట్లు చెబుతున్నారు. ముందు హిడ్మా ఆయన బృందం, తదుపరి దేవ్‌జీ ఇతర ముఖ్యనాయకులు తరలివెళ్ళాలని భావించినట్లు చర్చసాగుతోంది. ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన చంద్రన్న, ప్రకాశ్‌లాంటివారు లొంగిపోయేందుకు పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు భావిస్తున్నారు. కొంత పరిస్థితులు చక్కబడిన తర్వాత నాయకత్వం తిరిగి దేశానికి వచ్చేందుకు ప్రణాళిక రూపొందించి, అందుకు అవసరమైన ఏర్పాట్లు సైతం చేసుకున్నారన్న చర్చలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గణపతి అలియాస్ లక్ష్మణరావు వయోభారంతో పార్టీ బాధ్యతలనుంచి తొలిగినప్పటికీ సురక్షితమైన షెల్టర్‌లో తలదాచుకున్నారనే చర్చ కొద్ది రోజుల క్రితం వరకు జరిగింది. కానీ, కగార్ ఆపరేషన్ తర్వాత గణపతిని కూడా విదేశాలకు పంపించినట్లు చెబుతున్నారు.

**హిడ్మా ఎన్ కౌంటర్ తర్వాత ఎన్ కౌంటర్, భారీ అరెస్టులు**

గత నెల 26వ తేదీ నుంచి సెంట్రల్ ఇంటెలిజెన్స్, ఛత్తీస్‌గఢ్ మహారాష్ట్ర, ఒరిస్సా, ఏపీ.. నాలుగు రాష్ట్రాల నిఘా వర్గాల సమన్వయంతో అత్యంత పకడ్బందీగా, చాకచక్యంగా తెరవెనుక చేపట్టిన ఆపరేషన్ ఫలితమే మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు, ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మడివి హిడ్మా ఎన్‌కౌంటర్‌గా భావిస్తున్నారు. వరుస ఎన్‌కౌంటర్లను, సాయుధ బలగాల చక్రబంధనాల నుంచి అనేకసార్లు తప్పించుకున్న హిడ్మా.. ఒక విధంగా కేంద్రానికి సవాలే విసిరాడు. అలాంటి హిడ్మా మారేడుమిల్లి అడవుల్లో మంగళవారం ఎన్‌కౌంటర్ అయ్యాడు. ఈ సంఘటనలో హిడ్మా దంపతులు సహా ఐదుగురు మృతిచెందారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ లోని ఐదు జిల్లాల్లో యాభై మంది నక్సలైట్లు అరెస్టయ్యారు. ఎన్టీఆర్, కాకినాడ, ఏలూరు, కోనసీమ, కృష్ణా జిల్లాలోని పెనుమలూరు, కాకినాడ, ఏలూరు, రావుల పాలెంలో వీరిని అరెస్ట్ చేసినట్లు ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ మహేష్ చంద్ర లడ్హా ప్రకటించారు. అరెస్ట్ చేసిన నక్సలైట్లలో ముగ్గురు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, ఐదుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, 19 మంది ఏరియా కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 45 ఆయుధాలను, 272 తుపాకీ గుళ్లను, ఇతరత్రా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. హిడ్మా దళానికి చెందిన 27 మందితోపాటు సౌత్ బస్తర్ ఏరియా నుంచి, స్థానిక కేడర్, దేవ్ జీ సెక్యూరిటీ టీమ్‌కు చెందిన తొమ్మిది మంది సహా అరెస్టయివాళ్లందరూ ఛత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందినవారేనని లడ్హా తెలిపారు. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్ సహా మరో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రకటించారు. దండలో దారంగా పూసగుచ్చినట్లు కనిపిస్తున్న ఈ పరిణామాలూ మావోయిస్టుల విదేశాలకు వెళ్ళాలనే నూతన వ్యూహాన్ని రూఢీచేస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ పథకం అమలుకాకుండా పోలీసు బలగాలు చావుదెబ్బ కొట్టినట్లు చెబుతున్నారు.

**తెరవెనుక ఏం జరిగింది?**

హిడ్మా ఎన్‌కౌంటర్, తర్వాత మరో ఎన్‌కౌంటర్, 50 మంది మావోయిస్టుల అరెస్టు వెనుక ఏం జరిగిందనే చర్చ ఇప్పుడు ప్రధానాంశంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఏపీ పోలీసుల చేతిలో చిక్కి కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు అరెస్టు కావడానికి ముందేం జరిగిందనేదానిపై పలు అనుమానాలు, ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. వాటి ప్రకారం.. శ్రీలంకకు వెళ్ళేందుకు ముందుగా హిడ్మా తన బెటాలియన్ సభ్యులకు ఏపీలో షెల్టర్ కోసం చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో దేవ్ జీ సెక్యూరిటీ సభ్యులు కూడా ఇందులో భాగస్వామ్యమయ్యారు. దీనికి అనుగుణంగా పోర్టు పట్టణమైన కాకినాడ, విజయవాడ, ఏలూరును ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. తాను, తన భద్రతకు అవసరమైన టెక్ శంకర్ సహా 12 మంది ముఖ్యులతో హిడ్మా ఏపీకి బయలుదేరగా, సుక్మా జిల్లాలో పట్టుబడిన హిడ్మా కొరియర్ ద్వారా ప్రణాళిక పోలీసులకు లీకైనట్లు చర్చసాగుతోంది. ఓ వాహనంలో ప్రయాణిస్తున్న హిడ్మా, ఆయన బృందాన్ని ఏపీ సరిహద్దుల్లో పకడ్బందీగా వలపన్ని పట్టుకున్నారని తెలుస్తున్నది. వారిని రెండు బృందాలుగా విడదీసి చిత్రహింసలకు గురిచేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో కొంత సమాచారం రాబట్టి మారేడుమిల్లి పరిసర అటవీ ప్రాంతంలో రెండు ఎన్‌కౌంటర్లలో కాల్చిచంపారని ప్రజాసంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. మృతులంతా కొత్త డ్రెస్‌లు వేసుకుని ఉన్నారని, వాస్తవానికి వీళ్ళంతా సివిల్ డ్రెస్‌లో పట్టుబడ్డారని చెబుతున్నారు. వీరిని పట్టుకున్న అనంతరం తమకు లభించిన సమాచారం మేరకు మిగిలిన చోట్ల షెల్టర్ తీసుకుంటున్న 50 మంది మావోయిస్టులను అరెస్టుచేసినట్లు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో కొరియర్ పోలీసులకు చిక్కడంతో ప్లాన్ అంతా లీకైనట్లు భావిస్తున్నారు. దీనికి ముందు ఓ జర్నలిస్టుకు లేఖ రాస్తూ తాను లొంగిపోయేందుకు సిద్ధమవుతున్నట్లు జరిగిన ప్రచారం కూడా హిడ్మా వ్యూహంలో భాగమేనంటున్నారు. పోలీసుల ఎత్తుగడలు, నెట్ వర్క్, సమాచార సేకరణ, సమన్వయం ముందు మావోయిస్టుల విదేశీ షెల్టర్ విఫలమైనట్లుగా భావిస్తున్నారు. తాజా ఎన్‌కౌంటర్‌లు, వరుస పరిణామాలపై పార్టీ ముఖ్యనాయకత్వం స్పందిస్తే తప్ప వాస్తవాలు ఏంటనేది వెల్లడికావంటున్నారు. ముందు జాగ్రత్తల రీత్యా కొన్ని విషయాలను పార్టీ వెల్లడించలేని పరిస్థితి కూడా ఉంటుందని చెబుతున్నారు. అయితే ఏ మాత్రం తమకు సానుకూలంగా లేని ఆంధ్రప్రదేశ్ లోకి హిడ్మా ప్రవేశించడం, తన బృందంలో కీలక సభ్యుడైన టెక్ శంకర్ రెండో ఎన్‌కౌంటర్‌లో మృత్యువాత పడడం, మిగిలిన ఆయన అనుచరులు, దేవ్ జీ సెక్యూరిటీ సభ్యులు 50 మంది అరెస్టుకావడం, తాజాగా సముద్ర తీర ప్రాంతమైన రావులపాలెంలో హిడ్మా అనుచరుడు సరోజ్ అరెస్టుతోపాటు పలు ప్రశ్నలకు, అనుమానాలకు తావిస్తోంది.

# జీవో 46 రద్దు చేయాలి

### టీఎస్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీవో నెంబర్ 46పై టీఎస్ బీసీ విద్యార్థి సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జీవో 46 అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ప్రజా ప్రతినిధులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రశ్నించారు. "కాంగ్రెస్ పార్టీలో బీసీ నాయకుల మాట చెల్లదా? రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని బేకాతర చేస్తుంటే ఎందుకు ఎవ్వరూ పెదవి విప్పడం లేదు?" అని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ కేవలం ఓట్లు దండుకోవడానికేనా? అని ప్రశ్నించారు. రామకృష్ణ మాట్లాడుతూ"ఈ వైఖరి మార్చుకోకపోతే ఇకపై రాహుల్ గాంధీ మాట ఎవ్వరూ నమ్మరు. బీసీలకు రిజర్వేషన్ వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ నిలుస్తుంది" అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటనపై కూడా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు."చిత్తశుద్ధి ఉంటే కులగణన వివరాలు బయటపెట్టాలి. అఖిలపక్ష ప్రతినిధులను ఢిల్లీకి తీసుకెళ్లాలి. కేంద్ర నాయకులను కలసి ఒత్తిడి తేవాలి. ఇండియా కూటమిలో 200 పైగా ఎంపీలు ఉన్నారు. పార్లమెంట్‌లో ఈ విషయం ఎక్కడ ప్రస్తావించలేదు?" అని రామకృష్ణ ప్రశ్నించారు.రాబోయే పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేసే దిశగా బీసీ సమస్యలను జాతీయ స్థాయిలో బలంగా ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు.



"సహకారరాహిత్యం బలహీనుల ఆయుధం కాదుబీ అది మేల్కొన్నవారి బలం."
- దుగ్గిరాల గోపాలకృష్ణయ్య



"న్యాయం గెలవడానికి అవసరమైతే నేను నా ప్రాణాన్ని ఇస్తాను."
- పొట్టి శ్రీరాములు



"నేను నా ఛాతీని అర్పిస్తున్నానుబీ అవసరమైతే అగ్నిని అర్పిస్తాను, కానీ స్వేచ్ఛా లక్ష్యం నుండి నేను తప్పుకోను."
-టంగుటూరి ప్రకాశం పంతులు



### నన్నే పుచ్చు వంకాయ అంటావా...
# నీ పుచ్చ పగులుద్ది జాగ్రత్త

● నిరంజన్ రెడ్డి భారీ అవినీతి చేసి నాలుగు ఫాం హౌజ్‌లు కట్టుకున్నాడు ● అందుకే జనం ఓడించినా బుద్ది రాలేదు ఆయనకి ● జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. జాగృతి 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత.. నిరంజన్ రెడ్డి తనను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "నిరంజన్ రెడ్డి నా తండ్రి వయసు వారు కాబట్టి ఇన్నాళ్లు మౌనంగా ఉన్నాను. కానీ, నన్ను ఉద్దేశించి 'పుచ్చు వంకాయ', 'సచ్చు వంకాయ' లాంటి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. మరోసారి నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుంది జాగ్రత్త " అని కవిత తీవ్రంగా హెచ్చరించారు. కొంతమంది మనుషులను పెట్టి తనపై మాట్లాడిస్తున్నా చాలా రోజులుగా తాను మౌనంగా ఉన్నానని.. తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నప్పుడు ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దని ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో వనపర్తి పెద్దగా అభివృద్ధి చెందలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అవినీతితో వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కి కోలుకోలేని దెబ్బ తగిలిందని చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. నిరంజన్‌రెడ్డి మూడు, నాలుగు ఫాంహౌస్‌లు కట్టుకున్నారని.. చెప్పలేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఆయన రాచరిక పాలన సాగించారన్నారు. ఇలాంటి అవినీతిపరుడిని చిత్తుగా ఓడించడం సరైన నిర్ణయమని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు ఎలాంటి లబ్ధి పొందలేదని కవిత అన్నారు. రుణమాఫీ కూడా చేయలేదని విమర్శించారు. "కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్రం నిర్వాసితులకు తక్షణమే పరిహారం అందించాలి. మల్లన్నసాగర్, మిడ్ మానేరు లబ్ధిదారులకు ఎలా ఇళ్లు నిర్మించి ఇచ్చారో అలాగే ఇవ్వాలి. సీఎం రేవంత్‌రెడ్డి ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చినా చిన్నచిన్న తప్పులతో చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. పెబ్బేరులో మూడువేల మెట్రిక్ టన్నుల గన్నీ బ్యాగుల గోదాం కాలిపోతే ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు" అని కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తీకరణే లక్ష్యం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. సోమవారం ఆదిలాబాద్ ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్ర మాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు గృహాల్లో మాత్రమే కాకుండా, సమాజ నిర్మాణంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు, యజమానులను చేసేందుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందువల్ల కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ. 22 వేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజక వర్గంలో 3,500 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతి పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు మహిళా సంఘాలకు రూ. 21.83 కోట్ల స్వయం సహాయక సంఘాలకు (ఎస్ హెచ్ జి) రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నాగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామలాదేవి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్, డీఆర్‌డీఓ రవీందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణా దిగ్భందనం

● జీవో నెంబర్ 46ను ఉపసంహరించుకోవాల్సిం దే ● బీసీ కుల సంఘాల భవిష్యత్ కార్యాచరణ సదస్సు హెచ్చరిక ● మోసం చేసే ప్రయత్నాలు మానుకోకపోతే భరతం పడతాం -ఆర్. కృష్ణయ్య ● నమ్మించి నట్టేట ముంచిన ప్రభుత్వంపై ధ్వజమెత్తిన -వకులభరణం కృష్ణ మోహన్ ● ప్రకటించింది ప్రభుత్వమే - అన్యాయం చేస్తుంది ప్రభుత్వమే - ఎన్. శంకర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లకు మొండి చేయి చూపిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 46ను వెంటనే రేపటి క్యాబినెట్ సమావేశంలో ఉపసంహరించుకున్నట్లు ప్రకటించాలని 130 బీసీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ప్రభుత్వం అన్యాయం చేయాలని కుట్ర చేస్తే పతనం తప్పదని హెచ్చరించారు.సోమవారం నాడు బషీరాబాద్ ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో 130 బీసీ సంఘాలు, 35 కుల సంఘాలు ఉద్యమ కార్యాచరణ సమావేశం రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకలాభరణం కృష్ణమోహన్రావు అధ్యక్షతన జరిగింది. బీసీ సంఘాల నేతలు ప్రభుత్వ వైఖరిని ఖండించారు. వాడి వేడిగా సమావేశం జరిగింది. ఈరోజు జరిగిన 130 బీసీ కుల సంఘాల, 45 బీసీ సంఘాల, ఉద్యోగ సంఘాల, విద్యార్థి సంఘాల సమావేశానికి బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వక్లాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల రాములు యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, కుమ్మరి సంఘం అధ్యక్షులు జయంత్ రావు, పెరిక సంఘం అధ్యక్షులు విజయకుమార్, గౌడ సంఘం అధ్యక్షురాలు అనురాధ గౌడ్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కౌశిక శ్రీనివాస్ రావు, వంశరాజ్ సంఘం మల్లేశం, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లాలకోట వెంకటాచారి, పూసల సంఘం అధ్యక్షులు కోలా శ్రీనివాస్ ఎంబీసీ సంఘం అధ్యక్షులు నిమ్మల వీరన్న, విద్యుత్ ఉద్యోగుల సంఘం కుమారస్వామి, కార్యదర్శి వెంకన్న గౌడ్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం హనుమంత ముదిరాజ్, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కృష్ణుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గతంలో రెండు నెలల క్రితం 42శాతం పెంచుతూ జీవో నెంబర్ 9 జారీ చేశారు. ఈ కేసు హైకోర్టులో నడుస్తుంది. బీసీల వాదనలు వినిపించాలి. కేసు నడుస్తుంటే తీర్పు రాకముందే తగ్గిస్తూ జీవో నెంబర్ 42 ఎలా జారీ చేస్తామని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం బీసీలను పచ్చి మోసం దగా చేస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు పార్టీ ప్రతిపాదిక - పార్టీ ఎన్నికల గుర్తు యుండదు. పార్టీ ప్రతిపదికన 42 శాతం అని ఎలా అంటారు - ఇది మోసం కాదా?రిజర్వేషన్ల కేసు బలమైన పునాదులు యున్నవి. రాజ్యాంగబద్దంగా, చట్ట బద్దంగా న్యాయబద్దంగా యున్నవి. జనాభా లెక్కలు యున్నవి. కేసు గెలుస్తుంది.బీహార్ ఎన్నికల వరకు ఆగి ఎన్నికల ఫలితాలు రాగానే అసలు నిజం రూపం బయటపడింది.గ్రామపంచాయతీ రిజర్వేషన్లు 22 శాతంకు తగ్గించి ఎన్నికలకు పోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఏముంది. ఒకవైపు హైకోర్టులో కేసు నడుస్తుంది. కేసు విచారణలో ఉండగా తీర్పు రాకముందే ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఏముంది. 42 శాతం రిజర్వేషన్ల పెంపు కేసు బలంగా ఉందని సరైన రీతిలో వాదనలు ఉంటే సాధించవచ్చు అన్నారు ఈ పవిత్ర బాధ్యత ప్రభుత్వంపై ఉంటే దానిని విమర్శించి రిజర్వేషన్ల పెంపుకు పెంపును ఎత్తివేయడానికి కుట్ర చేయడం తగదు అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయకపోవడం ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన అధ్యయంగా కొనసాగించాలని సాగాలని ఆయన హీతువు పలికారు.. డాక్టర్ వక్లాభరణం కృష్ణ మోహన్ ప్రసంగిస్తూ ప్రభుత్వం మొదటి నుండి ఈ అంశంలో వ్యవహరించిన ప్రతి దశలో చేసిన తప్పులను సాధికారకంగా ఎత్తు చూపారు. ఏ ఒక్కటి కూడా ప్రమాణిక పద్ధతిలో సాధించలేదన్నారు. డెడికేషన్ కమిషన్ నివేదికలు గోప్యంగా ఉంచారు. ఇది న్యాయపరంగా తప్పు సినిమా దశకుడు ఎన్ శంకర్ ప్రసంగిస్తూ 42 శాతం రిజర్వేషన్లు వారే ప్రకటించారు. అమలుకు కట్టుబడి ఉన్నాము. ఇప్పుడేమో ఇవ్వలేమంటున్నారు. ఈ వైఖరి బీసీలకు నట్టేట ముంచడమే అన్నారు దీని మాకు మడిగా ఐక్యమై సాధించాలన్నారు.

తీర్మానాలు : రేపటి క్యాబినెట్ మీటింగ్లో జీవో నెంబర్ 46ను బేషరత్తుగా ఉపసంహరించుకోవాలి ఈనెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలి ఈనెల 29 నుండి రహదారుల నిర్బంధం డెడికేటెడ్ కమిషన్ నివేదికలు వెంటనే బహిర్గతం చేయాలి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కమిటీ నివేదికను బయటపెట్టాలి ఎక్కడికి అక్కడ వెంటనే అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీల ఇళ్లను శాంతియుతంగా ముట్టడి చేయాలని మౌన దీక్షలు పాటించాలి జనాలు స్థానాల్లో బీసీలకు అవకాశం ఇచ్చి గెలిపించాలి.ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ కోర్దినేటర్ డా. ర్యాగ రిషి అరుణ్ కుమార్, బి.సి ఫ్రంట్ చైర్మన్ గోరేగే మల్లేష్, జిల్లపల్లి అంజి, నీల వెంకటేష్, గుజ్జ సత్యం, రాజేందర్, అనంతయ్య, పగిళ్ళ సతీష్, మనికంత, అంజలి యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం

● బీసీలతో చర్చించిన తర్వాతనే రిజర్వేషన్లు ప్రకటించాలి ● సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు తీరని అన్యాయం ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో రాష్ట్రంలోని అధికారులు ఎలాంటి శాస్త్రీయత లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రిజర్వేషన్లు కేటాయింపులు చేశారని, అధికారులు చేసిన తప్పిద మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల కంటే ప్రస్తుతం జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కానీ ఉన్న బీసీ రిజర్వేషన్ల కే రాష్ట్ర ప్రభుత్వం గండికోడుతుందని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ రిజర్వేషన్లు అతి తక్కువ కేటాయించి అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. 2019 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 18 శాతం నుండి 22 శాతం వరకు బీసీ రిజర్వేషన్లు అమలు జరిగితే ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో 16% నుండి 20% వరకే రిజర్వేషన్ల ను కేటాయించారని, అనేక డివిజన్ల లో, మండలాలలో బీసీలకు ఒక్కటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, మండలాల వారీగా చూస్తే ఒక మండలంలో గత ఎన్నికలలో కంటే కనీసం రెండు మూడు గ్రామాల బీసీ కోటను తగ్గించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ రిజర్వేషన్ కోటాను తగ్గించి జనరల్ కోట ను పెంచారని, దీనిని బట్టి చూస్తే బీసీలకు రావలసిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెట్టాలని కుట్ర ఇందులో దాగి ఉందని ఆయన ఆరోపించారు, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అన్ని వివరాలను సేకరించి అతి త్వరలోనే సి ఎస్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని, వారు న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.




కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు

25 మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం, 30న చలో హైదరాబాద్, డిసెంబర్ 8న చలో ఢిల్లీ కార్యక్రమాలను నిర్వహించి బీసీ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

### స్థానిక సంస్థల
# ఎన్నికలు వెంటనే ఆపేయాలి

● బీసీ ఇంటలెక్చు వల్స్ ఫోరం -స్టేట్ కోఆర్డినేటర్ అవ్వారు వేణు కుమార్ ● బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ బైరు శేఖర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలను రాజకీయంగా అణచివేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మరొక్కసారి 46 జీవోను తీసుకువచ్చిందని లిబీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్ కోఆర్డినేటర్ వేణు కుమార్‌లి ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికి ప్రాముఖ్యత ఇచ్చి, బీసీల నోటికాడ ముద్దను గుంజుకుంటున్నారు అన్నారు. జీవో 46 కు వ్యతిరేకంగా సంగారెడ్డి ఐబీ గెస్ట్ హౌస్ వద్ద మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను 22 కు తగ్గించింది ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 46ను రద్దు చేయాలి.గ్రామపంచాయతీ ఎన్నికలు ఆపాలి. తమిళనాడు తరహాలో ఆనాటి ముఖ్యమంత్రి జయలలిత గారు అన్ని పార్టీల నాయకులను, ఉద్యమకారులను ఢిల్లీకి తీసుకుపోయి ఆనాటి ప్రధానమంత్రి,రాష్ట్రపతిని కలిసి తొమ్మిదో షెడ్యూల్లో పెట్టిచి చట్టం చేయించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బిజెపితో చేసుకున్న చీకటి ఒప్పంద రాజకీయాలు ఆపేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీని కోర్టుల తీర్పులు సాకు చూపకుండా రాజ్యాంగబద్ధంగా నెరవేర్చాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి సభలో వాగ్దానం చేసి 22 శాతానికి కుదించడం బీసీలను నయవంచన చేయడం అని హెచ్చరించారు. లిపొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ బైరు శేఖర్ గారులి మాట్లాడుతూ ప్రతి గ్రామం లో బీసీలు 70శాతం ఉంటారు కానీ ఇప్పుడు ఉన్నా రిజర్వేషన్ ప్రకారం 22% శాతం కూడా సర్పంచ్ లు, జడ్పిటిసిలు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు కూడా 22%శాతం వచ్చే ప్రమాదం ఉన్నది.. తెలంగాణా రాష్ట్ర రాక ముందు 34శాతం ఉన్నా బీసీ రిజర్వేషన్ లు తెలంగాణ వచ్చిన తరువాత 22%శాతం పడిపోవాడిని ప్రశ్నిస్తూ ఉమ్మడి సంగారెడ్డి జిల్లా లో ఉన్నా బీసీలు ఏకమై ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ స్థానాలు పోను అన్ని జనరల్ స్థానాలలో బీసీ లు పోటీ చేయాలనీ పిలుపునిచ్చారు మూడు పార్టీ లను తెలంగాణా రాష్ట్ర లో భూస్థాపితం చేస్తాం అనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిలువేరు నాగరాజు, మిరుదొడ్డి నగేష్ గంగపుత్ర, గణేష్ ముదిరాజ్, జి రవీంద్ర జక్కల రమేష్ యాదవ్ తుమ్మల నరసింహారావు, ఆఫీస్, వీరమల్ల రమేష్, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్మేంద్ర మృతి పట్ల టీపీసీసీ చీఫ్ సంతాపం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ గాఢ సంతాపం తెలిపారు. భారత చలనచిత్ర పరిశ్రమకు ధర్మేంద్ర అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. హిందీ సినీరంగంలో అనేక అద్భుత చిత్రాల్లో నటించి, తన సహజ నటనతో కోట్లాది మంది హృదయాల్లో చోటు సంపాదించుకున్న నటుడు ధర్మేంద్రను కోల్పోవడం బాలీవుడ్‌కు తీరని లోటు అని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

తన నట ప్రస్థానంలో ఆయన ఫిల్మ్‌ఫేర్ సహా పలువురు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ధర్మేంద్ర మరణం భారతీయ సినీరంగానికి భర్తీ చేయలేని నష్టం అని అభిప్రాయపడి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్టు టీపీసీసీ అధ్యక్షులు తెలిపారు.

## అర్ధరాత్రి హైదరాబాద్ సీపీ సజ్జనార్ పెట్రోలింగ్

● నేరుగా రౌడీ షీటర్ల ఇళ్లలోకి వెళ్లి తనిఖీలు చేసిన సీపీ
● నేర ప్రవృత్తి మానుకోవాలి లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అర్ధరాత్రి సమయంలో పెట్రోలింగ్ చేశారు. రౌడీ షీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రౌడీషీటర్లు చెప్పిన అడ్రస్సులో ఉన్నారా లేదా అని తెలుసుకున్నారు. రౌడీ షీటర్ల అడ్రసు తెలుసుకుని ఉండాలని స్థానిక పోలీసులకు సీపీ సూచించారు. వారి నేర చరిత్ర, జీవన శైలిపై ప్రత్యక్ష ఆరా తీశారు. నేర ప్రవృత్తి మానాలని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. లంగర్ హౌస్, టోలిచౌకీలో అర్ధరాత్రి 12 నుంచి 3 గంటల మధ్య ఈ ఆకస్మిక పర్యటన చేశారు. అయితే, రాత్రి వేళల్లో తెరిచి ఉన్న షాపులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. పెట్రోలింగ్ సిబ్బంది తనిఖీలు చేపట్టాలని సూచించారు. గస్తీ పాయింట్లు, స్పందన వేగంపై సమగ్ర పరిశీలన చేయాలని తెలిపారు. టోలిచౌకీ పీఎస్‌లో రాత్రి ఎంట్రీలు, హాజరు చెక్ చేశారు. విజిబుల్ పోలిసింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అలాగే, నగర భద్రతపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుంది అని సీపీ వీసీ సజ్జనార్ వెల్లడించారు.

# కమలం పార్టీ నేతలకు రాష్ట్ర అధ్యక్షుడే టార్గెట్?

● తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిపై విమర్శలు తీవ్రం ● జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపికి డిపాజిట్ గల్లంతు ● బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా అట్టర్ ప్లాఫ్ అయ్యిందా..? ● పార్టీ సోషల్ మీడియాపై రాష్ట్ర అధ్యక్షుడు గరం గరం ● అసలు కాషాయపార్టీలో దుర్బర పరిస్థితి దేనికి నిదర్శనం ?







తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామ చంద్రరావుపై సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి. మరోవైపు ఇతర పార్టీల విమర్శలు యధాతధం. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి డిపాజిట్ గల్లంతవ్వడంతో విమర్శలు మరింత తీవ్రమవుతున్నాయి. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో సైతం బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సర్వే రిపోర్ట్ ల అంచనాలను తారుమారు చేస్తూ అధికారంలోకి వచ్చింది. కానీ తెలంగాణలో ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. బీజేపీ నేతల మధ్య తీవ్రస్థాయిలో వివాదాలు

బిజెపి నేతల మధ్య తీవ్రస్థాయిలో వివాదాలు, విభేదాలతో ఒకరిపై ఒకరు వరస ఆరోపణలతో రచ్చ కెక్కుతున్న పరిస్థితులు రాష్ట్ర పార్టీలో తారా స్థాయిలో కనిపిస్తున్నాయి. చివరకు హలో రామచంద్రావు అంటూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడికే వార్నింగ్ లిచ్చే స్థాయికి నేతల కుమ్ములాటలు వెళ్ళాయి. ఒకరు మతం అంటారు, మరొకరు మతం పనికి రాదంటారు, ఒకరు కిషన్ రెడ్డిదే పెత్తనం అంటారు, ఇంకొకరు కిషన్ రెడ్డే కీలకం అంటారు. లోకల్ బాడీ సమావేశాల్లో ప్రసంగాలు ఒకరు రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అంటారు, మరొకరు ఇంటెంట్, కంటెంట్ లేని పార్టీ అంటారు.

అంతేకాదు ఎవరికి వారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు తెలీకుండా పోటీ పడి కరీంనగర్ అడ్డాలో లోకల్ బాడీ సమావేశాలు పెట్టి, ఇష్టమొచ్చినట్టు ప్రసంగాలు చేస్తున్నారట. ఇట్లా పార్టీని ఎవరు పడితే వాళ్ళు, ఏది పడితే అది కామెంట్లు చేసి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పినట్టు ఫుట్ బాల్ ఆడేసుకుంటున్నారట. ఆ క్రమంలో పాపం రామచంద్రావు రాజాసింగ్ చెప్పిన రబ్బర్ స్టాంప్‌లా ఉండిపోవాల్సి వస్తుందనే టాక్ ఆ పార్టీ వర్గాల్లో నడుస్తోంది.

**జైలుకు పంపిస్తామంటూ సొంత పార్టీ నేతలపై ఫైర్ :**

ఖబడ్దార్ దమ్ముంటే ముందుకు రండి తేల్చుకుందాం అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సోషల్ మీడియా తో పాటు, ఇండిపెండెంట్ సోషల్ మీడియాకు సవాల్ విసిరారు వకీల్ సాబ్. అంతేకాదు ఎవరినీ ఉపేక్షించేది లేదు. పార్టీ నేతలైనా సరే పిచ్చి పిచ్చిగా మాట్లాడితే కేసులుబెట్టి జైలుకు పంపిస్తామంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకు పడ్డారు.

పార్టీ మీద వ్యంగగా ఎవరు పోస్టులు పెట్టినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి, నా మీద కూడా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నారు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్న మానుకోండి అంటూ ఫైర్ అయ్యారు.

**కార్యకర్తలకు సైతం బిజెపి స్టేట్ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్ :**

గత కొంతకాలంగా పార్టీలో నేతల మధ్య విభేదాలు ప్రభలి, పార్టీ కార్యకర్తలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుండటంతో, ఇకపై పార్టీకి డ్యామేజ్ కలిగించే విధంగా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించలేదని ఇన్ డైరెక్ట్‌గా ముఖ్య నేతలతో పాటు కార్యకర్తలకు బిజెపి స్టేట్ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

రామచంద్రావును ఎవరు టార్గెట్ చేశారు..? సొంత పార్టీ నేతలే టార్గెట్ చేశారా..? లేక ఇతర పార్టీల సోషల్ మీడియాతో టార్గెట్ చేయిస్తున్నారా..? అంతలా వకిల్ సాబ్ ను టచ్ చేసిందెవరు..? అన్నది ఇప్పుడు పార్టీలో హాట్ హాట్ గా చర్చ జరుగుతోంది. అంతేకాదు హలో రామచంద్రావు అంటూ వార్నింగ్ లిచ్చిన ధర్మపురి లాంటి వారికి, రబ్బర్ స్టాంప్ అన్నవారికి, డమ్మీ అన్న వారికి నేరుగా కౌంటర్లు ఎక్కుపెట్టారనే టాక్ సైతం నడుస్తోంది. కేంద్రంలో మూడోసారి అధికారంలో చక్రం తిప్పుతున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఉవిల్లూరుతున్న పరిస్థితుల్లో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ పై ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి కేవలం 17 పై చిలుకు ఓట్లు మాత్రమే లభించేది దీంతో ఆయన డిపాజిట్ కూడా కోల్పోయారు. దీంతో నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు పై విమర్శల దాడులు యధావిధిగా కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం పార్టీ పటిష్టతకు తగు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఉనికి లేకుండా పోతుందని చర్చలు సైతం జరుగుతున్నాయి.

### నేతల మధ్య విభేదాలు, అభిప్రాయబేధాలపై చర్యలు

ఇక ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పార్టీకి జరగాల్సిన డ్యామేజ్ జరుగుతుందనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కార్పెట్ బాంబింగ్ ప్రచారాలతో కమలం పార్టీ కష్టపడినా చివరకు డిపాజిట్ కోల్పోయి ఘోర పరాజయం పాలై, పరువు తీసుకున్నదనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రావు తన ఉగ్ర రూపానికి పదును పెడుతున్నారంట. నేతల మధ్య విభేదాలు, అభిప్రాయబేధాలపై చర్యలు ప్రారంభించారట. అందులో భాగంగానే రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో నేతలకు, కార్యకర్తలకు గట్టిగా ఇచ్చిపడేశారట. పార్టీని డామేజ్ చేసే విధంగా నేతలు, కార్యకర్తలు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవంటూ వార్నింగ్ ఇచ్చారంట. అధ్యక్షుడిపై, పార్టీపై ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అంటూ హెచ్చరించారంట. ఈ సారి సమయం కూడా ఇవ్వం, నిర్దాక్షిణ్యంగా పార్టీ నుంచి బయటకు పంపించేస్తాం అంటూ గరంగరం అయ్యి అందరినీ బెంబేలెత్తించారట. బీజేపీ నేతల పై రామచంద్రావు ఆగ్రహం కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే వ్యతిరేకంగా పోస్టింగ్‌లు పెడుతున్నారని రామచంద్రావు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సోషల్ మీడియాలో దాడులకు ప్రతి దాడులుండాలి, పార్టీ నేతలు కావొద్దు, ఇంకేవ్వరైనా కావొచ్చు సమాధానం చెప్పండి, వ్యక్తిత్వాలను చంపుకోవద్దని పార్టీ సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచంద్రావు దిశ నిర్దేశం చేశారంట. ప్రస్తుతం రామచంద్రావు చేసిన కామెంట్స్ కమలం పార్టీలో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఇక పార్టీ నేతలు, కార్యకర్తల్నే కాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ సోషల్ మీడియాలను సైతం ఆయన ఉతికి ఆరేశారు. ఒకవైపు పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అంటూ హెచ్చరికలు ఇస్తూనే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ సృష్టించి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని, అభివృద్ధి పనుల కోసం కేంద్ర మంత్రులను కలిసినా, ఫిర్యాదు చేసేందుకు వెళ్లారని సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తున్నారని, అట్లాంటి డిజిటల్ పేపర్స్, యూట్యూబ్ చానల్స్ పై .5 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తస్మాత్ జాగ్రత్త, ఒకడు దుబాయ్, మరొకడు అమెరికాలో ఉండి మా పార్టీపై బురద జల్లే ప్రయత్న చేస్తున్నారని మండిపడ్డారు.

# జి20 లో భారత్ విజన్!

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్బర్గ్లో జరిగిన చారిత్రక జి20 శిఖరాగ్ర సమావేశం ప్రపంచ భవిష్యత్తుకు కొత్త దిశానిర్దేశం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేవలం భారత్ కోసమే కాకుండా, యావత్ అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ బలమైన గళాన్ని వినిపించారు. వ్యక్తి, సమాజం, ప్రకృతిని సమగ్రంగా చూసే సమగ్ర మానవతావాదం అనే దార్శనికత ఆధారంగా, ఇప్పటివరకు అనుసరించిన అభివృద్ధి పద్ధతులు సృష్టించిన అసమానతలు, ప్రకృతి దోపిడీపై ఆయన స్పష్టమైన ప్రశ్నలు వేశారు. సాంప్రదాయ విధానాలను పూర్తిగా పునరాలోచించాలని కోరుతూ, డ్రగ్స్–ఉగ్రవాద నిరోధం, ఆఫ్రికా నైపుణ్యాభివృద్ధి, మరియు గ్లోబల్ హెల్త్కేర్తో సహా ఆరు కీలక ప్రపంచ సమస్యలకు ఆరు ముఖ్యమైన మరియు వినూత్నమైన పరిష్కారాలను జి20 ముందు ఉంచారు. మోదీ గారి ఈ ప్రతిపాదనలు ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క నాయకత్వ పాత్రను, సమస్యలను పరిష్కరించడంలో మన దేశం యొక్క నిబద్ధతను బలంగా చాటి చెప్పాయి.

జి20 సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేయడంలో జి20 ముఖ్య భూమిక పోషించిందని అంగీకరించారు. అయితే, ప్రస్తుత అభివృద్ధి పద్ధతులు సమాజంలో చాలా మందికి వనరులు దక్కకుండా చేశాయని, ప్రకృతిని మితిమీరి ఉపయోగించడానికి కారణం అయ్యాయని అన్నారు. ఆఫ్రికా వంటి దేశాలు ఈ సాంప్రదాయ వృద్ధి నమూనాలతో ఎక్కువగా బాధపడ్డాయని, అందుకే కొత్త అభివృద్ధి విధానం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఆఫ్రికా ఖండంలో మొదటిసారి జి20 సదస్సు జరుగుతున్నందున, అభివృద్ధి ప్రమాణాలను మనం మళ్ళీ ఆలోచించుకోవాలని సభ్య దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. 2023లో భారతదేశ జి20 అధ్యక్షత సమయంలో ఆఫ్రికన్ యూనియన్ జి20 లో శాశ్వత సభ్యత్వం పొందడం తమకు గర్వకారణమని కూడా మోదీ గారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ప్రపంచాన్ని మెరుగుపరచడానికి మోదీ ఈ సదస్సులో ఆరు ముఖ్యమైన అంశాలను ప్రతిపాదించారు. మొదటిది, మాదకద్రవ్యాల మరియు ఉగ్రవాదం మధ్య ఉన్న సంబంధాన్ని ఆపడానికి ఒక అంతర్జాతీయ ప్రయత్నం చేయాలి. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టాలని, ఈ "చెడ్డ డ్రగ్స్–టెర్రర్ ఆర్థిక వ్యవస్థ"ను బలహీనం చేయడానికి జి20 చొరవను తీసుకురావాలని ఆయన కోరారు. ఇది ఉగ్రవాదానికి డబ్బు అందకుండా చేస్తుంది. రెండవది, ప్రపంచంలో ఏదైనా ఆరోగ్య అత్యవసర పరిస్థితి లేదా పెద్ద విపత్తు వచ్చినప్పుడు వెంటనే సహాయం అందించడానికి జి20 దేశాల శిక్షణ పొందిన వైద్య నిపుణులతో కూడిన గ్లోబల్ హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేయాలి. మూడవది, ఆఫ్రికా ఖండంలోని యువతకు నైపుణ్యాలను పెంచడానికి జి20–ఆఫ్రికా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించాలి. ఈ కార్యక్రమంలో, రాబోయే పదేళ్లలో ఆఫ్రికాలో సుమారు పది లక్షల మంది శిక్షకులకు శిక్షణ ఇవ్వడం లక్ష్యం. ఈ శిక్షకులు కోట్లాది మంది యువతకు నైపుణ్యాలు నేర్పి, ఆఫ్రికా అభివృద్ధికి తోడ్పడతారు. నాల్గవది, మన పూర్వీకుల నుంచి వచ్చిన సాంప్రదాయ జ్ఞానం మరియు పర్యావరణ అనుకూల జీవన విధానాలను భద్రపరచడానికి జి20 ఆధ్వర్యంలో ఒక గ్లోబల్ రిపోజిటరీని స్థాపించాలని ఆయన కోరారు. ఇది మన పూర్వీకుల జ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందిస్తుంది. ఐదవ ప్రతిపాదన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉపగ్రహాల డేటాను ఉచితంగా అందించడానికి జి20 ఓపెన్ శాటిలైట్ డేటా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలి. ఈ డేటా వ్యవసాయం, విపత్తుల నిర్వహణ వంటి వాటికి చాలా ఉపయోగపడుతుంది. ఆరవది, క్లిష్టమైన ఖనిజాల వినియోగంలో రీసైక్లింగ్, పాత బ్యాటరీలను తిరిగి ఉపయోగించడం మరియు కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి జి20 తీసుకురావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ సదస్సులో భారతదేశం యొక్క గత విజయాలైన డిజిటల్ మౌలిక సదుపాయాలు మరియు సుస్థిర జీవనశైలి కూడా ప్రముఖంగా ప్రస్తావించబడ్డాయి. ఈ సమావేశం అంతర్జాతీయ దక్షిణ దేశాల యొక్క అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రపంచ సమస్యలకు సమ్మిళిత పరిష్కారాలను అందించడానికి భారతదేశం యొక్క నిబద్ధతను మరోసారి చాటింది.

ఈ సదస్సులో భారతదేశానికి అందిన అతిపెద్ద ప్రయోజనాల్లో ఒకటి అభివృద్ధి చెందుతున్న దేశాలు యొక్క గొంతుకగా మరింత బలంగా నిలబడటం. ఆతిథ్య దేశం ఆఫ్రికా కావడం, మరియు ఆఫ్రికా అభివృద్ధికి సంబంధించి మోదీ 'పది లక్షల శిక్షకులకు శిక్షణ' వంటి నిర్దిష్ట కార్యక్రమాలను ప్రతిపాదించడం ద్వారా, భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల పట్ల తన నిబద్ధతను స్పష్టం చేసింది. ఈ చొరవ, భవిష్యత్తులో ఆఫ్రికా దేశాలతో భారతదేశం యొక్క ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తుంది. దీనితో పాటు, అంతర్జాతీయ పాలనా వ్యవస్థలలో సంస్కరణలు తీసుకురావాలని మోదీ చేసిన పిలుపు, ప్రపంచ వేదికపై భారతదేశం శాశ్వత స్థానం పొందడానికి మరియు ప్రపంచ నిర్ణయాలలో మరింత ప్రభావాన్ని చూపడానికి తోడ్పడుతుంది. మరో ముఖ్యమైన ప్రయోజనం భద్రత మరియు ఆర్థిక సహకారం రంగంలో లభించింది. మాదకద్రవ్యాల–ఉగ్రవాద కూటమిని ఎదుర్కోవడానికి భారతదేశం ప్రతిపాదించిన జి20 చొరవకు అంతర్జాతీయ మద్దతు లభించడం, జాతీయ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై ప్రపంచ దేశాల నుంచి సహకారం పొందడానికి భారతదేశానికి సహాయపడుతుంది. అలాగే, క్లిష్టమైన ఖనిజాల వినియోగంలో రీసైక్లింగ్ మరియు పరిశోధన కోసం ప్రతిపాదించిన చొరవ, వ్యూహాత్మక ఖనిజాల సరఫరా గొలుసు భద్రతను పెంచడానికి మరియు స్థిరమైన అభివృద్ధి దిశగా భారత్ అడుగులు వేయడానికి దోహదపడుతుంది. దీనివల్ల దేశీయ పరిశ్రమలకు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు మరియు గ్రీన్ టెక్నాలజీ రంగాలకు మద్దతు లభిస్తుంది.

సాంకేతికత మరియు ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కూడా భారత్ లబ్ధి పొందింది. ఓపెన్ శాటిలైట్ డేటా భాగస్వామ్యం ప్రతిపాదన ద్వారా, భారతదేశం యొక్క అంతరిక్ష సంస్థలు ప్రపంచ దేశాలతో డేటాను పంచుకోవడానికి మరియు అంతరిక్ష సాంకేతికతలో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదిక లభిస్తుంది. అలాగే, జి20 గ్లోబల్ హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన, భారతదేశ వైద్య నిపుణులకు ప్రపంచ ఆరోగ్య సంక్షోభాల సమయంలో కీలక పాత్ర పోషించడానికి మరియు దేశీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి అవకాశం ఇస్తుంది. ఈ విధంగా, దక్షిణాఫ్రికా జి20 సదస్సు భారతదేశానికి అంతర్జాతీయ ప్రతిష్టను, ఆర్థిక సహకారాన్ని మరియు వ్యూహాత్మక ప్రయోజనాలను అందించడంలో సహాయపడింది.

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్బర్గ్లో జరిగిన జి20 శిఖరాగ్ర సమావేశం భారతదేశానికి కేవలం అంతర్జాతీయ వేదిక మాత్రమే కాదు, తన ప్రపంచ నాయకత్వ పాత్రను మరింత బలోపేతం చేసుకోవడానికి ఒక శక్తివంతమైన వేదిక కూడా. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన ఆరు కీలక కార్యక్రమాలు బీ ముఖ్యంగా డ్రగ్స్–ఉగ్రవాద నిరోధం, ఆఫ్రికా నైపుణ్యాభివృద్ధి మరియు గ్లోబల్ హెల్త్కేర్ అంశాలపై ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందించడంలో భారతదేశం యొక్క నిబద్ధతను ప్రపంచానికి చూపించాయి. తమ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి విజయాలను అంతర్జాతీయంగా గుర్తించగలిగింది. ఈ సదస్సు ద్వారా, భారతదేశం గ్లోబల్ సౌత్ నాయకురాలిగా తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటు, భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు సాంకేతిక రంగాలలో ప్రపంచ సహకారాన్ని పెంచుకోగలిగింది. మొత్తంగా, ఈ జి20 సదస్సు భారతదేశానికి వ్యూహాత్మక, ఆర్థిక మరియు అంతర్జాతీయ ప్రతిష్ట పరంగా దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించింది.

# న్యాయవ్యవస్థకు కొత్త సారథి జస్టిస్ సూర్యకాంత్!



■ ఇప్పటికే సూర్యకాంత్ పేరు ప్రభుత్వానికి సిఫార్సు ■ దేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా నియామకం ■ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము కీలక ఉత్తర్వులు ■ హర్యానా రాష్ట్రం నుండి ఈ పదవిని అధిరోహించిన తొలి వ్యక్తిగా చరిత్ర న్యాయ చరిత్రలో సుదీర్ఘ ప్రయాణం

తేజస్వి
హైదరాబాద్

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు కొత్త చీఫ్ జస్టిస్ నియమితులయ్యారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ను దేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) నియమిస్తూ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం 2025 నవంబర్ 24వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయడంతో, జస్టిస్ సూర్యకాంత్ ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ సూర్యకాంత్ ఈ పదవిలో దాదాపు పద్నాలుగు నెలల పాటు కొనసాగుతారు. ఈ నియామకంతో ఆయన హర్యానా రాష్ట్రం నుండి ఈ పదవిని అధిరోహించిన మొట్టమొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

మునుపటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ నవంబర్ 23, 2025న పదవీ విరమణ చేశారు. సాంప్రదాయం ప్రకారం, పదవీ విరమణ చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి తన వారసుడిగా అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారు. ఆ విధంగా, జస్టిస్ గవాయ్ సిఫార్సు మేరకు, కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, రాష్ట్రపతి తుది ఉత్తర్వులతో జస్టిస్ సూర్యకాంత్ నియామకం జరిగింది. అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి పాత్ర చాలా కీలకమైనది. ఆయన ధర్మాసనాలను ఏర్పాటు చేయడం, కేసులను వివిధ ధర్మాసనాలకు కేటాయించడం, న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన కొలీజియంకు అధ్యక్షత వహించడం వంటి ముఖ్యమైన పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తారు.

**బాల్యం–విద్యాభ్యాసం:** జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10వ తేదీన అప్పటి పంజాబ్ రాష్ట్రంలో ఉన్న హిస్సార్ జిల్లాలోని పెట్వార్ అనే గ్రామంలో జన్మించారు. ఆయనది న్యాయవాదవృత్తితో ఎలాంటి సంబంధం లేని ఒక సాధా రణ మధ్యతరగతి రైతు కుటుంబం. ఆ రోజుల్లో, ఆయన గ్రామం వంటి ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్య, మంచి వృత్తిపరమైన అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. అయినప్పటికీ, ఆయన చిన్నతనం నుండే చదువుపై, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన బాల్యం గ్రామీణ వాతావరణంలో, సాధారణ పరిస్థితులలో గడిచింది. ఇది ఆయనలో కష్టపడే తత్వం, భూమికి సంబంధించిన విషయాలపై అవగాహన, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత వంటి లక్షణాలను పెంచింది.

ఆయన తన ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యను హిస్సార్ జిల్లాలోనే పూర్తి చేశారు. పాఠశాల విద్యతర్వాత, ఆయన హిస్సార్లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల నుండి 1981లో పట్టభద్రుడయ్యారు. ఆ తరువాత, న్యాయ వాద వృత్తిని చేపట్టాలనే దృఢ సంకల్పంతో, 1984లో రోహ్తక్లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ (లా డిగ్రీ) పట్టా పొందారు. ఈన్యాయశాస్త్ర పట్టా ఆయన వృత్తి జీవితానికి, ఉన్నత న్యాయమూర్తిగా ఆయన పాత్రకు బలమైన పునాది వేసింది.

జస్టిస్ సూర్యకాంత్ తన వృత్తిలో, ముఖ్యంగా హైకోర్టు న్యాయమూర్తిగా స్థిరపడిన చాలా కాలం తరువాత కూడా విద్యాభ్యాసం పట్ల తన ఆసక్తిని కొనసాగించారు. తన జ్ఞానాన్ని, చట్టంపై పట్టును మరింత పెంచుకోవడానికి, ఆయన 2011లో కురుక్షేత్ర విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ లా (ఎల్.ఎల్.ఎం) పూర్తి చేశారు. ఈ మాస్టర్స్ డిగ్రీ కోర్సులో ఆయన ప్రథమ స్థానం (ఫస్ట్ క్లాస్ ఫస్ట్) సాధించారు. న్యాయవ్యవస్థలో అప్పటికే ఉన్నత స్థానంలో ఉండి కూడా చదువు పట్ల ఆయన చూపిన ఈ నిబద్ధత, కృషి యువ న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తుంది. ఇది ఆయనకు చట్టంపై ఉన్న అపారమైన గౌరవాన్ని, నిరంతర అభ్యాసం పట్ల ఆయనకున్న అచంచలమైన అభిరుచిని తెలియజేస్తుంది.

**న్యాయ చరిత్రలో సుదీర్ఘ ప్రయాణం :** జస్టిస్ సూర్యకాంత్ ప్రయాణం అత్యంత సాధారణ నేపథ్యం నుండి మొదలైంది. ఆయన 1962 ఫిబ్రవరి 10న హర్యానా రాష్ట్రంలోని హిస్సార్ జిల్లాలో జన్మించారు. మొదట్లో న్యాయవాదిగా తన వృత్తిని ఆరంభించినప్పుడు ఆయన ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. విశ్వసనీయత, కఠోర శ్రమ ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. న్యాయవాదిగా పనిచేసిన సమయంలోనే ఆయన జిల్లా స్థాయి కోర్టుల నుండి హైకోర్టు స్థాయి వరకు అపారమైన అనుభవాన్ని సంపాదించారు. ఈ అనుభవం ఆయనకు తర్వాతి న్యాయమూర్తి పాత్రకు గొప్ప పునాదిగా నిలిచింది.

న్యాయవాదిగా ఆయన ప్రస్థానంలో ఒక ముఖ్య ఘట్టం 2000వ సంవత్సరంలో చోటు చేసుకుంది. అప్పుడు కేవలం 38 ఏళ్ల వయసులోనే హర్యానా రాష్ట్రానికి అడ్వకేట్ జనరల్గా నియమితులయ్యారు. ఈ పదవిని చేపట్టిన వారిలో ఆయనే అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. అడ్వకేట్ జనరల్గా ఆయన ప్రభుత్వానికి న్యాయపరమైన సలహాలు అందించడంలో కీలకపాత్ర పోషించారు. చట్టపరమైన సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన నైపుణ్యం, నిబద్ధత అందరి మన్ననలు పొందాయి. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన తరువాత, ఆయన ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి పదవికి పదోన్నతి పొందారు.

న్యాయమూర్తిగా ఆయన పంజాబ్–హర్యానా హైకోర్టులో 2004 జనవరి 9న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుదీర్ఘ కాలం పాటు పంజాబ్–హర్యానా హైకోర్టులో సేవలందించిన తరువాత, 2018 అక్టోబరు 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హిమాచల్ ప్రదేశ్లో ఆయన చేపట్టిన న్యాయ సంస్కరణలు, కోర్టు పనితీరును మెరుగుపరచడానికి చేసిన కృషి ప్రశంసలు అందుకున్నాయి. ఆ తర్వాత, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది, అత్యున్నత న్యాయస్థానంలో తన సేవలను కొనసాగించారు.

**కీలక తీర్పుల్లో భాగస్వామ్యం :** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ అనేక ముఖ్యమైన, చారిత్రక తీర్పులను వెలువరించిన ధర్మాసనాలలో కీలక సభ్యుడిగా ఉన్నారు. ఆయన ఇచ్చిన తీర్పులు ముఖ్యంగా రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేసే దిశగా నిలిచాయి. పౌరుల ప్రాథమిక హక్కులకు సంబంధించిన అనేక కేసులలో ఆయన ధర్మాసనం ఇచ్చిన తీర్పులు దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు సంబంధించిన కేసులలో ఆయన చూపిన చొరవ అభినందనీయం. ఆయన భాగస్వామ్యం వహించిన ముఖ్యమైన కేసుల్లో ఒకటైన ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చారిత్రాత్మకమైనది. జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను ఈ ధర్మాసనం విచారించింది. అలాగే, దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశమైన పెగాసస్ స్పైవేర్ ఆరోపణలపై దర్యాప్తు కోసం వేసిన కమిటీ ఏర్పాటులోనూ, పంజాబ్లో ప్రధానమంత్రి భద్రతా లోపానికి సంబంధించిన కేసుల విచారణలోనూ ఆయన చురుకుగా పాలుపంచుకున్నారు. జస్టిస్ సూర్యకాంత్ తీర్పులలో మానవతా దృక్పథం, సంస్కరణల పట్ల ఆయనకున్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది. ఉదాహరణకు, హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు జైలు ఖైదీలకు దాంపత్య సందర్శన హక్కు (జైల్లో ఉన్న ఖైదీలు తమ జీవిత భాగస్వామిని కలుసుకోవడానికి అనుమతించడం) కల్పించడంపై ఆయన ఇచ్చిన తీర్పు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఇది ఖైదీల మానసిక ఆరోగ్యం, వారి పునరావాసంపై సానుకూల ప్రభావం చూపుతుందని ఆయన నమ్మారు. ఈ విధమైన తీర్పులు ఆయనకు న్యాయవ్యవస్థలో సంస్కరణవాదిగా పేరు తెచ్చిపెట్టాయి.

**సుదీర్ఘ పదవీకాలం :** జస్టిస్ సూర్యకాంత్ ప్రధాన న్యాయమూర్తిగా 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్నారు. ఆయన పదవీకాలం సుమారు 14 నెలలు ఉంటుంది. ఇటీవల కాలంలో ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన వారిలో ఇది సుదీర్ఘమైన పదవీకాలాల్లో ఒకటి. ఈ సుదీర్ఘ సమయం దేశంలోని న్యాయవ్యవస్థలో ఆయన తనదైన ముద్ర వేయడానికి, కొన్ని కీలకమైన సంస్కరణలను అమలు చేయడానికి అవకాశం కల్పిస్తుంది. ముఖ్యంగా సాంకేతికతను ఉపయోగించి న్యాయ ప్రక్రియలను సరళతరం చేయడం, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడం వంటి అంశాలపై ఆయన దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ పదవీకాలంలో జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ముందు అనేక కీలకమైన రాజ్యాంగపరమైన సవాళ్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్నికల సంస్కరణలు, క్రిమినల్ న్యాయం వ్యవస్థను ఆధునీకరించడం, సమాచార గోప్యత, వ్యక్తిగత డేటా రక్షణ వంటి అంశాలపై సుప్రీంకోర్టు తుది తీర్పులు వెలువరించవలసి ఉంది. ప్రధాన న్యాయమూర్తిగా ఈ సున్నితమైన కేసులను విచారించే రాజ్యాంగ ధర్మాసనాలకు ఆయన అధ్యక్షత వహించి, న్యాయ దిశానిర్దేశం చేస్తారు.

ఆయన జన్మించిన గ్రామీణ నేపథ్యం, సామాన్య ప్రజల సమస్యలు ఆయనకు అతిపెద్ద స్ఫూర్తిగా నిలిచాయి. హిస్సార్లోని మధ్యతరగతి కుటుంబంలో పెరగడం, అక్కడి ప్రజల కష్టాలను దగ్గరగా చూడటం వల్లనే ఆయనలో సామాజిక న్యాయం పట్ల బలమైన నిబద్ధత పెరిగింది. ఆయన ఎప్పుడూ తనను తాను ఒక సామాన్య పౌరుడిగా భావించుకుంటూ, న్యాయం అందని ప్రజల తరపున నిలబడాలనే తపనతో ఉండేవారు. పేదవారికి, అణగారిన వర్గాల వారికి న్యాయాన్ని సులభతరం చేయాలనే కోరిక ఆయన వృత్తిపరమైన నిర్ణయాలలో ముఖ్యమైన ప్రేరణగా ఉంది. రెండవది, ఆయనకు మార్గదర్శకత్వం వహించిన న్యాయమూర్తులు, మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలు ఆయనపై చెరగని ముద్ర వేశాయి. జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్–హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో, ఆయన వద్ద పనిచేసిన అనేక మంది సీనియర్ న్యాయవాదులు, న్యాయమూర్తులు ఆయనకు వృత్తిపరమైన క్రమశిక్షణ, న్యాయ సూత్రాల పట్ల గౌరవాన్ని నేర్పించారు. ముఖ్యంగా, ఆయన తన ప్రసంగాలలో డాక్టర్ అంబేద్కర్ కృషిని ప్రస్తావిస్తూ, రాజ్యాంగ విలువలు, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన పోరాటమే తనకు గొప్ప స్ఫూర్తి అని అనేక సందర్భాలలో వివరించారు.

మూడవది, ఆయనకు చిన్ననాటి నుంచే విద్య, నిరంతర అభ్యాసం పట్ల ఉన్న మక్కువ కూడా ఆయనకు స్ఫూర్తినిచ్చింది. మాస్టర్ ఆఫ్ లా (ఎల్.ఎల్.ఎం.)ను 49 ఏళ్ల వయసులో, అప్పటికే హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు కూడా ప్రథమ స్థానంలో పూర్తి చేయడం అనేది, ఆయనకు జ్ఞానంపై ఉన్న దాహం, నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ నిబద్ధతే ఆయనను సాధారణ న్యాయవాది నుండి దేశ అత్యున్నత న్యాయస్థానం సారథి స్థాయికి చేర్చింది.

అపారమైన అనుభవం, సుదీర్ఘ పదవీకాలం కలిసి రావడంతో, జస్టిస్ సూర్యకాంత్ భారత న్యాయవ్యవస్థ చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని లిఖించబోతున్నారని న్యాయ నిపుణులు విశ్వసిస్తున్నారు. న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంచడం, సామాన్యులకు న్యాయం మరింత అందుబాటులోకి తీసుకురావడం, న్యాయమూర్తుల నియామక ప్రక్రియను మరింత పటిష్టం చేయడం వంటి విషయాలలో ఆయన కీలక సంస్కరణలను చేపడతారని దేశం ఆశిస్తోంది.

# బలపడుతున్న బీసీ మహోద్యమం




■ సామాజిక న్యాయం కోసం ఎందరో మహావీరుల నాయకత్వం ■ దక్షిణ భారతంలోని అనేక సాంస్కృతిక పరివర్తన ఉద్యమాలు ■ అణగారిన కులాలు దక్షిణ భారతానికి వచ్చి స్థిరపడినట్లు చారిత్రక ఆధారాలు ■ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పేరుతో సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం ■ అణగారిన వర్గాల రాజ్యాధికారం రావాలంటే ఉద్యమాలే ఊతం

బి పుల్లెంల గణేష్
95503041549

భారతీయ సామాజిక వ్యవస్థలో సంఘ పరివర్తన కోసం రాజకీయ సాంస్కృతిక పరివర్తన ఉద్యమాల్లో భాగంగా పోరాడి అమరులైన వారిలో అగ్రవర్ణాల నుండి నాయకత్వం వహించిన వ్యక్తులు ఉన్నారు. అదే విధంగా అణగారిన వర్గాల నుండి ఉద్భవించిన గొప్ప వీరులు, మహనీయులు ఉన్నారు. కాకపోతే అగ్ర వర్ణాలు తీసుకొచ్చిన కుల వ్యవస్థ మూలంగా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అగ్రవర్ణాల చేత తరతరాలుగా దోపిడికి గురై, అసమానతలకి వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప నాయకులలో పీడిత కులాల నుండి ఉద్భవించిన నాయకులు ఎక్కువ ఉండటం గమనార్హం. అందులో భాగంగా ప్రాచీన కాలంలో అగ్రవర్ణ మనువాద బ్రాహ్మణులు తీసుకొచ్చిన కుల అసమాన తత్వానికి అభిముఖంగా క్షత్రియ కులంలో జన్మించిన గౌతమ బుద్ధుడు స్వేచ్ఛ సమానత్వం సోదరభావం కోసం విప్లవాత్మక ఉద్యమాన్ని చేశాడనే విషయం జగమెరిగిన సత్యం. ఆ తరువాత బుద్ధుడి వారసత్వాన్ని బింబిసారుడు, అశోకుడు, పుష్యమిత్ర శుంగుడు కొనసాగించగా భారతదేశంలో సమానత్వం కోసం సామాజిక న్యాయం కోసం ఎందరో మహావీరుల నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు పురుడు పోసుకున్నాయని గత చరిత్ర నిరూపిస్తున్నది.

ఇక ఆధునిక యుగానికి వచ్చేసరికి ఉత్తర భారతంలో కంటే దక్షిణ భారతంలోని అనేక సాంస్కృతిక పరివర్తన ఉద్యమాలు జరిగాయి. ఎందుకంటే విదేశాల నుండి వచ్చిన అగ్రవర్ణ ఆర్యులు ఉత్తర భారతంలోనే వారి శరీర గుణగణాలకి సరిపడా వాతావరణం ఉండడం మూలంగా ఉత్తర భారతంలోని స్థిరనివాసం ఏర్పరచుకోవడం మూలంగా, వారి భయభ్రాంతులకు దాడులకి ఉత్తర భారతం నుండి దక్షిణ భారతానికి నిజమైన దేశ నిర్మాతలైన, మూలవాసులైన అణగారిన కులాలు దక్షిణ భారతానికి వచ్చి స్థిరపడినట్లుగా చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. అందులో భాగంగానే దక్షిణ భారతం నుండి అగ్రవర్ణ బ్రాహ్మణ అసమానత్వ సిద్ధాంతానికి అభిముఖంగా తమిళనాడు కేంద్రంగా బీసీ నాయకర్ కులంలో జన్మించిన పెరియార్ సామాజిక సాంస్కృతిక రాజకీయ పరివర్తన ఉద్యమాన్ని చేశారు. ఇక కేరళ నుండి అగ్రవర్ణ అసమానత్వ సిద్ధాంతానికి అభిముఖంగా సామాజిక న్యాయం కోసం, మనుషుల మధ్య సమానత్వం కోసం నారాయణ గురు ఉద్యమించాడు. అలాగే కర్ణాటకలో బసవేశ్వరుడు సామాజిక అసమానతలని రూపుమాపడానికి సమానత్వం కోసం, మనుషులందరూ సమానమని చెప్పడం కోసం భక్తి ఉద్యమంలో ప్రముఖ సంఘ సంస్కర్తగా ఉన్నారు. ఇక మహారాష్ట్రకి వస్తే మాలి కులంలో జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే, మహార్ కులంలో జన్మించిన బాబా.సాహెబ్. అంబేద్కర్ వీళ్ళు వాళ్ల కులం కోసమే పోరాటం చేయకుండా, సంఘం లోని పీడిత ప్రజల కోసం, అగ్రవర్ణ మనువాద అసమానత సాంస్కృతి మూలంగా దోపిడీకి గురైన అణగారిన సమాజం కోసం పోరాటం చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ లో చమర్(మాదిగ) కులంలో పుట్టిన సంతు రవిదాస్ 500 సంవత్సరాల క్రితమే చమర్ కులస్తుల కోసమే కాకుండా బహుజన సమాజ విముక్తి కోసం సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించి గొప్ప భక్తీ ఉద్యమకారుడిగా చరిత్రలో అమరుడుగా ఉన్నారు. సంతు రవిదాస్ శిష్యుడైన గురునానక్ సిక్కు మతంలో గొప్ప సాంస్కృతిక ఉద్యమాన్ని చేపట్టి సమానత్వం కోసం పాటుపడినాడు.

ఈ యొక్క మహనీయుల ఉద్యమ పరంపరలో భాగంగా తెలంగాణ కేంద్రంగా గత దశాబ్ద కాలంగా డా. విశారదన్ మహారాజ్ సమాజంలో పీడితులైన దుఃఖితులైన అణగారిన వర్గాల కోసం సామాజిక సాంస్కృతిక రాజకీయ పరివర్తన ఉద్యమాన్ని నీతి నిజాయితీతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. అందులో భాగంగానే మొదటి ప్రాధాన్యాతలో భాగంగా సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగ కులస్తుల కోసం సామాజిక సాంస్కృతిక ఉద్యమం చేపట్టి, అక్టోబర్. 14.2017 నుండి ఏప్రిల్. 14.2018 లో ఐదు వేల కిలోమీటర్ల మహా పాదయాత్రలు చేసి మహా ఆదిగ(మాదిగ) కులస్తులల్లో ఆత్మన్యూనత భావాన్ని తీసివేసి స్వశక్తిగా స్వధర్మంతో స్వరాజ్యం కోసం పోరాడి ఆత్మగౌరంతో బ్రతికేలా మాదిగ కులస్తుల్లో గొప్ప విప్లవాన్ని సృష్టించారు. అంతేకాదు సమాజంలో అగ్రవర్ణాలు తీసుకొచ్చిన కులం మూలంగా వెనుకబడిన తరగతులైన బీసీల కోసం సామాజిక సాంస్కృతిక ఉద్యమాన్ని చేయాలని మార్చి. 15.2022 నుండి ఏప్రిల్. 30.2023 లో పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రను నిర్వహించి బీసీ కులాలలో, ఎస్టి కులాలలో బలమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక విప్లవాన్ని రగిలించారు. విశారదన్ మహారాజ్ పాదయాత్రల మూలంగానే నేడు తెలంగాణ సమాజంలో బీసీ, ఎస్టీలు తమ జనాభా దామాషా ప్రకారం సమస్త రంగాల్లో, రాజకీయాల్లో వాటా దక్కాలని అగ్రవర్ణ పార్టీలని ప్రశ్నిస్తు ఉద్యమిస్తున్నారని అనేక మంది మేధావులు, విద్యావంతులు అభిప్రాయ పడుతున్నారు. కాబట్టి ఇక్కడ మనం గమనించవలసిన చారిత్రక సత్యం ఏంటంటే భారతీయ సమాజంలో అసమానతలు రూపుమాపడానికి సమాజ స్థాపన కోసం ఏ కులంలో పుట్టిన నాయకుడు వారి సొంత కులాలనే సంస్కరించుకోవడం కోసం ఉద్యమించలేదు, సంఘంలో పీడనకు గురవుతున్న ప్రతి కులాన్ని ఉన్నతంగా తీర్చిదిద్ది ఆత్మగౌరవంతో బ్రతికేలా ఉద్యమాలు చేపట్టారు. నేడు తెలంగాణలో విశారదన్ మహారాజ్ కూడా జన్మతః ఎస్సి మాదిగ కులంలో పుట్టిన ఒక్క మాదిగ సమాజం కొరకే కాకుండా, సమాజంలో 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల కోసం దశాబ్ద కాలం పై నుండి సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తన ఉద్యమాన్ని రాజీ పడకుండా నీతి నిబద్దతతో కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పేరుతో సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం తెలంగాణ లోని అన్ని గ్రామాల్లో సామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని ఉధృతంగా రగిలించడానికి గత ఏప్రిల్. 14.2025న ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను చేపట్టి, మూడు సంవత్సరాల మూడు నెలల వరకు అనగా జూలై. 31.2028 వరకు ఈ రథయాత్ర చేయనున్నారు. అంతేకాకుండా 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి పేరుతో ఉద్యమాన్ని కొనసాగిస్తూ, ఇందులో ప్రధాన వ్యక్తులుగా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మరియు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ ఐన జస్టిస్ ఈశ్వరయ్య. హనరబుల్ చైర్మన్గా, రిటైర్డ్. మాజీ. కలెక్టర్. టి చిరంజీవులు రాష్ట్ర అధ్యక్షులుగా, డా. విశారదన్ మహారాజ్ హనరబుల్ వైస్ చైర్మన్ గా, బాలరాజు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అగ్ర నాయకత్వంలో ఉన్నారు. వీరు చేస్తున్న ఉద్యమానికి ఇంకా అనేక బీసీ ఎస్సీ ఎస్టీల సంఘాల నైతిక మద్దతు ఉండడం గమనర్షం. అందులో భాగంగానే పోయిన నెల అక్టోబర్ 24 న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర వేల మంది బీసీ, పిడిత కూలాలని సమీకరించి భారీ సభను విజయవంతం చేశారు. తాజాగా మొన్న నవంబర్. 15.2025 న కామారెడ్డి లోని సత్య కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో వేలాది మందితో బీసి లని వారికి తోడుగా సహబాధితులైన ఎస్సీ, ఎస్టీ మేధావులని, విద్యావంతులని, సామాన్య ప్రజలని సైతం సమీకరించి %దీజ% ఆక్రోశ సభని పెట్టి విజయవంతం చేశారు. ఈ సభలో ప్రధానంగా గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కి అభిముఖంగా బీసీల 42% విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల రిజర్వేషన్స్ సాధించడానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిలా 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి పేరుతో "బీసీ ఆక్రోష" సభని నిర్వహించారు.

ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే తాజాగా విశారదన్ మహారాజ్ బీసీ కులస్తుడు కాదు, అలాంటప్పుడు బీసీల కోసం ఎందుకు ఉద్యమించాలని కొందరు అగ్రకుల పార్టీలకి దళారి, చెంచాలుగా వ్యవహరించే వాళ్ళు విశారదన్ మహారాజ్ నాయకత్వాన్ని, మేధస్సుని శంకిస్తూ ప్రశ్నిస్తున్నారు.? అంతటితో అగకుండా ఎస్సి మాదిగ కులంలో పుట్టిన విశారదన్ మహారాజ్ బీసీల హక్కుల కోసం ఎలా పోరాటం చేస్తారని వ్యక్తిత్వాన్ని కించపరిచేలా కుటుంబ మర్యాదలకు అగౌరవం వచ్చేలా తప్పుడు ఆరోపణలతో దూషిస్తూ మానవతా నైతిక విలువలకి మచ్చ తెస్తున్నారు. కానీ ఇక్కడ విశారదన్ మహారాజ్ ఏ ఒక్క బీసీ నాయకుడిని ఉద్దేశపూర్వకంగా తప్పుడు పద జలంతో తిట్టి విమర్శించడం లేదు, ప్రస్తుతం ఉన్న బీసీ నాయకులని అగ్రకుల పార్టీలకి కృతజ్ఞులై వారి ఆలోచనలకు బందీలుగా కాకుండా, ఇన్నాళ్లు ఓపికతో వ్యవ హరించి అగ్రకుల పార్టీలని అభ్యర్థిస్తూ బీసీల హక్కుల్ని అడుక్కున్నది చాలు. ఇకపై బీసీలు స్వతంత్రంగా వ్యవహరిస్తూ అగ్రకులాలు ఇచ్చే బిక్షకు మెతుకుల కోసం ఆశపడకుండా, రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య బద్ధమైన హక్కుల కోసం అగ్రకుల పార్టీలకి అభిముఖంగా బీసీ నాయకులు స్వశక్తిగా స్వధర్మంతో నిబద్ధతతో రాజీ పడకుండా పోరాటం చేయాలని విశారదన్ మహారాజ్ పిలుపునిస్తున్నారు. అందుకు అగ్రకుల పార్టీలకి దళారీలుగా వ్యవహరించే కొందరు అవివేకంతో విచక్షణ జ్ఞానం లేక సత్యాన్ని చూడలేని అజ్ఞానం మూర్ఖత్వంలో ఉండే కొందరు స్వయం ప్రకటిత మేధావులు చెలామణి అయ్యే బీసీ వ్యక్తులు విశారదన్ మహారాజ్ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా నిరాదారాలతో తప్పుడు ఆరోపణలు చేస్తూ అగ్రకుల పార్టీ నాయకుల మన్ననలు పొందాలని చూస్తున్నారు. కానీ ఇక్కడ గమనించాల్సిన చారిత్రక అంశం ఏమిటంటే భారతీయ కుల,మత అసమానత వ్యవస్థలో సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం ఉద్యమించిన ఏ మహనీయుడు కూడా ఒక్క కులంలో మార్పులు తీసుకురావడం కోసం పాటుపడకుండా పీడనకి దోపిడీకి గురైన సబ్బండ కులాలని సంస్కరించడం కోసం పాటుపడినారు. అందులో భాగంగానే బుద్ధుడు నుండి అశోకుడు, సాహు మహారాజ్, శివాజీ మహారాజ్, మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, పెరియార్, నారాయణ గురు, బసవేశ్వరుడు, సంతు రవిదాస్, కబీర్ గురునానక్ ఇలా మహనీయుల ఉద్యమానికి కొనసాగిం పుని ఇవ్వడంలో భాగంగానే తెలంగాణ కేంద్రంగా విశారదన్ మహారాజ్ పని చేస్తున్నారని చారిత్రిక సత్యాన్ని అణగారిన వర్గాల మేధావులు, విద్యావంతులు గ్రహించాలి తప్ప, జన్మతః ఎస్సీ మాదిగ సామాజిక వర్గంలో పుట్టిన విశారదన్ మహారాజ్ బీసీల కోసం ఉద్యమించాల్సిన అవసరం లేదనుకునే అల్ప బుద్ధితో ఆలోచించడం అంటే ఆధునిక అనాగరిక చర్యకి నిదర్శనం.! నాడు బీసీ కులానికి చెందిన సాహూ మహారాజ్ ప్రోత్సాహంతోనే అంబేడ్కర్ చదువుకున్నారని అదేవిధంగా బీసీ మాలి కులంలో జన్మించి, అంటరాని మహర్, చమర్ కులాన్ని సంస్కరించడం కోసం పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలేని అంబేడ్కర్ తన గురువుగా స్వీకరించారు. అంబేడ్కర్ ఉద్యమానికి కాన్షీరాం సామాజిక రాజకీయ సాంస్కృతిక పోరాటాన్ని కొనసాగించారు. అందులో భాగంగానే దాదాపు రెండు నెలల పాటు పార్లమెంటు ముందు టెంట్ వేసుకొని నాటి వి.పి.సింగ్ ప్రభుత్వం దిగివచ్చి బీసీలకి 27% విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ ఇచ్చేలా ఎస్సి చమర్(మాదిగ) కులంలో పుట్టిన కాన్షీరాం బీసీల కోసం మహత్తరమైన ఆదర్శవంతమైన పోరాటం చేశారు. ఈ మహనీయుల ఉద్యమ పరంపరలో భాగంగానే బీసీల రుణం చెల్లించుకోవడానికి వారి సామాజిక రాజకీయ హక్కుల కోసం ఉద్యమించి బీసీ సమాజనికి మరియు మహనీయులు పూలే, అంబేడ్కర్ ల ఉద్యమానికి రుణపడి ఉంటానని అందులో భాగంగానే నేడు విశారదన్ మహారాజ్ బీసీ ల రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం సామాజిక రాజకీయ పోరాటాన్ని చేస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా బీసీ కులాల మేధావులు, విద్యావంతులు గ్రహించాల్సిన విషయం ఏంటంటే బీసీల హక్కుల కోసం, బీసీ కులాల విముక్తి కోసం సహ బాధితులైన అణగారిన వర్గాల హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం ఎంతటి నీతి నిజాయితీతో నిబద్ధతతో విశారదన్ మహారాజ్ పని చేస్తున్నారా లేదా అనే అంశాన్ని చూడాలి తప్ప, ఆధునిక కాలంలో కూడా ఏ కులంలో పుట్టిన వ్యక్తి వారి కులాలనే సంస్కరించుకోవడం కోసం ఉద్యమించాలంటే ఇది ఆధునిక అనాగరిక, అప్రజాస్వామిక చర్యకి నిదర్శనంగా, మానవతా, నైతిక విలువలకు, భారత రాజ్యాంగ మౌలిక భావాలకు వ్యతిరేక అంశం అవుతుందని కుల, మతాలకతీతంగా మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజల సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మహీంద్రా హాలిడేస్ కొత్త విశిష్ట హాస్పిటాలిటీ దృష్టి

మెరుగైన సభ్యుల అనుభవంతో కోర్‌ను స్కేలింగ్ చేయడం "మహీంద్రా సిగ్నేచర్ రిసార్ట్స్"తో కొత్తదనాన్ని నిర్మించడం ముంబై, 24 నవంబర్ 2025: మహీంద్రా హాలిడేస్ &రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్ (మ్హిల్) భారతదేశంలో నంబర్ 1 లీజర్ హాస్పిటాలిటీ ప్లేయర్‌గా ఎదగాలనే తన దార్శనికతను ఈరోజు ఆవిష్కరించింది. ఈ పరివర్తన యొక్క ముఖ్య అంశాలు క్రింది విధంగా ఉన్నాయి: మెరుగైన సభ్యుల అనుభవంతో కోర్‌ను స్కేలింగ్ చేయడం: ఆర్థిక సంవత్సరం30 నాటికి 10,000 కీలను చేరుకోవడానికి వేగవంతమైన ఇన్వెంటరీ జోడింపు కీస్టోన్ ప్రారంభం – సౌకర్యవంతమైన మరియు సరళమైన సభ్యత్వ ప్రణాళికలతో పాటు కన్సైర్జ్ సేవలు వంటి ప్రీమియం ప్రయోజనాలతో రూపొందించబడిన ప్రివిలేజ్ యాక్సెస్ ప్రోగ్రామ్ రిసార్ట్ పోర్ట్‌ఫోలియో యొక్క ప్రీమియమైజేషన్ పరివర్తనను ప్రతిబింబించేలా రిఫ్రెష్ చేయబడిన గుర్తింపు: క్లబ్ మహీంద్రా క్లబ్ మగా రీబ్రాండింగ్ లగ్జరీ లీజర్ మార్కెట్ కోసం "మహీంద్రా సిగ్నేచర్ రిసార్ట్స్" ప్రారంభం కంపెనీ లీజర్ మార్కెట్ కోసం లగ్జరీ హాస్పిటాలిటీ బ్రాండ్ అయిన మహీంద్రా సిగ్నేచర్ రిసార్ట్స్‌ను పరిచయం చేస్తోంది. ఈ రిసార్ట్స్ అధునాతన భావనతో అందించబడిన లీనమయ్యే అనుభవాలను ఆస్వాదించే కుటుంబాల కోసం రూపొందించబడతాయి. ఆర్థిక సంవత్సరం30 నాటికి ఈ బ్రాండ్‌ను 2,000 కీలకు స్కేలింగ్ చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. మహీంద్రా హాలిడేస్‌ఎండీ %డ% సీఈఓ మనోజ్ భట్ మాట్లాడుతూ, "దాదాపు మూడు దశాబ్దాలుగా, మహీంద్రా హాలిడేస్ భారతీయ క ు ట ు ం బా ల సెలవులను ఎలా తీర్చిదిద్దింది, ఇది మాకు పోటీతత్వాన్ని ఇ న ు ్ం ది. పెరుగుతున్న సంపద కా ంగ ణ ం గా అనుభవపూర్వక సెలవులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది.




## భారత ఆవిష్కరణల కు విజన్ నిర్దేశించిన ఐకాన్ సమిట్ 2025




ఆవిష్కరణలు, ఆంత్రప్రెన్యూర్‌షిప్, స్టార్టప్‌ల కోసం సీఐఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఐఐ సీఐఈఎస్) టీ–హబ్‌లో ఐకాన్ సమిట్ 2025ను సోమవారం ప్రారంభించింది. దేశంలోని ముఖ్యమైన కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలను ఒకేచోట కలిపి దేశ సాంకేతికత, స్టార్టప్ వృద్ధిలో తదుపరి దశను రూపకల్పన చేయాలన్నది ఈ సమిట్ ఉద్దేశం. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఐటీఈ అండ్ సీ, పరిశ్రమలు, వాణిజ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ప్రారంభప్రసంగం చేస్తూ, రాష్ట్ర భవిష్యత్తు తరం సాంకేతికత, దాని పురోగతిని వివరించారు. "మేము సైబర్‌సెక్యూరిటీ, బయోలాజిక్స్, ఆధునిక నైపుణ్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఏఐ హబ్‌ను ప్రారంభిస్తున్నాం. ట్రస్టెడ్ ఏఐ, బయోటెక్–ఆధారిత ఆవిష్కరణలు, తదుపరి తరం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం హైదరాబాద్‌ను ఒక అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం," అన్నారు.

## కృత్రిమ మేధస్సు యుగంలో మానవ నిర్ణయం ప్రాధాన్యత పై ప్రతిపాదన




మణిపాల్‌లో జరిగిన మాహే 33వ పట్టభద్రోత్సవం తొలి దినంలో వేలాది విద్యార్థులు పట్టాలు పొందగా, ప్రధాన అతిథి ప్రొఫ్. డా. అనన్య ముఖర్జీ సమాజం వేగంగా మారుతున్న సందర్భంలో కృత్రిమ మేధస్సు ప్రభావాన్ని వివరిస్తూ, యంత్రాల సహాయాన్ని వినియోగించుకోవాలి గానీ తీర్పులు మాత్రం మనుషులే ఇవ్వాలని స్పష్టం చేశారుబీ అలాగే మాహే ఉపకులపతి లెఫ్టెనెంట్ జనరల్ డా. వెంకటేశ్ సంస్థలో జరుగుతున్న సాంకేతిక, స్థిరత్వ, ఆవిష్కరణాభివృద్ధులను వివరించారుబీ ఈ కార్యక్రమంలో నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థులకు డా. టిఎమ్ఎ పై బంగారు పతకాలు ప్రదానం చేయగా, వారు తమ విద్యా ప్రయాణం తమలో నైపుణ్యాన్ని, సేవాభావాన్ని బలపరిచిందని పేర్కొన్నారుబీ మొత్తం కార్యక్రమం విద్యార్థుల విజయాలను, సమాజాభిముఖ నైపుణ్యవేత్తలను తీర్చిదిద్దడంపై మాహే నిబద్ధతను ప్రతిబింబిస్తూ ప్రేరణాత్మక వాతావరణంలో ముగిసింది.

## క్రీక్ ప్లానెట్ స్కూల్ సీనియర్ సీడ్స్ క్యాంపస్ 'సంగం 2025'




ది క్రీక్ ప్లానెట్ స్కూల్, సీనియర్ సీడ్స్ క్యాంపస్ వార్షికోత్సవం 'సంగం 2025' బీహెచ్‌ఈఎల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సైబరాబాద్ కమిషనరేట్కు చెందిన తెలంగాణ ట్రాఫిక్ పోలీసుల జాయింట్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్ హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రదీపనతో ప్రారంభించారు. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ బొల్లినేని సీనయ్య , వైస్ చైర్మన్ శ్రీ పాండురంగ చారి , హెడ్ అకడమిక్ శ్రీమతి డాక్టర్ జయశ్రీ నాయర్ సీఓఓ శ్రీమతి డాక్టర్ జీవని గద్దె , గే వివిధ శాఖల పాఠశాల ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. ముఖ్య అతిథి డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో విద్య పాత్ర ఎంతో కీలకం అని, ప్రస్తుత కాలంలో మత్తు పదార్థాలు మరియు సైబర్ గేమ్స్ వంటి ప్రమాదకర అంశాలపై విద్యార్థుల్లో సరైన అవగాహన కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. మహాభారతంలోని కథల ద్వారా జూదం వంటి దుష్ప్రవర్తనల ఫలితాలు తెలియజేస్తూ, మంచి సమాజ నిర్మాణానికి విద్యార్థులను సిద్ధం చేయడం ఎంతో ముఖ్యమని చెప్పారు. తమ చిన్నారుల ఆకట్టుకునే ఆటపాటలు చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలు పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమం చివరగా విద్యార్థులందరూ కలిసి చేసిన గ్రాండ్ ఫినాలే ప్రదర్శన ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## హైదరాబాద్ ఎస్ఎంబీలు కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధి వైపు

హైదరాబాద్‌లోని చిన్న, మధ్య తరహా వ్యాపారాలు వేగంగా డిజిటల్ మార్పుకు అడుగులు వేస్తూ కృత్రిమ మేధస్సును అభివృద్ధి ఇంజిన్‌గా మలుచుకుంటున్నాయిబీ కొత్త లింక్‌డిన్ అధ్యయనం ప్రకారం 10 లో 9 సంస్థలు ఇప్పటికే ఏఐపై పెట్టుబడి పెడుతుండగా, భవిష్యత్ సంవత్సరంలో వృద్ధిపై 91% నమ్మకం వ్యక్తం చేస్తున్నాయిబీ పోటీ సామర్థ్యం, కార్యకలాపాల సామర్థ్యం, భవిష్యత్ నైపుణ్య సిబ్బంది అనే మూడు స్తంభాలను కేంద్రంగా చేసుకొని ఎస్ఎంబీలు తమ పనితీరులో యాంత్రీకరణ, విశ్లేషణ, ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి 90% పైగా ఏఐ వినియోగాన్ని ప్రాధాన్యం ఇస్తున్నాయిబీ నియామకాల్లో సాంప్రదాయ అర్హతలకంటే సమస్య పరిష్కారం, డిజిటల్ విజ్ఞానం, డేటా విశ్లేషణ నైపుణ్యాలను ముందుంచుతూ 52% సంస్థలు ఏఐ ఆధారిత నియామకం సాధనాలను వినియోగిస్తున్నాయిబీ మార్కెటింగ్, సేల్స్ రంగాల్లో కూడా ఏఐ ఆధారిత లక్ష్యీకరణ, ఆటోమేటెడ్ ఫాలో–అప్స్ ద్వారా పెద్ద సంస్థల తరహా సామర్థ్యం సాధిస్తున్నారుబీ ఇదే సమయంలో 93% సంస్థలు వేదిక నమ్మకాన్ని అత్యంత ప్రాముఖ్యంగా భావిస్తూ డేటా భద్రత, సమగ్ర కలయిక, పెట్టుబడిపై లాభం వంటి ప్రమాణాలను ప్రధానంగా చూస్తున్నారుబీ ఈ మార్పులన్నీ కలిపి హైదరాబాద్‌ను మరింత మేధోసంపత్తితో కూడిన, ప్రతిఘటన శక్తి గల, ఏఐ యుగాన్ని స్వయంగా ఆకృతీకరిస్తున్న ఎస్ఎంబీ కేంద్రంగా నిలుపుతున్నాయి.

## టయోటా అనుభవ మ్యూజియం బంగళూరులో ప్రేక్షకులకి కొత్త అనుభూతి




బెంగళూరులో ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏషియాలో టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రారంభించిన 'టెమ్' (టయోటా ఎక్స్‌పీరియెన్షల్ మ్యూజియం) భారత సాదనా తత్వం, జపాన్ మినిమలిజం, ఆధునిక సాంకేతికతలను ఒకే చోట సమ్మిళితం చేస్తూ ఐదు ఇంద్రియాలను మేల్కొలుపే ప్రత్యేక అనుభవ కేంద్రంగా నిలుస్తోందిబీ 8,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపొందిన ఈ కేంద్రం ఋతువుల ప్రతిబింబాలు, సంగీత–దృశ్య అనుభవాలు, జలపాతం మధ్య కార్ ఆర్ట్ ఇన్‌స్టాలేషన్, మర్చండైజ్ డిజైన్ కేఫే, భారతీయ రుచుల సువాసనతో కూడిన మాచా కార్నర్ వంటి విభిన్న అనుభవాలను అందిస్తుందిబీ ప్రారంభ వేడుకలో టయోటా ప్రతినిధి అసాజుమా 'హ్యాపియర్ పాత్స్ టుగెదర్' దృక్పథాన్ని వివరించగా, ఈ కేంద్రం యువతలో మైండ్‌ఫుల్నెస్ పెంపొందించేందుకు కళ, ప్రకృతి, సాంకేతికతల సమన్వయంతో రూపుదిద్దుకున్నదని తెలిపారుబీ సందర్శకులు టెమ్ వెబ్‌సైట్ లేదా బుక్‌మైషో ద్వారా ముందస్తు బుకింగ్ చేసుకొని ఈ సృజనాత్మక ప్రపంచాన్ని అనుభవించవచ్చు.

# నష్టాల్లో సూచీలు..

### 26వేల దిగువకు నిఫ్టీ-స్వల్ప లాభాల్లో ప్రారంభమై నష్టాలు చూసిన సెన్సెక్స్



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం వంటి కారణాలతో సూచీలు నష్టపోయాయి. దీంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 26వేల స్థాయిని కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 85,320.04 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,231.92) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు మోస్తరు లాభాల్లో కొనసాగిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 84,710.11 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 331.21 పాయింట్ల నష్టంతో 84,900.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 108.65 పాయింట్ల నష్టంతో 25,959.50 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.19గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, టీఎంపీవీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4072 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్: కోకాపేట భూముల వేలం ₹1,355.33 కోట్లు

### - ఎకరం అత్యధికంగా 137.25 కోట్లు పలికిన భూముల ధర



హైదరాబాద్, నవంబర్24, 2025:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు కోకాపేట లో జరిగిన భూముల వేలం గణనీయమైన విజయాన్ని ప్రకటించింది. ఇందులో ఎకరానికి రూ. 137.25 కోట్లు పలకడం ద్వారా దేశంలోనేకాకుండా ఆసియా స్థాయిలోనూ ఇది ఒక మైలురాయిగా నిలిచింది. ఈరోజు వేలంలో హెచ్ఎండీఏ 9.90 ఎకరాలకు గానీ 1,355.33 కోట్లు ఆదాయాన్ని పొందింది. ప్లాట్ నెంబర్ 17 లో 4.59 ఎకరాలు ఉండగా.. ఈ వేలంలో వజ్ర డెవలపర్స్ ఎకరానికి 136.50 కోట్లు బిడ్డింగ్ చేసింది. అలాగే ప్లాట్ నెంబర్ 18 లో 5.31 ఎకరాలు ఉండగా.. ఈ వేలంలో ఎంఎస్ఎన్ సంస్థ ఎకరానికి 137.25 కోట్లు ధర వెచ్చించింది. ఈ ఘనవిజయం హైదరాబాద్‌ను భారతదేశంలో అగ్రగామిగా నిలబెట్టడమే కాకుండా, దీని దీర్ఘకాలిక వృద్ధిపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది.

ఈ వేలం విజయం కోకాపేట ప్రాధాన్యతను స్పష్టంగా చాటుతోంది. ఇది హైటెక్ సిటీకి అనుసంధానంగా ఉన్న పశ్చిమ ఐటీ కారిడార్‌కు గేట్వేగా పనిచేస్తోంది. మెగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు, కార్పొరేట్ కార్యాలయాల కేంద్రమైన ఈ ప్రాంతంలో భూముల విలువ పెరుగడాన్ని ప్రధాన డెవలపర్లు బహుళ సంవత్సరాల హౌ సింగ్, కమర్షియల్ ప్రాజెక్టులకు భూములను ముందుగా సురక్షితంగా భద్రపరుచుకునేందుకు అవకాశంగా చూస్తున్నారు.

పౌలోమి ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ ప్రశాంత్ రావు మాట్లాడుతూ, "ఈ ట్రెండ్ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ భవిష్యత్తు ఎంత వాగ్దానంగాహో ఇక్కడ వ్యాపారం చేయడంపై పెట్టుబడిదారులకు ఎంత నమ్మకం ఉందో చూపుతోంది," అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఐటీ, ఐటీఈఎస్ రంగాల విస్తరణతో పాటు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (%నుండి భారీ స్థాయిలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఉండటం, దీనివల్ల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లకు కూడా డిమాండ్ పెరగనుంది.

ఈ రికార్డు ధరలు పెట్టుబడిదారులు, డెవలపర్లు హైదరాబాద్‌పై కలిగి ఉన్న విశ్వాసానికి ప్రతిరూపం. అలాగే, "తెలంగాణ రైజింగ్ %–% 2047" దిశగా ప్రభుత్వం చూపుతున్న దూరదృష్టికి ప్రతిఫలంగా పరిగణించబడుతోంది. ఈ విజయాన్ని పారదర్శకత, పెట్టుబడికి అనుకూలమైన వాతావరణం, మరియు వేగవంతమైన అభివృద్ధి సాధించే వ్యవస్థను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం తీసుకున్న కట్టుబాటుకే ఫలితంగా ప్రభుత్వం పేర్కొంది.

ఈ అభివృద్ధికి గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారు, మరియు గౌరవనీయ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గార్లు నేతృత్వం వహిస్తున్నారు. ఇది కేవలం ఊహాత్మక పెట్టుబడి కాకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం. ధరలు పెరిగినప్పుడడెవలపర్లు ఆచితూచి ప్రాజెక్టుల రూపకల్పన చేయాల్సిన అవసరం ఉంటుంది. అయితే, హైదరాబాద్ మార్కెట్ ఇందుకు పూర్తిగా సిద్ధంగా ఉంది. మధ్య తరగతి, అప్పర్ మిడ్ సెగ్మెంట్లకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ప్రాజెక్టులకు వినియోగదారుల మద్దతు ఉంది.

ఈ కోకాపేటహేలం విజయవంతం కావడం ద్వారా, హైదరాబాద్ దేశంలో అత్యంత స్థిరమైన, వ్యూహాత్మకంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందుతున్న ప్రాపర్టీ మార్కెట్లలో ఒకటిగా మరింతగా గుర్తింపు పొందింది. ఇది మార్కెట్లో ముడి ధనాల లభ్యత, పెట్టుబడిదారుల నమ్మకం రెండింటినీ స్పష్టంగా చూపిస్తుంది.

## భారత ఉత్పత్తి రంగం 2030లో జిడిపిలో ఐదో భాగం

ఎక్విరస్ క్యాపిటల్ పరిశ్రమల అవుట్‌లుక్ నివేదిక ప్రకారం, భారత ఉత్పత్తి రంగం 2030 వరకు దేశ జిడిపిలో 20% భాగాన్ని అందించనుంది, ఆర్థిక సంవత్సరం 2025లో 13% నుండి విస్తరించడం కానుందని అంచనా. ఈ వృద్ధి పునరుద్ధరించిన గ్లోబల్ సప్లై చైన్, పాలసీ సపోర్ట్, పిఎల్ఐ, గతి శక్తి మరియు మౌలిక సౌకర్య విస్తరణ వంటి పునరుద్ధరణల కారణంగా సాధ్యమవుతుంది. ఉత్పత్తి రంగం భారత ఆర్థిక వ్యవస్థలో ప్రధాన వృద్ధి కంబలుగా నిలబడనుంది, దీని ద్వారా పెట్టుబడి చక్రం కొనసాగి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎక్విరస్ సూచిస్తుంది.

భారత ఇన్వెస్ట్‌మెంట్ మార్కెట్లలో కూడా పరిశ్రమలపై విశేష నమ్మకం కనిపిస్తోంది. జూలై 2022 నుంచి బిఎస్ఇ ఇండస్ట్రియల్స్ సూచీ సెన్సెక్స్ మరియు ఇతర రంగ సూచీలను మించిన ప్రదర్శనను కనబరిచింది. ఆర్థిక సంవత్సరం 25లో పరిశ్రమల ఐపిఓల వాల్యూమ్ ఐదు సంవత్సరాలలో గరిష్ఠానికి చేరి 32 జాబితాల ద్వారా ₹663.2 బిలియన్ సేకరించబడింది. ఆర్థిక సంవత్సరం 26 మొదటి త్రైమాసికంలో ఐపిఓ వాటా ది40%కి పెరిగింది, ఎం&ఎ మరియు పిఇ పెట్టుబడులు ₹1,432.8 బిలియన్ వరకు విస్తరించాయి.

నివేదిక మూడు ప్రధాన పరిశ్రమల ఉప–రంగాలను గుర్తించింది: ఎయిరోస్పేస్ &డిఫెన్స్, రీన్యూవబుల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు & బ్యాటరీలు, ఆటోమేషన్, రోబోటిక్స్ & కృత్రిమ మేధస్సు ఇంటిగ్రేషన్. ఈ రంగాలు పిఇ/విసి పెట్టుబడులకు అత్యధిక సామర్థ్యం కలిగి ఉంటాయి. దీన్ని ఆధారంగా ఉంచుకుని, భారత ఉత్పత్తి రంగం కొత్త తరం మాన్యుఫాక్చరింగ్, డీప్–టెక్, క్లీన్‌ఎనర్జీ, ఆటోమేషన్ మరియు రోబోటిక్స్ ద్వారా 2030కి డాలర్లు 7.3 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యం సాధించగలదని ఎక్విరస్ అంచనా వేసింది.

## స్పాట్ గోల్డ్, డబ్ల్యుటిఐ క్రూడ్ ధరల తాజా పరిస్థితి



కోటక్ సెక్యూరిటీస్ విశ్లేషక కైనత్ చైన్వాలా ప్రకారం, స్పాట్ గోల్డ్ శుక్రవారం $4,025/ఓజ్ నుంచి $4,065/ఓజ్ కి తిరిగి పెరిగింది. ఇది న్యూయార్క్ ఫెడ్ అధ్యక్షుడు జాన్ విలియమ్స్ యొక్క డోవిష్ వ్యాఖ్యల కారణంగా, డిసెంబర్లో రేటు కత్తిరింపు పెరగడం వల్ల జరిగింది. సిఎంఇ ఫెడ్‌వాచ్ టూల్ ప్రకారం రేటు తగ్గింపు అవకాశాలు 40% నుండి 70%కి చేరాయి. అయితే, సప్తాహాంతానికి గోల్డ్ 0.5% తక్కువ స్థాయిలో ముగిసింది,యుఎస్ డాలర్ బలంగా ఉండటం, అక్టోబర్ పేరోల్ డేటా మరియు మిశ్రమ ఫెడ్ వ్యాఖ్యల కారణంగా. ఈరోజు స్పాట్ గోల్డ్ $4,045/ఓజ్ వద్ద స్థిరపడింది.

డబ్ల్యుటిఐ క్రూడ్ ఆయిల్ ధరలు శుక్రవారం ఒక నెలలో కనిష్ఠ స్థాయికి $57.38/బిబిఎల్ చేరాయి. దీనికి కారణం యుక్రైన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అమెరికాతో శాంతి ప్రణాళికపై సహకరించడానికి అంగీకరించడం, అదే రోజే రోస్నెఫ్ట్, లుకోయిల్ పై యుఎస్ నిషేధాలు అమలు కావడం. ఈ వారం ప్రారంభంలో క్రూడ్ $61/బిబిఎల్ కి చేరగా, కఠినమైన ఆంక్షలు మరియు వెనిజ్యుయెలాపై యుఎస్ సైనిక చర్య అవకాశాల కారణంగా ధరలు పెరిగాయి. ఈరోజు $58/బిబిఎల్ దగ్గర నిలిచింది, యుక్రైన్–రష్యా శాంతి ఒప్పందం సాధ్యపడే అవకాశం పెరుగుతున్నందున, మాస్కోకు నిషేధాలు సడలించడం, సప్లైలు మళ్లీ విడుదల కావడం వల్ల గ్లోబల్ సరఫరా ఎక్కువ అవ్వవచ్చు.

## ఆదిత్య బిర్లా వీసన్ రిటైర్మెంట్ సొల్యూషన్ ప్రారంభం

ముంబై, నవంబర్ 24, 2025: ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ "వీసన్ రిటైర్మెంట్ సొల్యూషన్"ను ప్రారంభించింది. ఇది ముదిరిన వయసులో కూడా స్థిరమైన ఆదాయాన్ని అందించే ప్రత్యేక పరిష్కారం. ఈ పథకం ద్వారా వయస్సు 100 వరకు పెన్షన్ పొందడం సాధ్యమే, మరియు కొన్ని మొత్తాలు ఈక్విటీ లింక్డ్ పెట్టుబడుల ద్వారా వృద్ధి చెందతాయి. అత్యవసర పరిస్థితుల్లో ఫండ్‌లు సౌకర్యంగా పొందవచ్చు. ఈ పథకం రెండు భాగాలుగా ఉంటుంది: స్థిరమైన వార్షిక రకానికి అనుయాయితా (గ్యారెంటీడ్ అన్యుటీ ప్లస్) మరియు ఈక్విటీ ఆధారిత వృద్ధి (వెల్త్ ఇన్ఫీనియా ప్లాన్). ఖాతాదారులు 60:40 లేదా 50:50 ప్రీమియం పంపిణీని ఎంచుకోవచ్చు, మరియు వార్షిక, సగ–వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ చెల్లింపులను నిర్ణయించవచ్చు. డెత్ బెనిఫిట్ ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కూడా కల్పించబడుతుంది.

ప్రీమియం ₹5 లక్షలతో ప్రారంభమై, 40 నుంచి 60 ఏళ్ల వరకు ప్రవేశానికి అవకాశం ఉంది. 7, 8, లేదా 10 సంవత్సరాల ప్రీమియం చెల్లింపు కాలాల కోసం వయసు పరిమితులు ఉన్నాయి. ఈ పథకం జీవితం అంతా కొనసాగుతుంది, రిటైర్మెంట్ ఆర్థిక భద్రత, ద్రవ్య విలువ పెరుగుదల మరియు జీవితాంతం ఆదాయం కల్పిస్తుంది.

## హైదరాబాద్‌లో థర్మో ఫిషర్ కొత్త సెంటర్లు ప్రారంభం




హైదరాబాద్, నవంబర్ 24, 2025: ప్రపంచ శాస్త్ర సేవలలో అగ్రగామి థర్మో ఫిషర్ సైంటిఫిక్ హైదరాబాద్ లో జీనోమ్ వ్యాలీ లో రెండు కొత్త సౌకర్యాలను ప్రారంభించింది. బయోప్రోసెస్ డిజైన్ సెంటర్ (బిడిసి) సాంకేతికత స్కేల్–అప్ కోసం తెలంగాణ ప్రభుత్వంతో సహకారంలో ఏర్పడింది. ఇతర భాగస్వాములు భారత కేంద్ర ప్రభుత్వం, బయోటెక్నాలజీ విభాగం. కస్టమర్ ఎక్స్పీరియన్స్ సెంటర్ శాస్త్రవేత్తలు, వ్యాపార వేత్తలు మరియు పరిశ్రమ నిపుణుల కోసం హ్యాండ్స్–ఆన్ శిక్షణ మరియు సహకార అవకాశాలను అందిస్తుంది.

ఈ కేంద్రాలు ప్రతి సంవత్సరం 200–250 పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఆధునిక సాంకేతికత, శిక్షణ మరియు సహకార కార్యక్రమాలను అందిస్తాయి. కేంద్రాలు సెల్ మరియు జీన్ థెరపీ, ఎమ్‌ఆర్‌ఎన్‌ఎ, ఆంకాలజీ, ప్రోటియోమిక్స్ మరియు అనలిటికల్ సైన్సెస్ లో 50ం ఇంటిగ్రేటెడ్ వర్క్‌ఫ్లోలను ప్రదర్శిస్తాయి. బిడిసి బయోలాజిక్స్ మరియు వ్యాక్సిన్ తయారీ కోసం బెంచ్–టు–పైలట్ స్కేల్ సామర్థ్యాలను అందిస్తుంది.

ఈ కేంద్రాలు తెలంగాణ లైఫ్ సైన్సెస్ మిషన్ లక్ష్యాలను సమర్థిస్తాయి మరియు రాష్ట్రాన్ని గ్లోబల్ లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ హబ్ గా స్థాపించడానికి సహాయపడతాయి. మొత్తం 85–90 కోట్ల రూపాయల పెట్టుబడి ద్వారా, థర్మో ఫిషర్ భారతదేశంలో పరిశోధన, అభివృద్ధి మరియు తయారీ సామర్థ్యాలను విస్తరిస్తుంది. ఈ కేంద్రాలు పరిశోధకులు, పరిశ్రమ భాగస్వాములు త్వరగా ఆలోచనల నుండి ప్రభావానికి వెళ్లే విధంగా సహకారం అందిస్తాయి. "తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం పటిష్టమైన వృద్ధి బాటలో ముందుకెళ్తోంది. 2030 నాటికి లైఫ్ సైన్సెస్‌లో రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు సాధించాలన్న మా లక్ష్య సాకారానికి ఇలాంటి భాగస్వామ్యాలు తోడ్పడతాయి. గ్లోబల్ సామర్థ్యాలతో ఈ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు థర్మో ఫిషర్ కొత్త సెంటర్లు ఉపయోగపడతాయి. తెలంగాణను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలపాలన్న మా విజన్‌కి తోడ్పడుతూ మరోవైపు భాగస్వామ్య మరియు నైపుణ్యాల శిక్షణ అవకాశాలను కల్పించేందుకు ఈ కొత్త కేంద్రాలు ఉపయోగపడతాయి" అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతిభావంతులు, మౌలిక సదుపాయాలు, అధునాతన టెక్నాలజీని మేళవించి, అంతర్జాతీయ బయోఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగంలో భారత్ స్థానాన్ని పటిష్టం చేసే విధమైన సుస్థిర వ్యవస్థ ఏర్పాటుకు తోడ్పాటునిచ్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

## యాక్సిస్ ఎనర్జీ మధ్యప్రదేశ్‌లో భారీ పెట్టుబడి ప్రతిపాదన




హైదరాబాద్‌లో జరిగిన 'ఇన్వెస్ట్‌మెంట్ అపర్చ్యునిటీస్ ఇన్ మధ్యప్రదేశ్' సమావేశంలో యాక్సిస్ ఎనర్జీ రూ. 29,500 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనను సమర్పించగా, ఇది రాష్ట్రానికి వచ్చిన మొత్తం ఉద్దేశపూర్వక పెట్టుబడుల్లో పెద్దదిగా నిలిచి పునరుత్పాదక విద్యుత్ రంగ విస్తరణకు బలాన్నిస్తోందిబీ ఈ పెట్టుబడులు మధ్యప్రదేశ్‌లో రైల్వే, పరిశ్రమల అభివృద్ధితో పాటు సుమారు 27,800 మందికి ఉపాధి సృష్టించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించిందిబీ హైడ్రో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై రాష్ట్రం ప్రత్యేక దృష్టి సారించిన వేళ యాక్సిస్ ఎనర్జీ ప్రతిపాదన గ్రిడ్ స్థిరత్వం, విద్యుత్ భద్రతను మెరుగుపరచనుందిబీ పరిశ్రమ–ప్రభుత్వ భాగస్వామ్యాన్ని బలపర్చే దిశగా ముఖ్యమంత్రి రంగ నిపుణులతో సమావేశమై దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని పునరుద్ఘాటించగా, యాక్సిస్ ఎనర్జీ ఈ సహకారంతో శుద్ధ ఇంధనాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమైంది.

## ట్రాయ్ సంగారెడ్డి ప్రాంతంలో నెట్‌వర్క్ నాణ్యత అంచనా




ట్రాయ్ అక్టోబర్ 2025లో సంగారెడ్డి నగరం మరియు పరిసర ప్రాంతాల్లో 355 కి.మీ. డ్రైవ్ టెస్ట్, 5 హాట్‌స్పాట్‌లలో నిర్వహించిన స్వతంత్ర పరీక్షల ద్వారా వాయిస్, డేటా సేవల అసలు పనితీరును విశ్లేషించగా, ఎయిర్‌టెల్, ఆర్జెఐఎల్ 100% కాల్ సెటప్ సక్సెస్ రేట్‌తో ముందంజలో ఉండగా బీఎస్ఎన్ఎల్ తక్కువ పనితీరును చూపిందిబీ డ్రాప్ కాల్స్ ఎయిర్‌టెల్, ఆర్జెఐఎల్, వోడాఫోన్ ఐడియాలో శూన్యానికి సమానంగా నమోదయ్యాయిబీ వాయిస్ కాల్ నాణ్యతలో ఎంఓఎస్ ఆధారంగా ఎయిర్‌టెల్ 3.95, ఆర్జెఐఎల్ 3.73, వోడాఫోన్ ఐడియా 3.74తో మెరుగైన అనుభవాన్ని అందించగా బీఎస్ఎన్ఎల్ 2.84తో వెనుకబడ్డదిబీ డేటా వేగాల్లో ఆర్జెఐఎల్ 5జీ 225.73 ఎంబిపిఎస్, ఎయిర్‌టెల్ 132.27 ఎంబిపిఎస్,తో ముందంజలో ఉండగా బీఎస్ఎన్ఎల్ అత్యల్ప వేగాన్ని నమోదు చేసిందిబీ హాట్‌స్పాట్‌లలో ఆర్జెఐఎల్ 5జీ డౌన్‌లోడ్ 408.70 ఎంబిపిఎస్, చేరడం ప్రధాన ఆకర్షణగా నిలిచిందిబీ గజ్వేల్, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి బస్‌స్టాండ్లు, సిద్ధిపేట కలెక్టర్ ఆఫీస్ వంటి కీలక ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించగా, నివేదిక వివరాలు ట్రాయ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

## సామ్‌సంగ్ ఆర్20: అల్ట్రాసౌండ్‌లో జనరల్ ఇమేజింగ్ మైలురాయి



గురుగ్రాంలో సామ్‌సంగ్ ఇండియా కొత్త సూపర్–ప్రీమియం ఆర్20 అల్ట్రాసౌండ్ సిస్టమ్‌ను ప్రారంభించగా, ఇది క్రిస్టల్ ఆర్కిటెక్చర్ ఆధారంగా అత్యుత్తమ ఇమేజ్ స్పష్టత, కాంట్రాస్ట్ మరియు నిర్ధారణ ఖచ్చితత్వాన్ని అందిస్తుందిబీ కృత్రిమ మేధస్సు ఆధారిత ఆటోమేషన్ టూల్స్, లైవ్ లివర్ అసిస్టు, లైవ్ బ్రెస్ట్ అసిస్టు, ఆటో మాప్‌మెంట్, డీప్ యుఎస్ఎఫ్ఎఫ్ వంటి సాంకేతికతలతో క్లినికల్ మరియు వర్క్‌ఫ్లో సామర్థ్యాన్ని మెరుగుపరిస్తుందిబీ అబ్డొమెన్, థైరాయిడ్, మస్క్యులోస్కెలెటల్, వెస్క్యులర్, బ్రెస్ట్, అబ్స్టెట్రిక్స్, గైనకాలజీ, యూరాలజీ వంటి విస్తృత వైద్య విభాగాల్లో ఉపయోగకరంగా నిలుస్తుందిబీ అధిక–స్పష్టత ఓఎల్ఈడి మానిటర్, శక్తివంతమైన జి.పి.యు., మరియు ఎర్గోనామిక్ డిజైన్ ద్వారా డాక్టర్లు అధిక నమ్మకంతో లివ్ స్కానింగ్‌లో లీజన్లను గుర్తించగలరుబీ ఆర్20 వినియోగదారుల సౌకర్యం, క్లినీషియన్లకు సౌలభ్యం మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలతో భవిష్యత్ వైద్యపరమైన ఇమేజింగ్‌లో సామ్‌సంగ్ నాయకత్వాన్ని దృఢం చేస్తుంది.

## వర్చువల్ గెలాక్సీ హెచ్1 ఫలితాలు, స్మార్ట్ ప్రాజెక్ట్ ఆర్డర్ విస్తరణ

వర్చువల్ గెలాక్సీ ఇన్ఫోటెక్ హెచ్1 ఆర్థిక సంవత్సరం26లో ₹86.13 కోట్లు ఆదాయం సాధించి 20.28% వృద్ధి, ₹38.82 కోట్లు ఇబిఐటిడిఎతో 26.04% వృద్ధి సాధించిందిబీ నికర లాభం ₹22.02 కోట్లు కాగా, బోర్డు ₹1 ఫేస్ విలువ ప్రతి షేరుకు మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది మరియు త్రైమాసిక ఆర్థిక ప్రకటనలను ప్రారంభించిందిబీ కంపెనీ జి.టి. ఆర్కేడ్, పూణెలో వాణిజ్య ఆస్తి కొనుగోలు చేసేందుకు ఆమోదమిచ్చింది. ముఖ్యంగా, వర్చువల్ గెలాక్సీ వరల్డ్ బ్యాంక్ మద్దతు కలిగిన స్మార్ట్ ప్రాజెక్ట్ క్రింద మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనిమల్ హస్‌బండ్రీ &డెయిరీతో ₹4.60 కోట్లు విలువైన డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కాంట్రాక్ట్, మరియు డైరెక్టరేట్ ఆఫ్ మార్కెటింగ్ నుండి ₹1.40 కోట్లు విలువైన కాల్ సెంటర్ మరియు గ్రీవెన్స్ రీడ్రెసల్ సొల్యూషన్ కాంట్రాక్ట్ సాధించిందిబీ దీనితో మొత్తం ఆర్డర్ బుక్ ₹103.44 కోట్లు (₹93.53 కోట్లు డొమెస్టిక్, ₹9.91 కోట్లు ఎక్స్‌పోర్ట్) కు చేరింది. కంపెనీ భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు–ఆధారిత, సెక్యూర్, స్కేలబుల్, సిటిజన్–సెంట్రిక్ సాంకేతికతలపై దృష్టి సారిస్తూ పబ్లిక్ సెక్టార్ డిజిటల్ మార్పును మరింతగా అభివృద్ధి చేస్తుందని తెలిపింది.

## ముత్తూత్ ఫిన్‌కార్ప్ స్పార్క్ అవార్డ్స్ ఘన ప్రారంభం




ముంబైలో 24 నవంబర్ 2025న ముత్తూత్ ఫిన్‌కార్ప్ భారతదేశంలోని చిన్న వ్యాపార యజమానులను స్పార్క్ అవార్డ్స్ ఘన ప్రారంభ కార్యక్రమంలో గౌరవించింది. బాలీవుడ్ ఐకాన్ షారుఖ్ ఖాన్ ప్రధాన అతిథిగా పాల్గొని 28 ప్రత్యేక వ్యాపార యజమానులకు గుర్తింపు సర్టిఫికెట్‌లు మరియు మేమెంటోలు అందజేశారు. దేశవ్యాప్తంగా 38,000ం నామినేషన్ల నుండి 4000ం పిన్‌కోడ్‌లను కవర్ చేసే స్వతంత్ర జ్యూరీ కఠినమైన సమీక్ష ద్వారా అవార్డులు ఎంపిక చేశారు, ఈ కార్యక్రమం వ్యాపారుల అగ్రగామిత్వం, సృజనాత్మకత, పట్టుదల మరియు ఆర్థిక వినియోగదారులకు చేసే మేలును ప్రతిబింబించింది.

స్పార్క్ అవార్డ్స్ ప్రధానంగా రూ. 20 లక్షల కింద టర్నోవర్ ఉన్న చిన్న వ్యాపార యజమానులపై దృష్టి సారించి, వారి కృషి, ఆవిష్కరణ, పట్టుదల మరియు దేశ ఆర్థిక వ్యవస్థలోని కీలక పాత్రను గుర్తిస్తుంది. అవార్డులు సత్య జీవనయాత్ర, మహిళా వ్యాపారి, ఎదుగుతున్న నాయకుడు, సృజనాత్మకత, సాంకేతిక ఆవిష్కర్త, సామాజిక ప్రభావం మరియు వేగవంతమైన వ్యాపారం వంటి ఏడు వర్గాల్లో అందజేయబడ్డాయి. వ్యాపార యజమానులు వివిధ రాష్ట్రాలు, విభాగాల నుండి వచ్చి భారతీయ ఆవిష్కరణాత్మకతను ప్రదర్శించారు.

కంపెనీ వారి కుటుంబాల ఆనందంతో మిళితం అయిన ఒక–పై–ఒక మెంటార్షిప్, సలహా మరియు ప్రోత్సాహక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ముత్తూత్ ఫిన్‌కార్ప్ స్పార్క్ అవార్డ్స్ 2025 జూలైలో ప్రారంభమై,ఎంఎస్ఎంఈ వ్యవస్థలో సుస్థిర సాధికారత, దిశనిర్దేశం మరియు దృఢమైన వృద్ధిని కలిగించే ఒక ఉద్యమంగా మారింది. 3,700ం శాఖలతో, ముత్తూత్ ఫిన్‌కార్ప్ చిన్న వ్యాపారులకు తక్షణ, కస్టమైజ్ చేసిన ఆర్థిక సహాయం అందిస్తూ, ఎంఎస్ఎంఈ ఓయికోస్థంలోభరోసా కలిగించే భాగస్వామిగా కొనసాగుతుంది.





"ప్రతి పౌరుడు బాధ్యతను స్వీకరించడం నేర్చుకోనంత వరకు స్వేచ్ఛ అసంపూర్ణంగా ఉంటుంది."
- భోగరాజు పట్టాభి సీతారామయ్య



"మనలో బలహీనులు గౌరవంగా నడవగలిగినప్పుడే నిజమైన విముక్తి వస్తుంది."
- రామానంద తీర్థ



"నిజం కోసం నేను వ్రాస్తాను, అది నా ప్రాణాన్ని బలిగొన్నా సరే."
- షోబుల్లా ఖాన్

# 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

● ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ● ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు కేంద్రమంత్రులు హాజరు



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపడుతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణా హిస్సార్ జిల్లాలోని జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1984లో రోహ్తక్లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే ఏడాది హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించిన ఆయన 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టుకు మారారు.

2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అలాగే 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్గా పనిచేస్తున్నారు.

**కీలక తీర్పుల్లో భాగస్వామిగా జస్టిస్ సూర్యకాంత్**

దాదాపు రెండు దశాబ్దాల పాటు సేవలు అందించిన జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీ బిల్లుల విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ ఆలస్యంపై ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కూడా జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఉన్నారు. బ్రిటీష్ కాలం నాటి దేశద్రోహ చట్టాన్ని నిలిపివేస్తూ ఇచ్చిన తీర్పులో భాగస్వామిగా ఉన్న ఆయన ఈ చట్టం కింద కొత్తగా ఎఫ్ఐఆర్లు నమోదు చేయవద్దని తీర్పులో ఆదేశించారు. వాక్స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు. బిహార్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)లో భాగంగా ఈసీ తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను వెల్లడించాలని ఆదేశించిందిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. సుప్రీంకోర్టుతో పాటు అన్ని కోర్టుల బార్ అసోసియేషన్లలో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ఆయన ఆదేశించారు.

'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకాన్ని ఆయన సమర్థిస్తూ, అది రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని తీర్పును ఇచ్చారు. ప్రస్తుతం శాశ్వత సర్వీసుల్లో మహిళా అధికారులను నియమించే పిటిషన్పైనా వాదనలను ఆయన వింటున్నారు.అలాగే 1976 అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ మైనారటీ హోదాను పునఃసమీక్షించేందుకు మార్గాన్ని సుగమం చేస్తూ తీర్పు ఇచ్చిన ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. పెగాసస్పై విచారణ జరిపిన కేసులోనూ సూర్యకాంత్ భాగస్వామిగా ఉన్నారు. రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లుల ఆమోదంపై దాఖలైన పిటిషన్ల విచారణ ధర్మాసనంలో ఆయన ఉన్నారు. 2022లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో జరిగిన భద్రతా లోపంపై దర్యాప్తు చేసేందుకు నియమించిన కమిటీలో జస్టిస్ సూర్యకాంత్ కూడా ఉన్నారు.

# కూంబింగ్‌లు ఆపేయండి

● ఫిబ్రవరి వరకు సమయమిస్తే జనజీవన స్రవంతిలో కలుస్తాం
● ఆయుధాలు వదిలేసి సాధారణ జీవితం గడుపుతాం
● స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట మావోయిస్టుల లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. "దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాం"అని లేఖలో పేర్కొన్నారు.

# భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఆప్షన్ కాదు

● ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశం ఐబిఎస్ఏది ● ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగుదాం ● ఐబిఎస్ఏ నేతల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ ● దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశం పలు అంశాలపై చర్చ ● స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందు కు పరస్పర అంగీకారం



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఒక ఎంపిక కాదని అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జోహన్నెస్బర్గ్లో జరిగిన భారత్–బ్రెజిల్–దక్షిణాఫ్రికా– ఐబిఎస్ ఏ నేతల శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం విచ్ఛిన్నమై విభజనలతో కనిపిస్తున్న ఈ సమయంలో ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని ఐబిఎస్ ఏఅందించగలదని మోదీ చెప్పారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా–డ–సిల్వాలకు ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు. భారత్–బ్రెజిల్–దక్షిణాఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి ఎన్ ఎస్ ఏ –స్థాయి సమావేశాన్ని సంస్థాగతీకరించాలని మోదీ ప్రతిపాదించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలని, ఈ అంశంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదని చెప్పారు. మానవ కేంద్రీకృత అభివృద్ధిలో సాంకేతికతకు కీలక పాత్ర ఉందని ప్రధాని అన్నారు. మూడు దేశాల మధ్య యూపీఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను పంచుకోవడానికి వీలుగా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ను ఏర్పాటు చేయాలని ప్రధాని ప్రతిపాదించారు.ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ ఒప్పందానికి ముందుకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

ఇలాంటి కీలకమైన సాంకేతికతను ఆర్థికంగా కాకుండా మానవ కేంద్రీకృతంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. జీ20 శిఖరాగ్ర సమావేశంలో మూడో సెషన్లో మాట్లాడిన మోదీ, ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ అప్లికేషన్లు జాతీయంగా కంటే అంతర్జాతీయంగా ఉండాలని సూచించారు. "ప్రపంచ శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించుకోవాలి. అయితే దీని దుర్వినియోగాన్ని నిరోధించాలని మనమందరం ఒప్పందం చేసుకోవాలి. డీప్ఫేక్లు, నేరాలుకు ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాల్లో ఏఐ వాడకంపై కఠినమైన పరిమితులు విధించాలి. ఇందుకోసం ప్రభావవంతమైన మానవ పర్యవేక్షణ, పారదర్శకతతో భద్రతా చర్యలు చేపట్టాలి. కొన్ని ప్రధాన సూత్రాల ఆధారంగా ఏఐపై ప్రపంచ ఒప్పందం సృష్టించాలి. ఏఐ మానవ సామర్థ్యాలను పెంచాలి. కానీ నిర్ణయం తీసుకునే అంతిమ బాధ్యత ఎల్లప్పుడూ



మానవులతోనే ఉంటుంది." అని మోదీ అన్నారు.

**దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ :** అంతకుముందు జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, ఏఐ వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరు దేశాధినేతలు చర్చించారు. మోదీ–రామఫోసా మధ్య ఫలప్రదమైన సమావేశం జరిగిందని భారత్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. నూతన సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు పెంచేందుకు ఇరు దేశాధినేతల మధ్య చర్చ జరిగినట్లు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో భారత్ కంపెనీల కార్యకలాపాలు పెరుగుతుండటాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారని చెప్పారు. స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఇరు దేశాధినేతలు ఓ అంగీకారానికి వచ్చారని స్పష్టం చేశారు.ఈ ఏడాది జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అటు రామఫోసాతో అద్భుతమైన సమావేశం జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# కర్ణాటకలో సీఎం మారనున్నారా..?

## నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వందేనన్న సిద్దరామయ్య



బెంగళూరు : కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొత్త చర్చకు తెరతీసేలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తే.. ఐదేళ్లు సీఎంగా కొనసాగుతానని అన్నారు. సీఎం మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉందని వెల్లడించారు. దానిని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంగీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని గతంలో వ్యాఖ్యానించిన సిద్ధరామయ్య.. ఇప్పుడు అందుకు భిన్నమైన స్వరం వినిపించడం గమనార్హం.2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. అందుకు తగ్గట్టే సిద్ధూ , డీకేతో పాటు వారి శిబిరాలకు చెందిన నేతలంతా దిల్లీకి రాకపోకలు సాగించడంతో ఆ ప్రచారం తీవ్రమైంది. ఇదిలా ఉంటే.. మొన్నటి వరకు ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్లకే పరిమితమైన రాజకీయం..ఇప్పుడు మరో దారి పట్టింది.

**సిద్ధు దూకుడు.. శివుడికి సవాలు**

బెంగళూరులోని మల్లికార్జున ఖర్గే నివాసానికి ముఖ్యమంత్రి పదవికి ప్రధాన పోటీదారులంతా తరలివెళ్లడం గమనార్హం. ఇక, డీకే శివకుమార్ పట్ల అధిష్ఠానం కూడా అంత సానుకూలంగా లేదని తెలుస్తోంది. ఆయన తన నాయకత్వ లక్షణాలతో పార్టీని నడిపించినా ఆయనకు మద్దతుగా ఉండే నేతల సంఖ్య పరిమితమేనని భావిస్తోంది. తనకు కాదంటే అహింద వర్గానికి చెందినవారికి అవకాశం ఇవ్వాలని మొదటి నుంచి సిద్ధూ ప్రయత్నిస్తున్నారు. ఈ సందిగ్ధత పరిస్థితులను చక్కబెట్టేందుకు రాహుల్గాంధీ జోక్యం చేసుకుంటారని తెలుస్తోంది.

# పార్టీల విరాళాలకు లెక్కా పత్రం ఉండదా?

● రాజకీయ పార్టీలకు 'క్యాష్ డొనేషన్స్'పై పిటిషన్ ● కేంద్రం, ఈసీకి నోటీసు జారీ చేసిన సుప్రీంకోర్టు
● కాంగ్రెస్, బీజేపీలకు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు సోమవారం కేంద్రం, ఎలక్షన్ కమిషన్ సహా పలు రాజకీయ పార్టీలకు నోటీసులు జారీ చేసింది. రాజకీయ పార్టీలు రూ.2వేల కంటే తక్కువ మొత్తంలోని నగదు విరాళాలను లెక్కాపత్రం లేకుండా స్వీకరించడానికి అనుమతించే ఐటీ చట్టంలోని నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్పై ప్రతిస్పందించాలని కోరింది.రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాల విషయంలో పారదర్శకత లేకపోతే, అది ఎన్నికల ప్రక్రియ స్వేచ్చను దెబ్బతీస్తుందని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు అయ్యింది. విరాళాలు ఇచ్చే దాతలు, వారి ఉద్దేశాలు ఓటర్లకు తెలియాలని, ఇలా జరగకపోతే వ్యక్తులు ఓటు వేసే విషయంలో హేతుబద్ధమైన, తెలివైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆ పిటిషన్లో పేర్కొన్నారు. అంతేకాదు రాజకీయ పార్టీని నమోదు చేయడానికి, ఎన్నికల చిహ్నాన్ని కేటాయించడానికి ఏ రాజకీయ పార్టీ– నగదు రూపంలో విరాళాలు స్వీకరించకుండా షరతులు విధించాలని, ఇందుకోసం ఎలక్షన్ కమిషన్కు కూడా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్లో కోరారు. దీనితో నాలుగు వారాల తర్వాత దీనిని విచారణ చేస్తామని జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అంతేకాదు దీనిపై ప్రతిస్పందించాలని కోరుతూ ఎన్నికల సంఘం, కేంద్రం, బీజేపీ, కాంగ్రెస్ లాంటి అనేక పార్టీలకు నోటీసులు జారీ చేసింది.ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 13ఏ లోని క్లాజ్(డీ) రాజ్యాంగ విరుద్ధమని, దానిని కొట్టివేయాలని పిటిషనర్ కోరారు. అంతేకాదు సుప్రీంకోర్టు 2024లో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును కూడా ప్రస్తావించారు.రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించేటప్పుడు, డొనేషన్స్ ఇచ్చే వారి పేర్లు, ఇతర వివరాలను కచ్చితంగా బహిర్గతం చేయాలి. అంతేకాదు విరాళాల సేకరణ విషయంలో పారదర్శకత కోసం, నగదు రూపంలో డొనేషన్స్ తీసుకోకుండా పార్టీలను ఆదేశించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది జయేశ్ కె. ఉన్నికృష్ణన్ పేర్కొన్నారు.'ఐటీ చట్టంలోని సెక్షన్ 13 ఏ ప్రకారం, రాజకీయ పార్టీలకు– సెక్యూరిటీలపై వచ్చే వడ్డీ, ఇంటి ఆస్తిపై, ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయం, స్వచ్ఛంద విరాళాల ద్వారా వచ్చే ఆదాయాలకు ఇన్కమ్ ట్యాక్స్ లెక్కల నుంచి మినహాయింపు ఉంటుంది. దీని వల్ల పారదర్శకత లేకుండా పోతుందని' పిటిషనర్ పేర్కొన్నారు. అందుకే రాజకీయ పార్టీల ఖాతాలను స్వతంత్ర ఆడిటర్ల చేత ఆడిట్ చేయించేలా పోల్ ప్యానల్ను ఆదేశించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. అంతేకాదు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 142, 143 కింద గత ఐదేళ్లుగా రాజకీయ పార్టీలు దాఖలు చేసిన ఐటీ రిటర్నులు, ఆడిట్



నివేదికలను పరిశీలించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)ని ఆదేశించాలని అన్నారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 29సీ ప్రకారం, ఐటీ చట్టం సెక్షన్ 13ఏ నిబంధనలు పాటించడంలో విఫలమైన రాజకీయ పార్టీలపై పన్ను, జరిమానా విధించడం సహా ప్రాసిక్యూషన్ ప్రారంభించేలా సీబీడీటీని ఆదేశించాలని కోరారు.

భారతదేశంలో నేడు డిజిటల్ చెల్లింపులు అసాధారణ రీతిలో పెరిగాయి. ముఖ్యంగా యూపీఐ చెల్లింపులు భారీ స్థాయిలో జరుగుతున్నాయి. అందువల్ల ఐటీ చట్టం, 1961లోని సెక్షన్ 13ఏ(డీ) కింద నగదు రూపంలో వచ్చిన ఆదాయాన్ని మినహాయించడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించలేము అని పిటిషనర్ పేర్కొన్నారు.

## భారత నౌకాదళం అమ్ములపొదిలో 'సైలెంట్ హంటర్' అస్త్రం ?

● నౌకాదళంలో చేరిన ఏఎస్‌డబ్ల్యూఎస్ వాటర్ క్రాఫ్ట్ 'ఐఎన్ఎస్ మాహె' ● 80 శాతం స్వదేశీ సాంకేతికతతో తయారీ




న్యూఢిల్లీ : భారత నౌకాదళం అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. తొలి యాంటీ సబ్మెరైన్ వార్ఫేర్ షాలో ఏఎస్డబ్ల్యూఎస్ వాటర్ క్రాఫ్ట్ 'ఐఎన్ఎస్ మాహె' నౌకాదళంలో చేరింది. ముంబయిలోని నేవల్ డాక్యార్డ్లో జరిగిన కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది 'ఐఎన్ఎస్ మాహె'ను నేవీకి అప్పగించారు. కొచ్చిన్ షిప్యార్డులో నిర్మించిన ఐఎన్ఎస్ మాహెలో 80 శాతం స్వదేశీ సాంకేతికతను వినియోగించారు. సైలెంట్ హంటర్గా పిలిచే ఈ నౌక పశ్చిమ సీబోర్డు ఆధీనంలో కార్యకలాపాలు సాగించనుంది."మలబార్ తీరంలోని చారిత్రక పట్టణం మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని పైభాగంలో ఉరుమి అనే ఆయుధాన్ని ఏర్పాటు చేశారు.ఇది కలరిపయట్టులో ఉపయోగించే పొడవైన, సన్నని కత్తి. చురుకుదనం, కచ్చితత్వం, యుద్ధ సమర్థతను ఇది సూచిస్తుంది. ఈ నౌక రాకతో సముద్ర తీరాలపై భారత ఆధిపత్యం మరింత పటిష్ఠం కానుంది. జలాంతర్గాములను వేటాడేందుకు, తీర ప్రాంతంలో గస్తీ నిర్వహించేలా ఐఎన్ఎస్ మాహెను అధునాతన సామర్థ్యాలతో నిర్మించారు. సముద్ర గర్భంలో నిఘాతో పాటు రెస్క్యూ మిషన్లలోనూ ఈ జలాంతర్గామి పాల్గొనుంది."

**జనరల్ ఉపేంద్ర ద్వివేది, సైనిక దళాల అధిపతి**

శత్రు జలాంతర్గాములు దీని రాకను గుర్తించలేవు! ధ్వని తక్కువగా ఉండే ఈ వాటర్క్రాఫ్ట్ నీటిలో చాలా నిశ్శబ్దంగా కదులుతుంది. శత్రు జలాంతర్గాములు దీని రాకను గుర్తించలేవు. అందుకే దీన్ని సైలెంట్ హంటర్గా పిలుస్తారు. ఇందులోని సోనార్ సిస్టమ్ అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. శత్రు జలాంతర్గాములు, మైన్స్, సముద్రంలో ఇతర ముప్పులను కనిపెట్టేందుకు

ఈ వ్యవస్థ నౌకకు అత్యంత కీలకం. డీఆర్డీఓ అభివృద్ధి చేసిన అభయ్ హల్–మౌంటెడ్ సోనార్ వ్యవస్థను ఇందులో ఉపయోగించారు. తద్వారా నౌక చుట్టూ ఉన్న ప్రాంతాలను నిరంతరం గమనించే అవకాశం ఉంటుంది. జలాంతర్గాముల శబ్దాలు, వాటి కదలికలను ఇది వేగంగా గుర్తిస్తుంది. ఇందులోని 'లో ఫ్రీక్వెన్సీ వేరియబుల్ డెప్త్ సోనార్' వ్యవస్థ సాయంతో సముద్రంలో చాలా లోపలి వరకు నిఘా పెట్టే అవకాశం ఉంది. ఈ నౌక నుంచి ఓ కేబుల్ విడిపోయి సముద్ర గర్భంలో శత్రు ముప్పును పసిగడుతూ ఉంటుంది.

**రెస్క్యూ ఆపరేషన్లలోనూ కీలకం!**

ఐఎన్ఎస్ మాహెలో ఐఆర్ఎల్ యాంటీ–సబ్మెరైన్ రాకెట్ లాంఛర్, 30ఎంఎం నావెల్ సర్ఫేస్ గన్, అడ్వాన్స్ ట్రిపుల్ లైట్వెయిట్ టార్పెడో లాంఛర్, యాంటీ–సబ్మెరైన్ మైన్స్, 12.7ఎంఎం రిమోట్ కంట్రోల్ గన్ వంటి ఆయుధ వ్యవస్థలు ఉన్నాయి. తక్కువ లోతు ఉండే ప్రాంతాల్లో ఇది చాలా సమర్థంగా పనిచేస్తుంది. ఈ యుద్ధ నౌక పొడవు 78 మీటర్లు కాగా, సముద్ర జలాల్లో వేగంగా, స్థిరంగా కదలగలదు. ఈ నౌక గంటకు 25 నాటికల్ల మైళ్ల వేగంతో వెళ్లగలదు. ఫలితంగా వేగంగా చేపట్టే రెస్క్యూ ఆపరేషన్లలో ఇది కీలకంగా పనిచేస్తుంది. ఈ నౌకలో మొత్తం 57 మంది సిబ్బంది పని చేస్తారు.

# కాలుష్యంపై ఢిల్లీలో నిరసనలు

● నిరసనల్లో కనిపించిన హిడ్మా పోస్టర్లు ● కేసు నమోదు చేసిన పోలీసులు




న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా జరిపిన నిరసనలు వివాదాస్పదమయ్యాయి. ఇండియా గేటు వద్ద ఆదివారం జరిగిన ఈ నిరసనల్లో ఆందోళనకారులు ఇటీవలే ఆంధ్రప్రదేశ్లో భద్రతా బలగాలు చేతిలో హతమైన మావోయిస్టు అగ్రనేత మాద్వి హిడ్మా పోస్టర్లను ప్రదర్శించారు. దీంతో ఆ నిరసనలు కాస్త వివాదానికి దారితీశాయి. ఈ ఘటనపై దిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

**పోలీసులపై పెప్పర్ స్ప్రే ప్రయోగం– 15 మంది అరెస్ట్ :** దిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా ప్రజలు నానావస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదివారం పలువురు ఇండియా గేటు వద్ద నిరసనలకు దిగారు. ఈ నిరసనల్లో ఇటీవల భద్రతా బలగాల ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా హిడ్మా పోస్టర్లను ప్రదర్శించడం విదాస్పదమైంది. ఈ నేపథ్యంలో అక్కడికి పోలీసులు చేరుకున్నారు. నిరసనకారులను అక్కడ నుంచి చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో నిరసనకారులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులపై నిరసనకారులు పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. దీంతో తమపై దాడికి యత్నించిన నిరసకారులపై పోలీసులు కేసు నమోదు చేసి, 15 మందిని అరెస్టు చేశారు.

**'పోలీసులపై పెప్పర్ స్ప్రే ప్రయోగం ఇదే మొదటిసారి' :** పోలీసులపై పెప్పర్ స్ప్రే ప్రయోగించినందుకు, విధులకు ఆటంకం కలిగించినందుకు, రోడ్డును నిర్బంధించేందుకు ప్రయత్నించినందుకుగానూ 15 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేశామని అని న్యూదిల్లీ డీసీపీ దేవేశ్ కుమార్ తెలిపారు. వారిపై సంబంధిత సెక్షన్లు కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామి వెల్లడించారు. ఇలాంటి ఆందోళనల్లో నిరసనకారులు పెప్పర్ స్ప్రే ప్రయోగించడం ఇదే తొలిశారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు."కొంతమంది నిరసనకారులు ఇండియా గేట్ వద్ద గుమిగూడారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటడానికి ప్రయత్నించారు. బారికేడ్లను బద్దలు కొట్టి రోడ్డుపైకి వచ్చి బైఠాయించారు. దీంతో చాలా అంబులెన్సు, వైద్య సిబ్బంది ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో నిరసనకారులను నచ్చజెప్పేందుకు ప్రయత్నించాం. ట్రాఫిక్కు అంతరాయం కలగించొద్దని విజ్ఞప్తి చేశాం. అక్కడ నుంచి వారిని చెదరగొట్టే సమయంలో పోలీసులతో నిరసనకారులు గొడవపడ్డారు. పోలీసులపై పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఈఘటనలో చాలా మంది పోలీసులు గాయపడ్డారు. మొదటిసారిగా పోలీసు సిబ్బందిపై పెప్పర్ స్ప్రే వాడకాన్ని మేము ఎదుర్కొన్నాం. మా అధికారులలో కొంతమంది కళ్లపై పెప్పర్ స్ప్రే పడింది. ప్రస్తుతం వారు ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు." అని దిల్లీ డీసీపీ దేవేశ్ కుమార్ స్పష్టం చేశారు.

**పోలీసుల చర్యను సమర్థించిన మంత్రి :** కాగా, నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేయడంపై దిల్లీ మంత్రి కపిల్ మిశ్రా స్పందించారు. పోలీసుల చర్యను ప్రశంసించారు. ఈ చర్య నక్సలిజం భావజాలానికి తగిన ప్రతిస్పందనగా అభివర్ణించారు. "ఆదివారం దిల్లీలో జరిగిన నిరసనలను చూడండి. కాలుష్యం ముసుగులో చేతిలో పోస్టర్లు, వారి పెదవులపై రెడ్ సెల్యూట్ నినాదాలు. సామాజిక కార్యకర్తలుగా నటిస్తున్న జిహాదీలు, మావోయిస్టుల కొత్త ముఖం వారు" అని కపిల్ మిశ్రా ఎక్స్లో పోస్ట్ చేశారు.

**దిల్లీలో తీవ్ర కాలుష్యం– తీవ్ర ఆందోళనలో ప్రజలు :** కాగా, దిల్లీలో వాయు కాలుష్యం అంతకంతకు పెరిగిపోతోంది. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) ప్రమాదకర స్థాయిల్లో క్షీణిస్తోంది. ఈ క్రమంలో దేశ రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గుండె, ఆస్తమా, ఊపిరితిత్తుల సంబంధింత రోగులు, చిన్నారులు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నవంబర్ 9న కూడా దిల్లీలో వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం సరైన విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు ఇండియా గేట్ వద్ద నిరసనలు తెలిపారు. మళ్లీ నవంబరు 23న (ఆదివారం) జరిపిన నిరసన కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. అందుకు పోలీసులపై నిరసకారులు పెప్పర్ స్ప్రే ప్రయోగించడం ఒక కారణం కాగా, మరొకటి ఇటీవల హతమైన మావోయిస్ట్ అగ్రనేత మాద్వి హిడ్మా పోస్టర్ ను ప్రయోగించడం.సోమవారం ఉదయం 7 గంటలకు దిల్లీలో సగటు గాలి నాణ్యత సూచీ 396 వద్ద ఉంది. దీంతో చాలా పేలవమైన కేటగిరీలోకి గాలి నాణ్యత సూచీ వచ్చిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. అలాగే ఘాజీపూర్ ప్రాంతంలో ఏక్యూఐ 441, ఆనంద్ విహార్ ఏక్యూఐ 440 నమోదైంది. సోమవారం ఉదయం ఇండియా గేట్ ప్రాంతంలో విషపూరిత పొగమంచు పొర కప్పేసింది.

## ఇజ్రాయెల్ దాడిలో హెజ్బొల్లా చీఫ్ ఆఫ్ స్టాఫ్ మృతి

### 44 రోజుల్లో 500 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘన



గాజా : గాజా కాల్పుల విమరణ ఒప్పందాన్ని పలుమార్లు ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. 44 రోజుల్లో దాదాపు 500 సార్లు ఉల్లంఘించిందని గాజా పేర్కొంది. ఈ దాడుల్లో 342 పౌరులు మృతి చెందారని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. ఇదిలా ఉండగా లెబనాన్పై జరిపిన దాడుల్లో హెజ్బొల్లా చీఫ్ ఆఫ్ స్టాఫ్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది.'కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఆక్రమణ దళాలు క్రమబద్ధంగా ఉల్లంఘిస్తున్నాయి. ఇది అంతర్జాతీయ మానవతా చట్టానికి స్పష్టమైన విరుద్ధం. దీనిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఉల్లంఘనలు శనివారం ఒక్కరోజే 27 జరిగాయి. వాటిలో 24 మంది మృతి చెందగా, 87 మంది గాయపడ్డారు. ఇక కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం అవసరమైన సహాయం, మందులు గాజాకు నిర్బంధం లేకుండా చేరాల్సి ఉంది. అయితే ఇజ్రాయెల్ ఈ సరఫరాలపై ఇప్పటికీ కఠిన ఆంక్షలు కొనసాగిస్తోంది' అని గాజా మీడియా పేర్కొంది.ఇక శనివారం గాజా అంతటా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేపట్టింది. ఇవి తాజాగా కాల్పుల విరమణ ఉల్లంఘనలో భాగమే. ఈ దాడుల్లో 24 మంది మరణించారు. అందులో పిల్లల కూడా ఉన్నారు. అయితే ఇజ్రాయెల్పై హమాస్ దాడి జరిపినట్లు ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. ప్రతిగా ఐదుగురు హమాస్ సీనియర్ నాయకులను హతమార్చినట్లు తెలిపింది. హమాస్ మాత్రం దీనిని తిరస్కరించింది. సీనియర్ నాయకుడు మృతిచెందినట్లు స్పష్టమైన ఆధారాలు చూపాలని కోరింది.హెజ్బొల్లా లక్ష్యంగా లెబనాన్పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఆదివారం బీరుట్పై జరిగిన దాడిలో హెజ్బొల్లా చీఫ్ స్టాఫ్ హేతం అలీ తబతాబాయిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. హారెట్ హ్రీక్లోని తొమ్మిది అంతస్తుల భవనంపై జరిగి ఈ దాడిలో ఐదుగురు మరణించగా, 25 మంది గాయపడ్డారు. లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.2023 అక్టోబర్లో ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరిగిన దాడులు, ప్రతిదాడుల్లో కనీసం 68.527 మంది మరణించారు. మరో 1,70,395 మంది గాయపడ్డారు. ఓ ప్రముఖ వార్తా సంస్థ ప్రకారం, 2023 అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడుల వల్ల ఇజ్రాయెల్లో మొత్తం 1,139 మంది మరణించారు. కాగా హమాస్ 250 కంటే ఎక్కువ మందిని బందీలుగా తీసుకెళ్లింది.

వారిలో కొంతమందిని హమాస్ విడుదల చేయగా, కొంతమందిని ఇజ్రాయెల్ దళాలు రక్షించాయి. మరికొంత మంది మరణించగా, ప్రస్తుతం హమాస్ వద్ద 48 మంది బందీలు ఉన్నారు. ఈ క్రమంలో అమెరికా మధ్యవర్తిత్వంతో గాజా కాల్పుల విరమణ కుదిరింది. అందులో భాగంగా బందీల హమాస్ తిరిగి అప్పగించనుంది. హమాస్ ఇంకా 13 మృతదేహాలను అప్పగించాల్సి ఉంది.



"జల్, జంగల్, జమీన్ ఇవి మన హక్కులు."
- కొమరం భీమ్



"జ్ఞానం దాని వెన్నెముకగా మారినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది."
- సురవరం ప్రతాప్ రెడ్డి



"స్వేచ్ఛ నా ప్రాణాన్ని కోరితే, నేను దానిని గర్వంగా ఇస్తాను."
-కన్నెగంటి హనుమంతు

# ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్



● తెలంగాణ నోయిడాగా తీర్చిదిద్దుతా ● 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ ● సీఎం రేవంత్ రెడ్డి

త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని మరో 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అక్కడి 'అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్'ను పరిశీలించారు. మధ్యాహ్న భోజన కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం (బ్రేక్ఫాస్ట్) అందిస్తున్నామని వెల్లడించారు. దీంతో ప్రభుత్వ బడుల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని ఆయన తెలిపారు. అనంతరం బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎడ్యుకేషన్ హబ్గా కొడంగల్ : జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొడంగల్‌లో రూ.5 వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తామని రేవంత్ రెడ్డి వివరించారు.

మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని పునరుద్ఘాటించారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశామన్నారు. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశామని చెప్పారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ నోయిడాగా కొడంగల్ : మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తామని వెల్లడించారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయన్న ఆయన నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారు . మూడేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేసి కొడంగల్ భూములు కృష్ణా జలాలతో తడుపుతాం.. లగచర్ల పారిశ్రామిక వాడను అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతాం . త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూత వినబోతున్నారు. కొడంగల్ ప్రజల డెబ్బై ఏళ్ల కల నెరవేరబోతుంది . మరో తొమ్మిది నెలల్లో రైల్వే లైన్ ఏర్పాటు పనులు మొదలు కాబోతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోబోతున్నాం. అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్ గా మారుస్తాం సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోండి. ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలు . అధికారులు ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలి . పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుంది. రాజకీయాలకు అతీతంగా కొడంగల్ ను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలి. అభివృద్ధికి మా ఆడబిడ్డలు అండగా ఉండాలని కోరుతున్నాను" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు:
రూ. 5.83 కోట్లతో నియోజకవర్గంలో 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం
రూ. 5.01 కోట్లతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణం
రూ. 3 కోట్లతో నియోజకవర్గంలో 10 జిపి భవనాల నిర్మాణం
రూ. 3.65 కోట్లతో బంజారా భవన్ కోసం అదనపు సౌకర్యాలు (కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా మరియు విద్యుదీకరణ)
రూ. 1 కోటితో కొడంగల్‌లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌కు శంకుస్థాపన
రూ. 1.30 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం.
రూ. 1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం
రూ. 4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం
రూ. 4.45 కోట్లతో సిసి రోడ్లు భూగర్భ డ్రైనేజీలు (యుజిడిలు) నిర్మాణం
రూ. 2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు గ్రంథాలయ భవనాల ప్రారంభం
రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ
రూ. 5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం
రూ. 4.50 కోట్లతో కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు

## ఆర్టీసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



అమరావతిః ఏపియస్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినందున ఆర్టీసిలో పనిచేస్తున్న సుమారు 8000 మంది ఔట్ సోర్సింగు ఉద్యోగలకు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోని, ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న స్కిల్డ్/సెమీస్కిల్డ్/అన్ స్కిల్డ్, డెటాఎంట్రీ ఇతర విభాగాల్లో ఉద్యోగులకు చెల్లించే జీతాలు మాదిరిగా ఆర్టీసిలో పనిచేస్తున్న అన్ని కేటగిరి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని, వారికి న్యాయం చేయాలని, అంతవరకు ఈ ఉద్యోగులందరికీ చెల్లించే జీతాలు కాంట్రాక్టర్లు ద్వారా కాకుండా ఆర్టీసి మేనేజ్ మెంటే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన. కార్యదర్శి వెంకటసుబ్బయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్. నాగసుబ్బారెడ్డి మరియు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, జనరల్ సెక్రెటరీ జి.వి నరసయ్య. విజ్ఞప్తి చేసారు. సోమవారం విజయవాడ గొల్లపూడి వద్ద ఉన్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏపీ పిటిడి (ఆర్టీసీ) ఔట్ సోర్సింగు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం టి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిదులుగా పాల్గొన్న ఆర్టీసి ఇ.యు రాష్ట్రఅధ్యక్ష,ప్రధానకార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కార్మికులు ఈ కాంట్రాక్ట్ విధానం వలన తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారు, కావున ఈ కార్మికులకు ఆర్టీసీ మేనేజ్మెంట్, ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రభుత్వశాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఇస్తున్న జీతాలు ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు కార్మికులకు కూడా చెల్లించేలా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

# ఇకపై ఆధార్ కష్టాలకు చెక్...

### డిసెంబర్ 1 నుంచి సరికొత్త సేవలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశంలో ఆధార్ అనేది ప్రతీ ఒక్కరికీ చాలా ఇంపార్టెంట్. ఆధార్ కార్డు అనేది భారతదేశంలో అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డు. బ్యాంకు లావాదేవీల నుంచి ప్రభుత్వ పథకాల వరకు అన్నింటికీ ఇది కీలకం. అందుకే ఆధార్ వివరాలు ఖచ్చితంగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి. అయితే ఆధార్ అప్డేట్ చేసుకోవడం కోసం చాలా మంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్ సెంటర్ల దగ్గర చిన్న పిల్లలను ఎత్తుకుని పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం కోరింది.

డిసెంబర్ 1 నుంచి మండల కేంద్రాల్లో ఆధార్ సేవలు

తెలంగాణ రాష్ట్రంలో ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు...వారి ఇబ్బందులను అధిగమించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 1 నుంచి రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో ఉన్న పాత, కొత్త మండల కేంద్రాలన్నింటిలో ఆధార్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇకపై పాత, కొత్త మండల కేంద్రాల్లోనూ ఈ ఆధార్ నమోదు ప్రక్రియకు సంబంధించిన సెంటర్‌లు అందుబాటులోకి రానున్నాయి. డిసెంబర్ 1 నుంచి ఈ సేవలు ప్రజలకు అందబాటులోకి రానున్నాయి అని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆధార్ నమోదు, చిరునామా మార్పులు, ఇతర అప్‌డేట్‌ల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రజల ప్రయాణ ఖర్చులు, సమయం ఆదా అయ్యే అవకాశం ఉంది.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేస్తోంది

● బీసీ రిజర్వేషన్ల అంశమే నిదర్శనం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు ● కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని వ్యాఖ్య ● మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ ప్రజా ప్రతినిధులతో కేటీఆర్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహం పైన ఆ పార్టీని ఎండగడతామని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామన్నారు. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరు అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపైన, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందన్నారు. దీంతోపాటు బీసీలకు బడ్జెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. రాష్ట్రంలోని బీసీలు కేసీఆర్ వెంటే ఉన్నారని పార్టీ సీనియర్ నేత హరీష్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని హరీష్ రావు అన్నారు.

సోమవారం తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసం పైన ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు బండ ప్రకాష్, మధుసూదనా చారి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, కర్నే ప్రభాకర్ తదితరులు మాట్లాడారు.

## మానసిక ఒత్తిడిపై ప్రత్యేక సదస్సు

### ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మ కమలాకర్



రాజమహేంద్రవరం : మానసిక ఒత్తిడిలో 'మగతనం' ఇబ్బందులకు లోనవుతున్నారని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మ కమలాకర్ అన్నారు. రాజమండ్రిలోని డా. సాంబశివా రెడ్డి హాస్పిటల్ లో "మానసిక ఒత్తిడిలో 'మగతనం" అనే అంశంపై ప్రముఖ మానసిక నిపుణురాలు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మా కమలాకర్ ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సామాజికంగా 'మగాడైతే బలంగా ఉండాలి', 'భావోద్వేగాలు చూపకూడదు' అనే మాటలు ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. ఒత్తిడిని లోపలే దాచుకోవడం మగతనం కాదని చెప్పారు. సామాజికంగా, "మగవారు ఏడవకూడదు," "భయపడకూడదు," లేదా "బలహీనంగా కనిపించకూడదు" అనే కఠినమైన నిబంధనలు ఉన్నాయన్నారు. భర్త, తండ్రి, బాధ్యతలు వహించే వ్యక్తిగా సమాజం పెట్టే అంచనాలు ఒక పురుషుని మానసికంగా ఎంతగా అలసటకు గురిచేస్తాయో వివరించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం లాగే పరిరక్షించుకోవాలని తెలిపారు. 'నేను బలవంతుడిని' అన్న భావనకు బదులు 'నేను కూడా మనిషినే' అనే అవగాహన అవసరం" అని పేర్కొన్నారు.

## డిజిటల్ పుస్తకాలతో విద్యార్థులకు మేలు

### పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యారంగానికి నేడు శుభదినంగా, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ క్యూఆర్ కోడ్ పుస్తకాలను పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి పంపిణీ చేశారు. ఐఐఎఫ్‌సిఎల్ సంస్థ సహకారంతో రూ. 1 కోటి విలువైన సిఎస్సార్ నిధుల ద్వారా ఈ పుస్తకాలు అందుబాటులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. డిజిటల్ పాఠ్యాంశాల వినియోగం ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతికతను సులభంగా అవగాహన చేసుకునేలా ఈ క్యూఆర్ కోడ్ పుస్తకాలు సహాయపడతాయని ఎంపీ మల్లు రవి అన్నారు. ఇంటర్నెట్ ద్వారా వీడియోలు, ఉదాహరణలు, మోడల్ పేపర్లు వంటి అదనపు సమాచారాన్ని ఒకే క్యూఆర్ కోడ్ స్కాన్‌తో పొందే వీలుండడం విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో కీలకం కానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఎఫ్‌సిఎల్-సిఎండి జయశంకర్, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు రాజేశ్వర్ రెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జేసి అమరేందర్ పాల్గొన్నారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# వైసీపీ నేతల భాష, ప్రవర్తన అనాగరికం



● సభ్యసమాజం తలదించుకునేలా ఉంది
● గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బారత ప్రజాస్వామ్యంలో చట్టం ముందు అందరూ సమానమని, ప్రధాన మంత్రులు సహా అనేక ప్రముఖులు తమపై ఉన్న కేసుల్లో కోర్టులకు హాజరైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాత్రం చట్టాలకు అతీతుడిలా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లలో ఎ-1గా ఉన్న జగన్‌పై రూ.43 వేల కోట్ల అవినీతి నిర్ధారితమై ఆరు సంవత్సరాల తర్వాత కోర్టుకు హాజరవుతున్నప్పటికీ, ఆయన ప్రవర్తన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. బెగంపేట నుంచి నాంపల్లి కోర్టు వరకు భారీ ర్యాలీలు, ఫ్లెక్సీలు, స్లోగన్లతో కోర్టుకు వెళ్లడం న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నమని వ్యాఖ్యానించారు..గత ఆరు సంవత్సరాలుగా విచారణను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసిన జగన్, కోర్టు హాజరు ఆదేశాలు ఇచ్చినప్పుడు కూడా సాకులు చెప్పిన విషయాలను గుర్తుచేస్తూ "విజయవాడ నుంచి రావడం ఖర్చు అవుతుందని చెప్పిన వ్యక్తి ఇప్పుడు బెంగుళూరు నుంచి చార్టెడ్ విమానాల్లో ఎలా వస్తున్నారు?" అని ప్రశ్నించారు.అక్రమ ఆస్తులు, క్విడ్ ప్రో కో లావాదేవీలతో ఏర్పడిన భారీ సామ్రాజ్యంలోటస్ పాండ్, ఎలహంకా ప్యాలెస్, సాక్షి మీడియా సంస్థలు, భారతి సిమెంట్ మొదలైనవిఅన్నీ అవినీతి ఫలితాలని ఆరోపించారు. 2019-24లో జగన్ పాలనలో ?3 లక్షల కోట్ల అవినీతికి పాల్పడి, ఇప్పుడు కూడా బెదిరింపు ధోరణితోనే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎక్కడికి వెళ్లినా అనుచరులతో అల్లర్లు, శాంతి భద్రతలకు విఘాతం జరుగుతోందని ఆరోపించారు. "జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చి ప్రజలు పెద్ద తప్పు చేశామని భావిస్తున్నారు. ఇక ఆయన అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. 2029లో 11 సీట్లు కూడా రాలేదు. పులివెందులలో కూడా గెలవలేరనే స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానించారు.

# లొట్టపీసు కేసులో కేటీఆర్‌కు జైలు తప్పదా?



● పకడ్బందీగా కేసు.. అందుకే గవర్నర్ అనుమతులు! ● ఈ కారు రేసుతో జనం ఇబ్బందులు
● పీసీ యాక్టు సవరణలతో ఆలస్యం ● విచారణకు ఆదేశించడంతో గుట్టు రట్టు

'లొట్టపీసు కేసు..', 'లొట్టపీసు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి', 'ఫార్ములా ఈ%-%రేసు కేసుకు భయపడేది లేదు', 'జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమే' అంటూ మాజీ మునిసిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పలుమార్లు మీడియా ముందు శివాలెత్తారు. అదే లొట్టపీసు కేసు కేటీఆర్ మెడకు చుట్టుకుని ముప్పు తిప్పలు పెట్టే అవకాశాలు ఉన్నాయని, ఇక తప్పించుకోలేరని న్యాయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పచ్చజెండా ఊపడంతో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుసుకున్నట్టేనని అంటున్నారు. విచారణలో ఆలస్యమైనా అంతా చట్టబద్ధంగా జరుగుతోందని, తప్పించుకోవడం అసాధ్యమనే వాదనలు రాజకీయ వర్గాల్లో జరుగుతున్నాయి. గవర్నర్ అనుమతించడంతో చార్జ్‌షీట్ దాఖలు చేసి, విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేయడమే తరువాయి అంటున్నారు. మొన్నటి వరకు ఈ ఫార్ములా కేసు లొట్టపీసు కేసు%Â%రేవంత్ రెడ్డి లొట్టపీసు ముఖ్యమంత్రి, అర పైసా కూడా అవినీతికి పాల్పడలేదు, కేసులకు, జైలు జీవితానికి భయపడేది లేదని కేటీఆర్ మీడియాలో శివాలెత్తారు. లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని, హైదరాబాద్ కు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, క్విడ్ ప్రో కో లేనే లేదని కేటీఆర్ అదే పనిగా ప్రచారం చేసుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ పెంచాను, లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ గొప్పలు చెప్పారు. గవర్నర్ ప్రాసిక్యూషన్ కు అనుమతించడంతో బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడేమో రాజకీయ కక్ష సాధింపు చర్యలు అని గగ్గోలు పెడుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను కట్టడి చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని దుమ్మెత్తి పోస్తున్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది, ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నమంటూ ఆక్రోశిస్తున్నారు.

**విచారణకు ఆదేశించడంతో గుట్టు రట్టు**

2023 చివరలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ%-%కారు రేసు నిర్వహణ, నిధుల దుర్వినియోగం, విదేశాలకు మళ్లింపుపై విచారణకు ఆదేశించింది. ఈ కేసు ఇప్పుడు తుది ఘట్టానికి చేరుకుంది. ప్రాసిక్యూషన్ కోసం గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ పంపిన తరువాత 70 రోజులకు అనుమతి లభించింది. ఈ కేసులో ఏ2 గా ఉన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను విచారించేందుకు కేంద్ర ప్రభుత్వంలోని డీఓపీటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఇంకా అనుమతి రాలేదు. ప్రాసిక్యూషన్ కు గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో ఫార్ములా ఈ రేసు కేసులో తెలంగాణ అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) త్వరలో చార్జ్‌షీటు దాఖలు చేయనున్నదని సమాచారం. దీంతో కేటీఆర్ పై తదుపరి చర్యలు తీసుకునేందుకు ఏసీబీ కి మార్గం సుగమం అయ్యిందని అంటున్నారు. చార్జ్‌షీట్ దాఖలు చేసిన తరువాత రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కనున్నది. అప్పటి మునిసిపల్ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిశోర్ ఫిర్యాదు మేరకు తెలంగాణ ఏసీబీ డిసెంబర్ 2024 లో కేసు నమోదు చేసింది. ఎఫ్ఐఆర్ లో కేటీఆర్‌ను ఏ1 గా, అర్వింద్ కుమార్ ను ఏ 2, ఏ3 గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్.రెడ్డి పేర్లను నమోదు చేశారు. విచారణలో భాగంగా కేటీఆర్ ను రెండు సార్లు, అర్వింద్ కుమార్ ను మూడు సార్లు ఏసీబీ విచారించింది.

**ఈ కారు రేసుతో జనం ఇబ్బందులు**

తెలంగాణ సచివాలయం ముందు ఉన్న ఎన్టీఆర్ మార్గ్‌లో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల కారణంగా ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారి వాహనదారులు, ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. నగరం బయట నిర్వహించాల్సిన పోటీలు నగరం నడిబొడ్డున నిర్వహించడం ఏంటని పలువురు బహిరంగంగానే విమర్శించారు. రోజుల తరబడి ప్రజలు అవస్థలు పడ్డారు. సచివాలయం చుట్టూ ఐదారు కిలోమీటర్ల రేడియస్‌లో ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు గంటల తరబడి రోడ్లపై ఇక్కట్ల పాలయ్యారు. వాహనాలను నియంత్రించలేక ట్రాఫిక్ పోలీసులు అష్టకష్టాలు పడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసు నిర్వహణ కోసం యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలతో తెలంగాణ మునిసిపల్ వ్యవహారాల శాఖ 2022 అక్టోబర్ 22వ తేదీన ఒప్పందాలు చేసుకున్నాయి. కారు రేసు నిర్వహించేందుకు వీలుగా సచివాలయం ఎదుట ఎన్టీఆర్ మార్గ్‌లో ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయాలి. ఈ ట్రాక్ నిర్మాణం కోసం హెచ్ఎండీఏ రూ.12 కోట్లు 2023 ఫిబ్రవరి నెలలో ఖర్చు చేసింది. రేసు నిర్వహణకు అయ్యే వ్యయాన్ని ఏస్ నెక్ట్స్ జెన్ భరించింది. ఇందులో ప్రధాన నిధుల వ్యయంపై రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం లేకపోవడం, ఆర్థిక శాఖ అనుమతులు తీసుకోకపోవడం, సెక్రెటేరియట్ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, కేంద్ర ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా విదేశీ సంస్థలకు నిధులు చెల్లించడం, ఎన్నికల్ కోడ్ వంటి అంశాలు కీలకంగా మారాయి. అప్పటి మంత్రి కేటీఆర్‌తో చేసిన వాట్సప్ చాట్‌లను సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఏసీబీ అధికారులకు అందచేశారంటున్నారు. దీంతో కేటీఆర్ తప్పించుకోకుండా పీకల్లోతు కూరుకుపోయినట్లేనని చెబుతున్నారు.

**పీసీ యాక్టు సవరణలతో ఆలస్యం** : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ %-%1988కు 2018 సంవత్సరంలో అనేక సవరణలు చేసింది. ప్రజా ప్రతినిధులను ప్రాసిక్యూట్ చేసేందుకు రాష్ట్ర గవర్నర్ నుంచి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసింది. యునైటెడ్ నేషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థల నియమావళికి అనుగుణంగా అవినీతికి వ్యతిరేకంగా ఈ సవరణలు తీసుకువచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం అన్ని అనుమతులు తీసుకుని ముందుకు వెళ్ళక తప్పడం లేదు. కేటీఆర్ ను విచారించేందుకు తొలుత అనుమతులు తీసుకున్నారు. ఇప్పుడు చార్జ్‌షీట్ వేసేందుకు కూడా గవర్నర్ అనుమతించారు. గవర్నర్ అనుమతులు లేకుండా కేసులు పెడితే వెంటనే న్యాయస్థానాల నుంచి బెయిల్ లభిస్తుందని, కేసు నుంచి తప్పించుకునేందుకు వీలుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే వెల్లడించిన విషయం తెలిసిందే.

# ఏదీ ఊరికే రాదు

### సైబర్ నేరాలపై సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ గురించి పరిచయం అవసరంలేదు. తాను ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చేలా మెలగడం ఆయన నైజం. పోలీస్ అధికారిగా నేరగాళ్ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించారు. ఆర్టీసీ ఎండీగా, ఆర్టీసీలో వినూత్న విధానాలను అవలంబించి, తానేంటో నిరూపించుకున్నారు. ఇక బెట్టింగ్‌యాప్స్‌కు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన ప్రచారం ఉద్యమంలా సాగింది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల దాకా బెట్టింగ్ యాప్స్‌ను ప్రచారం చేసే వారి పాలిట సింహ స్వప్నమే అయ్యారు.

తాజాగా హైదరాబాద్ నగర కమిషనర్‌గా సైబర్ నేరాలపై దృష్టిపెట్టరు. డేటా సేఫ్టీ గురించి తనదైన రీతిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ లో చేసిన వరుస పోస్ట్‌లు పలువుర్ని ఆకట్టుకుంటున్నాయి. నెట్టింట వైరల్‌గా మారాయి. డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండటం ఒక ఆప్షన్ కాదు. మీ భద్రతకు తప్పనిసరి! మీ డేటా. మీ జీవితానికి సంబంధించిన అంశం. దాన్ని మీరు కాపాడుకోకపోతే మరెవ్వరూ కాపాడలేరని సజ్జనార్ హెచ్చరించారు.

## ఫేక్ విద్యా సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టురట్టు

● టెన్త్, ఇంటర్, డిగ్రీ నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ముఠా
● ఐదుగురు సభ్యులను అరెస్ట్ చేసిన నార్సింగి పోలీసులు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రంగారెడ్డి జిల్లాలోని నార్సింగిలో టెన్త్, ఇంటర్, డిగ్రీ ఫేక్ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ముఠాను రాజేంద్రనగర్ ఎస్ఓటి పట్టుకున్నారు. నార్సింగిలో ఓ స్థావరంపై దాడి చేసిన ఎస్ఓటీ.. ఫేక్ సర్టిఫికెట్లు విక్రయిస్తుండగా మిర్జా అక్తర్ అలీ బేగ్ అలియాస్ అస్లాం, మమ్మద్ అజాజ్ అమ్మద్, వెంకట్ సాయి, రోహిత్ కుమార్, ప్రవీణ్ అనే ఐదుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇక, నిందితుల దగ్గర నుంచి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ నకిలీ విద్యా సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, బెంగుళూరు సిటీ యూనివర్శిటీకి చెందిన ఫేక్ సర్టిఫికెట్లను కూడా రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు గుర్తించారు. ఇక, ఈ నకిలీ సర్టిఫికెట్లతో పాటు ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్స్, బోనాఫైడ్ సర్టిఫికెట్లను హస్తగతం చేసుకున్నారు. అంగట్లో సరుకుల ఫేక్ విద్యా సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఈ గ్యాంగ్.. కేవలం 50 వేలకు టెన్త్, 75 వేలకు ఇంటర్, 1. 20 లక్షలకే డిగ్రీ సర్టిఫికెట్లను అమ్మకానికి పెట్టారు. గత కొంత కాలంగా నకిలీ ధ్రువపత్రాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుంది ఈ ముఠా.. ఒరిజినల్ సర్టిఫికెట్లు మాదిరిగా ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాను నార్సింగి పోలీసులకు అప్పగించడంతో.. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## రాజకీయాలతో చండీఘఢ్

# సతమతం

**కేంద్రపాలిత ప్రాంతంగా, రెండు రాష్ట్రాల రాజధానిగా పయనం**
**చండీగఢ్ అధికారంపై కేంద్రం కన్నేసిందటూ ఆరోపణలు**
**శీతాకాల సమావేశాల్లో బిల్లు తీసుకురావాలని ప్రయత్నాలు ముమ్మరం**
**పంజాబ్ నుంచి తొలగించేందుకు మోదీ సర్కార్ ఈ స్కెచ్ వేసిందని విపక్షం ఆగ్రహం**

**భారతదేశంలో అత్యంత ప్రణాళికతో నిర్మించిన నగరం ఏదంటే..? మనం చెప్పుకోవాల్సినది చండీగఢ్. మరి ఇదే సమయంలో భారత దేశంలో అన్ ప్లాన్డ్ క్యాపిటల్ ఏదంటే కూడా చండీగఢే అనాలి. మన దేశంలో ప్రస్తుతం రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న ఏకైక నగరం ఇదే. (నిరుటి దాక తెలంగాణ, ఏపీలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని). కాగా, చండీగఢ్ ఎవరిది? అటు పంజాబ్ దా? ఇటు హరియాణాదా? అనే పంచాయితీ ఇంతవరకు తేలలేదు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న ఈ నగరం తమదంటే తమదని రెండు రాష్ట్రాలు గట్టిగా వాదిస్తున్నాయి. దీని పక్కనున్న పంచకుల హరియాణాలోది కాగా, మోహాలీ పంజాబ్ లో ఉంది. ఇక చండీగఢ్... దేశ రాజధాని ఢిల్లీకి 260 కిలోమీటర్ల దూరంలో ఉంది. పంజాబ్-హరియాణ ఉమ్మడి రాజధాని అయిన ఈ నగరంలో చట్టాలు చేసే అధికారాన్ని కేంద్రం నుంచి రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లు మంటలు పుట్టిస్తోంది. ఈ బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలని భావించారు. ఇది ఆమోదం పొందితే గనుక చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది. ఇందులోనూ పెద్ద దుమారం రేగుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్ ను తీసుకురావాలని కేంద్ర ప్రతిపాదించింది. ఈ నిర్ణయాన్ని పంజాబ్ లోని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్ ను తీసుకురావాలని కేంద్ర ప్రతిపాదించింది. ఈ నిర్ణయాన్ని పంజాబ్ లోని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశఆలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రాజ్యాంగ అధికరణం 131 సవరణ బిల్లును ప్రవేశ పెట్టాలని కేంద్రం భావించింది. అయితే ఈ బిల్లుపై పంజాబ్ లోని అధికార ఆప్ సహా కాంగ్రెస్ కు చెందిన అమరీందర్ సింగ్ రాజా వారింగ్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్ బీర్ సింగ్ బాదల్ వంటి నాయకులు కూడా కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకించారు. దీంతో ఈ బిల్లులపై అందరి నిర్ణయం తర్వాతే నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

### చండీగఢ్ చుట్టూ కొత్త రాజకీయాలు

పంజాబ్-హర్యానా రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని చండీగఢ్. అయితే చండీగఢ్ పాలనా బాధ్యతలను పంజాబ్ గవర్నర్ అడ్మినిస్ట్రేటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే చండీగఢ్ ప్రాంతాన్ని ఆర్టికల్ 240 కిందకు తీసుకురావాలని భావిస్తోంది కేంద్రప్రభుత్వం. అదే చేస్తే ఆ ప్రాంతంపై పంజాబ్ గవర్నర్ పాత్ర బలహీనపడుతుందని అక్కడి ప్రభుత్వం ఆలోచన. ఆ ప్రాంతంపై రాష్ట్రపతి నియంత్రణ పెరుగుతుందని అంచనా వేస్తున్నాయి రాజకీయ పార్టీలు.

### ప్రతిపక్షాల ఆగ్రహం

పంజాబ్, హర్యానా సంయుక్త రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చే రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిననాటి నుంచి సమాఖ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చిన బిజెపి ప్రభుత్వం వివిధ రూపాల్లో రాష్ట్రాల హక్కులను, అధికారాలను గుంజేసుకొని తన గుప్పిట్లో పెట్టుకుంటోంది. అదే క్రమంలో జమ్ముకాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా ముక్కలు చేసి..రాష్ట్ర హోదా హామీ నెరవేర్చకుండా మీనమేషాలంటూ దాటవేస్తోంది. అదే తరహా కుటిల వ్యూహాన్ని ఇప్పుడు ప్రశాంతంగా ఉన్న పంజాబ్‌లోనూ అమల్జేసేందుకు మోడీ సర్కార్ పూనుకుంటోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సర్వత్రా ఆగ్రహావేశాలు పెల్లుబికిన నేపథ్యంలో.. ఆ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోలేదని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం లేదని ఆదివారం కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రకటించింది. కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. త్వరలో జరగనున్న శీతాకాల సమావేశాల్లోనే ఈ అంశంపై బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు శనివారం ప్రకటించింది. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమణ్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి. ఈ అధికారణం పరిధిలోకి చండీ గఢ్‌ను తీసుకువచ్చే బిల్లు ఆమోదం పొందితే రాష్ట్రపతికి చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం ఉంటుంది. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని పంజాబ్ ముఖ్య మంత్రి, ఆప్ నాయకులు భగవంత్ మాన్ విమర్శించారు. చండీగఢ్ గతంలోనూ, ప్రస్తుతం, భవిష్యత్తులోనూ పంజాబ్‌తో విడదీయరాని భాగమేనని పేర్కొన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని విమర్శించారు. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని, దానిని లాక్కోవడా నికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ పేర్కొన్నారు. అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు. మొదట ప్రకటించడం, ఆ తరువాత ఆలోచిస్తున్నా మనడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్‌ఛార్జి (కమ్యూనికేషన్స్) జైరామ్ రమేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.




### పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో



పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించి ఎలాంటి బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశం కేంద్రానికి లేదని కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన కేంద్రప్రభుత్వ చట్టం రూపొందించే ప్రక్రియను సరళీకరించాలన్న ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని పేర్కొంది. 1966లో పంజాబ్ నుంచి హర్యానా విడిపోయిన తర్వాత చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించారు. పంజాబ్, హర్యానాకు అప్పటి నుంచి చండీగఢ్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతోంది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా పాలన నిర్వహిస్తున్నారు. చండీగఢ్ పంజాబ్‌దేనని పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. హర్యానాకు ప్రత్యేక రాజధాని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి.

హరియాణా మౌనం.. పంజాబ్ భగ్గు..

హరియాణలో బీజేపీనే అధికారంలో ఉంది. దీంతో చండీగఢ్ కు సంబంధించిన అంశంపై ఆ రాష్ట్రంలోని పార్టీలు మాట్లాడడం లేదు. కానీ, పంజాబ్ లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో రెండో పెద్ద పార్టీ. ప్రాంతీ పార్టీ అకాలీదళ్ కు సొంత బలం ఉంది. కానీ, బీజేపీకి ఉనికి లేదు. అందుకనే రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లులపై పంజాబ్ సీఎం మాన్, ఆప్ అధినేత కేజ్రీవాల్, అకాలీ దళ్ నిప్పులు చెరుగుతున్నాయి. చండీగఢ్ ను తమ నుంచి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారంటూ దుమ్మెత్తి పోస్తున్నాయి. ఎప్పటికీ చండీగఢ్ తమదే అని అంటున్నాయి.

### చండీగడ్ పాలన చరిత్ర

1966 నవంబర్ 1న పంజాబ్ పునర్వ్యవస్థీకరించారు. అప్పుడు చండీగఢ్‌ను స్వతంత్ర ప్రధాన కార్యదర్శి పరిపాలించారు. 1984 జూన్ 1న టెర్రరిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో చండీగడ్ పై పాలనా నియంత్రణను పంజాబ్ గవర్నర్‌కు బదిలీ చేసింది కేంద్రం. ప్రధాన కార్యదర్శి పాత్రను నిర్వాహక సలహాదారు పాత్రగా మార్చింది2016 ఆగస్టులో మాజీ ఐఎఎస్ అధికారి కెజే అల్ఫోన్స్‌ను నియమించడం ద్వారా స్వతంత్ర నిర్వాహకుడిని పునరుద్ధరించడానికి కేంద్రం ప్రయత్నించింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకాష్ సింగ్ బాదల్, కాంగ్రెస్, ఆప్ వంటి పార్టీల న తీవ్ర వ్యతిరేకత తర్వాత ఈ చర్యను వెనక్కి తీసుకున్నారు.

### కేంద్రం స్పందన

ఇదిలా ఉండగా, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించి ఎలాంటి బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశం కేంద్రానికి లేదని హోంమంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ చట్టం రూపొందించే ప్రక్రియను సరళీకరించాలన్న ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదన వల్ల చండీగఢ్ పాలన విధానం లేదా పంజాబ్ హరియాణా రాష్ట్రాలతో ఉన్న సాంప్రదాయ సంబంధాల్లో ఏ మార్పూ ఉండదని తెలిపింది. చండీగడ్ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత వారితో చర్చించిన తర్వాత మాత్రమే తగిని నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. ఈ విషయంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది.

**- బి.వి.రమణ**
**94407 40015**

### లాహోర్ ను కోల్పోయి.. కొత్త నగరాన్ని కట్టుకుని..



దేశ విభజన సమయంలో పంజాబ్ రెండు ముక్కలైంది. లాహోర్ వంటి చారిత్రక నగరంతో పాకిస్థాన్ లో ఒక పంజాబ్ ఏర్పడింది. భారత్ లో మిగిలిన పంజాబ్ కు రాజధాని లేదు. ఈ నేపథ్యంలోనే కొత్త రాజధాని నిర్మాణం చేపట్టారు. స్విట్జర్లాండ్-ఫ్రాన్స్ కు చెందిన వాస్తు శిల్పి లె కార్బుసియన్ సారథ్యంలో అలా చండీగఢ్ నిర్మాణమైంది. 1953లో పూర్తయింది. 1966 నవంబరు 1న పంజాబ్-హరియాణ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. మొదట్లో సీనియర్ అధి,కారి చండీగఢ్ పాలనను చూసినా 1984 తర్వాత పంజాబ్ గవర్నర్ కు బాధ్యతలు ఇచ్చారు. 2016లో దీనిని మార్చాలని చూసినా నిరస నలు రావడంతో కేంద్రం వెనక్కుతగ్గింది. -పంజాబీ ప్రాంతాలతో పంజాబ్‌ను, హిందీ మాట్లాడే ప్రాంతాలతో హరియాణా (అప్పటి వరకు కేంద్ర పాలితం)ను ఏర్పాటుచేసినా చండీగఢ్ ను కొత్తగా కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించారు. -1986లోనే చండీగఢ్ ను పంజాబ్ కు ఇచ్చేలా, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలను హరియాణాకు ఇచ్చేలా ప్రయత్నం జరిగినా ఒప్పందాలు అమలుకాలేదు. అలా.. ప్లాన్డ్ సిటీ.. అన్ ప్లాన్డ్ క్యాపిటల్ గా మిగిలిపోయింది

### ఏమిటీ ఆర్టికల్ 240?

భారత దేశంలో 29 రాష్ట్రాలు, చండీగఢ్ సహా ఏడు కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో అండమాన్-నికోబార్, దాద్రా-నగర్ హవేలీ, డయ్యూ-డామన్ దీవులు చట్ట సభలు లేని కేంద్రపాలిత ప్రాంతాలు. వీటికి సంబంధించి చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పించింది రాజ్యాంగంలోని ఆర్టికల్ 240. చట్ట సభలున్న కేంద్రం పాలిత ప్రాంతం అయినప్పటికీ వీటిలోకి చండీగఢ్ నూ తేవాలని కేంద్రం ఆలోచన చేసింది. రాజ్యాంగం ఆర్టికల్ 131ను సవరిస్తూ బిల్లు తేవాలని భావించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ పాలనా బాధ్యతలు పంజాబ్ గవర్నర్ నుంచి రాష్ట్రపతికి వెళ్తాయి. కాగా, చండీగఢ్ అధికారాలకు కత్తెర వేసేలా ఉన్న ఈ నిర్ణయంపై పంజాబ్ పార్టీలు నిప్పులు చెరగడంతో కేంద్రం వెనక్కుతగ్గింది.



### రాజ్యాంగ అధికరణం 131 సవరణ బిల్లు అంటే ఏంటి?




చండీగడ్ ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 ఆధికరణ పరిధిలోకి తీసుకురావాలనేది కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా ఉంది. దీని అర్థం ఏంటంటే చండీగడ్ ను ఇతర కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరిగా చేయడమే ఈ బిల్లు ఉద్దేశం. ఈ మేరకు నిబంధనలు రూపొందించే అధికారం రాష్ట్రపతికి ఉంది. ఆర్టికల్ 240 ప్రకారం రాష్ట్రపతికి కొన్ని కేంద్రపాలిత ప్రాంతాల్లో అబివృద్ధి, పరిపాలన కోసం నిబంధనలు రూపొందించే అధికారం దీని ద్వారా వస్తుంది. ఇటువంటి నిబంధనలు పార్లమెంట్ చట్టాల మాదిరిగానే ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తించే చట్టాలను రద్దు చేయవచ్చు లేదా సవరించవచ్చు. అయితే ఆర్టికల్ 239 %ూ% కింద కేంద్రపాలిత ప్రాంతాల కోసం శాసనసభలు ఏర్పాటు చేస్తే శాసనసభ ఫస్ట్ సమావేశాల నుంచి రాష్ట్రపతికి నిబంధనలు రూపొందించే అధికారం ఆగిపోతుంది. ఈ సవరణ అమల్లోకి వస్తే శాసనసభ లేని చండీగఢ్ గా మారనుంది. ఆర్టికల్ 240లో అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీప్, దాద్రా, నాగర్ హవేలి, డామన్, డయ్యూ, పుదుచ్చేరి ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలనకున్న ఈ బిల్లు ఆమోదం పొందితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 కింద ఇతర కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు చండీగడ్ కు కూడా నిబంధనలు రూపొందించేందుకు వీలు దక్కుతుంది. ఇది కేంద్రపాలిత ప్రాంతం అవుతుంది. ఇది లెఫ్టినెంట్ గవర్నర్ పాలన కిందకు వెళ్తుంది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పరిధిలోనే చండీగడ్ ఉంది.

# పట్టు కోల్పోయిన భారత్

## భారీ ఆధిక్యంలో సౌతాఫ్రికా - ముగిసిన మూడో రోజు ఆట



గువాహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్?రౌండ్? షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్?లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు.అంతకుముందు 9- 0 స్కోర్?తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7%ఇ4, 1ఇ%6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు.

**95-1 నుంచి 122-7కు :** భారత్ తొలి ఇన్నింగ్స్?లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్‌ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122- 7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహా (0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు.చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2x4, 1x6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హర్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు.

**ఫాలోఆన్‌ఆకు సౌతఆఫ్రికా నో :** తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది.

**కనీసం డ్రా కోసమైనాఆ:** ఈ మ్యాచ్?లో ఇంకా రెండు రోజుల ఆటే మిగిలి ఉంది. సౌతాఫ్రికా 314 పరుగుల లీడ్?లో

# టీమిండియాను వేధిస్తున్న గాయాలు

## సున్నితంగా మారుతున్న స్టార్ ఆటగాళ్లు



ఆట అన్నాక గాయాలు కావడం సహజం. క్రికెట్ కూడా అందుకు మినహాయింపు కాదు. అంతర్జాతీయ క్రికెట్లో గాయాల పాలు కాని ఆటగాళ్లు అరుదు. కానీ భారత జట్టు కు కొన్నేళ్ల నుంచి గాయాలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. స్టార్ ఆటగాళ్లు నెలల తరబడి ఆటకు దూరమయ్యే పరిస్థితి వస్తోంది. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుత క్రికెటర్లు మరీ సున్నితంగా తయారవుతున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టెస్టులు, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్. జట్టులో మూడు ఫార్మాట్లలో ఆడుతున్న అతి కొద్ది మంది ఆటగాళ్లలో అతనొకడు. తన వయసు 26 ఏళ్లే. ఇప్పటిదాకా అతడికి ఫిట్‌నెస్ సమస్యలేమీ లేవు. మైదానంలో పెద్ద గాయాలైన దాఖలాలేమీ లేవు. కానీ అతడికి ఇటీవల ఊహించని సమస్య తలెత్తింది. దక్షిణాఫ్రికాతో తొలి టెస్టు రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చి మూడు బంతులు ఆడాడో లేదో.. మెడ నొప్పి తలెత్తింది. ఫిజియో వచ్చాడు. చికిత్స అందించాడు. ఇక బ్యాటింగ్ కొనసాగిస్తాడులే అనుకుంటే.. నొప్పి తగ్గకపోవడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు. కొన్ని వికెట్లు పడ్డాక అయినా తిరిగొస్తాడనుకుంటే.. అలా ఏమీ జరగలేదు. తర్వాత అతను మైదానంలోకే రాలేదు. రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్ చేయలేదు. పంత్‌యే కెప్టెన్‌గా వ్యవహరించాడు. రెండో టెస్టు సమయానికి గిల్ కోలుకుంటాడనుకుంటే.. ఈ మ్యాచ్‌కే కాదు, దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కూ దూరమయ్యాడు. అతను తిరిగి ఫిట్‌నెస్ ఎప్పుడు సాధిస్తాడో స్పష్టత లేదు. మెడ నొప్పి రోజుల పాటు ఇబ్బంది పెడుతోంది.. రెండు మూడు వారాలకు కూడా కోలుకునే పరిస్థితి లేదు అంటే.. తన సమస్య తీవ్రమైనదే అని అర్థమవుతోంది. ఓ యువ క్రికెటర్‌కు ఇలాంటి ఇబ్బంది తలెత్తడం అరుదైన విషయం. గిల్ పరిస్థితి ఇలా ఉంటే.. వన్డేల్లో జట్టు వైస్ కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్ ది ఇంకో వింత కథ. అతను గత నెలలోనే ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ సందర్భంగా సిడ్నీలో ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. డైవ్ క్యాచ్ అందుకోబోయి కింద పడే క్రమంలో అతడి కడుపు లోపల గాయమైంది. ముందు తనది చిన్న గాయమే అనుకున్నారు. కానీ ఆసుపత్రిలో అడ్మిట్ అయి ఐసీయూలో చికిత్స అందుకోవాల్సినంత పెద్ద సమస్య అయింది. తన ప్రాణాలకే ముప్పు తెచ్చే గాయం అంటూ వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియా నుంచి కొన్ని రోజులకే ఇండియాకు వచ్చేసినప్పటికీ.. శ్రేయస్ గాయం పూర్తిగా నయం అయి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించడానికి మూడు నెలలకు పైగానే సమయం పడుతుందని సమాచారం. అతణ్ని మళ్లీ వచ్చే ఐపీఎల్‌లోనే చూస్తామని అంటున్నారు. శ్రేయస్ 2023లో వెన్ను గాయంతో ఇబ్బంది పడ్డాడు. దాదాపు ఏడాది పాటు ఆటకు దూరమయ్యాడు.

టీమ్‌ఇండియాలో గాయాలతో ఇబ్బంది పడ్డ క్రికెటర్ల జాబితా పెద్దదే. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చాలా ఏళ్లుగా ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నాడు. అతను కూడా 2022-23 మధ్య ఒక దశలో ఏడాదికి పైగానే ఆటకు దూరమయ్యాడు. బుమ్రా ఆటలోకి పునరాగమనం చేయడం.. మళ్లీ ఇబ్బంది పడడం.. మామూలైపోయింది. నిరుడు ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ చివర్లో గాయపడ్డ అతను.. మూణ్నాలుగు నెలలు ఆటకు దూరమై.. ఐపీఎల్ మధ్యలో పునరాగమనం చేశాడు. తన సమస్యను దృష్టిలో ఉంచుకుని ఇంగ్లాండ్‌లో మూడు టెస్టులే ఆడించారు. ఆస్ట్రేలియా పర్యటన నుంచి విశ్రాంతినిచ్చారు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లోనూ అతను ఆడబోవట్లేదు. ఇక మరో సీనియర్ పేసర్ మహ్మద్ షమి ఫిట్‌నెస్ సమస్యల వల్లే జట్టుకు దాదాపుగా దూరమయ్యాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత అతను ఏడాది పాటు మైదానానికి దూరంగా ఉన్నాడు. నిరుడు పునరాగమనం చేసినా.. ఫామ్‌తో తంటాలు పడుతున్నాడు. వయసు పెరిగింది, శరీరం కూడా అత్యుత్తమ స్థితిలో లేదనే కారణంతోనే షమిని సెలక్షన్‌కు పరిగణనలోకి తీసుకోవట్లేదని తెలుస్తోంది. ఇక టెస్టు వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ (%=అంష్టుఎష్ట్ర ్రాఖుత్%).. రోడ్డు ప్రమాదం వల్ల ఏడాదికి పైగా ఆటకు దూరంగా ఉన్నాడు. నిరుడు ఆటలోకి తిరిగొచ్చిన అతను.. ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో సిరీస్ సందర్భంగా గాయపడ్డాడు. పాదానికి తీవ్ర గాయమై రెండు నెలలకు పైగా ఆటకు దూరమై ఇటీవలే రీఎంట్రీ ఇచ్చాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సైతం గాయంతో ఏడాదికి పైగా ఆటకు దూరమైన వాడే. శస్త్రచికిత్స తర్వాత అతను ఒకప్పటిలా బౌలింగ్ చేయలేకపోతున్నాడు. ఇంగ్లాండ్‌లో ఆకట్టుకున్న పేసర్ ఆకాశ్ దీప్.. గాయంతో కొన్ని నెలలు ఆటకు దూరమయ్యాడు. తెలుగు కుర్రాడు, ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి అరంగేట్రం చేసిన ఏడాదిలోపే రెండుసార్లు గాయపడి జట్టుకు దూరమయ్యాడు. ఇలా టీమ్‌ఇండియాలో గాయాల బాధితుల జాబితా పెద్దదే. ఫాస్ట్ బౌలర్లకు గాయాల బెడద ఎప్పుడూ ఉండేదే. కానీ ఇప్పుడు వాళ్లు మాత్రమే కాక బ్యాటర్లూ తరచుగా ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో క్రికెటర్లు ఈ స్థాయిలో గాయాల పాలయ్యేవారు కాదు. అప్పటితో పోలిస్తే క్రికెట్ మ్యాచ్‌ల సంఖ్య బాగా పెరిగిన మాట వాస్తవం. పోటీ, ఒత్తిడి పెరిగిపోయింది. ప్రయాణాలు ఎక్కువయ్యాయి. కానీ ఈ తరం ఆటగాళ్ల లాగే ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతూ, ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్న ధోని, కోహ్లి, రోహిత్.. ఉత్తమ ఫిట్‌నెస్‌తో సాగారు. వారితో పోలిస్తే ఇప్పటి ఆటగాళ్లు సున్నితంగా తయారయ్యారన్నది స్పష్టం. టీమ్ ఫిట్‌నెస్ పెంచడంపై బీసీసీఐ ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరముందనడంలో సందేహం లేదు.

# అప్పుడు సచిన్- ధోనీ
# ఇప్పుడు రోహిత్- విరాట్

## సేమ్ టు సేమ్ జరుగుతుంది - 2027 వరల్డ్ కప్‌లో రోహిత్, కోహ్లీ ఆడాల్సిందే

### సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్ వ్యాఖ్యలు




టీమ్‌ఇండియా సీనియర్ స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చ జరుగుతోంది. 2027 వన్డే వరల్డ్?కప్ నాటికి వీరిద్దరూ జట్టులో ఉంటారా? లేక మేనేజ్?మెంట్ తప్పిస్తుందా? అనే సందేహాలు అందరిలోనూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రోహిత్, కోహ్లీ ఇద్దరూ 2027 వరల్డ్ కప్ ఆడాలని, వారి అవసరం టీమ్‌ఇండియాకు చాలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు సచిన్, ధోనీ పేర్లను ప్రస్తావించారు. అసలు జాంటీ రోడ్స్ ఏమన్నారు? సచిన్, ధోనీను ఎందుకు గుర్తుచేశారు? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

**వరల్డ్?కప్‌కు అదే ముఖ్యం! :** రోహిత్, కోహ్లీకు ఉన్న అనుభవం, మానసిక దృఢత్వం వెలకట్టలేనివని జాంటీ అన్నారు. "వరల్డ్?కప్ లాంటి మెగా టోర్నీల్లో కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు, ఒత్తిడిని తట్టుకునే మానసిక శక్తి కావాలి. అది వీరిద్దరి దగ్గర పుష్కలంగా ఉంది. అందుకే 2027 వరల్డ్ కప్‌లో వీరు ఆడాలని నేను కోరుకుంటున్నాను" అని రోడ్స్ చెప్పుకొచ్చారు. యువ ఆటగాళ్లు ఎంతమంది ఉన్నా, ఇటువంటి భారీ ఈవెంట్లలో సీనియర్ల పాత్రే కీలకమని ఆయన విశ్లేషించారు.

**సచిన్‌ఆధోనీలకు కూడా ఇలాగే జరిగింది! :** రిటైర్మెంట్ ఎప్పుడు తీసుకోవాలి అనే ప్రశ్నపై స్పందిస్తూ రోడ్స్ ఆసక్తికరమైన ఉదాహరణలు ఇచ్చారు. "గతంలో సచిన్ తెందూల్కర్, ఎంఎస్ ధోనీ విషయంలోనూ ఇలాంటి ప్రశ్నలే వచ్చాయి. ఎప్పుడు రిటైర్ అవ్వాలి? ఎప్పుడు ఆడాలి? అనేది పూర్తిగా వాళ్ల ఇష్టం. వాళ్లు పరుగులు చేస్తున్నంత కాలం, ఫిట్‌గా ఉన్నంత కాలం వాళ్లను జట్టులో సెలెక్ట్ చేయాల్సిందే. అనుభవం అనేది మార్కెట్లో దొరికే వస్తువు కాదు" అని రోడ్స్ గట్టిగా సమాధానం ఇచ్చారు. రోహిత్, కోహ్లీ ఇంకా పరుగులు సాధిస్తున్నారని, వారిని పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

**టెస్టులకు గుడ్‌ఆబై- వన్డేలపైనే ఫోకస్!** ఇక రోహిత్, కోహ్లీ కెరీర్ విషయానికి వస్తే, 2025 మే నెలలో వీరిద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ప్రతిష్టాత్మక 'ఆండర్సన్ తెందూల్కర్ ట్రోఫీ 2025'కి ముందే వీరు సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో మాత్రమే దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వన్డేలపైనే పూర్తిగా దృష్టి సారించి, 2027 వరల్డ్ కప్ ఆడాలనే కసి వీరిలో కనిపిస్తోంది. మరోవైపు, టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించింది. రోహిత్ ఇప్పుడు ఒక బ్యాటర్‌గా మాత్రమే జట్టులో కొనసాగుతున్నారు. కెప్టెన్సీ భారం లేకపోవడంతో రోహిత్ మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తాడని, ఇది 2027 వరల్డ్ కప్ మిషన్‌కు ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి జాంటీ రోడ్స్ వ్యాఖ్యలు రోహిత్, కోహ్లీ అభిమానుల్లో కొత్త జోష్ నింపాయి. మరి విరాట్, రోహిత్ ఫ్యూచర్?పై మేనేజ్?మెంట్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# అంధుల ప్రపంచ ఛాంపియన్లుగా మన తెలుగమ్మాయిలు

భారతీయ అమ్మాయిలు క్రికెట్‌లో రఫ్ఫాడిస్తున్నారు. ఈ ఒక్క నెలలోనే వన్డే ప్రపంచకప్‌తోపాటు టీ20 వరల్డ్?కప్? కూడా భారత్? సొంతమైంది. ఇటీవల అమ్మాయిలు వన్డే వరల్డ్?కప్ సాధించగా, ఆదివారం అంధ మహిళలు టీ20 ప్రపంచకప్ ఛాంపియన్లుగా నిలిచారు. ఈ విభాగంలో టీ20 వరల్డ్?కప్ జరగడం ఇదే తొలిసారి. అయితే వరల్డ్?కప్ గెలిచిన భారత జట్టును నడిపించిన కెప్టెన్ దీపిక ఎవరో కాదు, మన తెలుగమ్మాయే. ఆమెతోపాటు జట్టులో సభ్యురాలిగా ఉన్న కరుణ కుమారి కూడా తెలుగమ్మాయే. ఈ ఇద్దరూ భారత్?ను ఛాంపియన్?గా నిలపడంలో కీలక పాత్ర పోషించారు. ఇంతటి ఘనత సాధించిన వీళ్ల స్ఫూర్తిదాయక ప్రయాణం గురించి మీకు తెలుసా?

**ఐదు నెలల వయసులోనే!**

కెప్టెన్ దీపిక ఆంధ్ర- కర్ణాటక సరిహద్దులోని తంబాలహట్టికి చెందిన వ్యవసాయ కూలీలు చిక్కతిమ్మప్ప, చిత్తమ్మ దంపతుల కుమార్తె. వారి జీవితాల్లో వచ్చిన వెలుగుగా భావించి ఆమెకు ఆ పేరు పెట్టారు. కానీ ఆ ఆనందం ఐదు నెలల్లోనే విషాదంగా మారింది. చేతి వేలు గోరు తగలడం వల్ల 5 నెలల ప్రాయంలోనే దీపికకు ఒక కంటి చూపు పోయింది. దీంతో కొన్నాళ్లు బాధపడ్డారు. అయినా తమ కుమార్తెకు మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసం ఎంత కష్టమైనా పడాలని నిర్ణయించుకున్నారు.

తంబాలహట్టి సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం పరిధిలోకి వస్తుంది. సరిహద్దు గ్రామం కావడంతో దీపిక కర్ణాటకలో విద్యాభ్యాసం సాగించింది. నాలుగో తరగతి వరకు ఓ సాధారణ పాఠశాలలో చదువుకుంది. అంధురాలంటూ తోటి స్నేహితులు ఏడిపించడంతో తల్లిదండ్రులతో చెప్పి బాధపడేది. దీంతో కూతురు భవిష్యత్తు గురించి తల్లిదండ్రులకు ఆందోళనగా ఉండేది. తన కాళ్ల మీద తాను నిలిచేందుకు అన్ని విధాలా సాయపడాలనుకున్నారు.

**అలా టీమ్‌ఆఇండిఆయా కెప్టెన?గా!**

ఆ తర్వాత దీపికను మైసూరు అంధుల పాఠశాలలో చేర్పించారు. ఆర్థికంగా ఆమెకు అండగా నిలిచారు. ఇక చదువుతోపాటు ఎనిమిదో తరగతి తర్వాత నుంచి క్రికెట్లో శిక్షణ తీసుకుంది. పదో తరగతిలో ఉండగా అంధుల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సెంచరీ చేసింది. 2019లో జాతీయ అంధుల




మహిళల జట్టు ప్రారంభమైంది. అదే సమయంలో కర్ణాటక జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. ఆపై భారత జట్టులోనూ చోటు సంపాదించింది.

**%ు%లో జాబ్!**

2023లో దీపిక ఇంగ్లాండ్‌లో ప్రపంచ అంధుల మహిళల క్రికెట్ టీ20 వరల్డ్ గేమ్స్ లో పాల్గొంది. ఈ టోర్నీలో ఆమె రాణించింది. దీంతో క్రికెట్ కోటాలో ముంబయిలోని ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో ఉద్యోగం వచ్చింది. ఇక తాజా ప్రపంచకప్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా రాణించి జట్టు విజయంలో కీలకంగా మారింది. లీగ్ స్టేజ్?లో పాకిస్థాన్‌పై 45 పరుగులు, సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై 91 పరుగుల మెరుపు ఇన్నింగ్స్?తో జట్టును గెలిపించింది.

**కరుణ కుమారి జర్నీ ఇదీ**

ఈ ఛాంపియన్ జట్టులో ఉన్న ఇంకో తెలుగమ్మాయి పంగి కరుణ కుమారి. ఆమె తనకు ఊహ తెలిసినప్పటి నుంచి వైకల్యం ప్రతిభకు అడ్డంకి కాదనే విషయాన్ని నిరూపించాలనే తపనతో పెరిగింది. కరుణది అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలంలోని వంట్ల మామిడి గ్రామం. రాంబాయి- సంధ్య ఈమె తల్లిదండ్రులు. అయితే చిన్నప్పటినుంచే క్రికెట్? ఆడడం అంటే మహాఇష్టం. ఆట ఆడడానికి వెళ్లిన ప్రతీ సారి గాయాలతో తిరిగి వచ్చేదంట!

ఏడో తరగతి వరకు స్థానికి పాఠశాలలో చదువుకుంది. బ్లాక్? బోర్డు, పుస్తకాలలో అక్షరాలు గుర్తించలేక అవస్తపడేది. ఈ కారణంగా మధ్యలోనే చదువు ఆపేసింది.ఇలా చూపుతో ఇబ్బంది పడే వారికోసం విశాఖలో పాఠశాల ఉందని తెలుకుంది. అక్కడికి వెళ్లి చదువు కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంది. కానీ అది ఇంటికి దూరంగా హాస్టల్లో ఉండి చదువుకోవాల్సి ఉంటుంది. అందుకు కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పరిస్థితులకు భయపడకుండా, కష్టపడి ఇంట్లో ఒప్పించి విశాఖపట్నంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ విజువల్లీ ఛాలెంజ్?లో చేరింది.

**రోజూ గాయాలతోనే**

క్రికెట్?పై తనకున్న ఆసక్తి గుర్తించిన పాఠశాల కోచ్, శిక్షణ తీ?సుకుంటే మంచిగా ఆడొచ్చని సలహా ఇచ్చారు. ఎలాగైన ఆట నేర్చుకోవాలని తపన ఆమెలో పెరిగిపోయింది. తనది బి1 (80 శాతం అంధత్వం) విభాగం కారణంగా కేవలం శబ్దంతో మాత్రమే బంతి రాకను గుర్తించాల్సి ఉంటుంది. మొదట్లో అలా గుర్తించలేక రోజూ దెబ్బలతోనే కరుణ గ్రౌండ్ నుంచి బయటకు వచ్చేదట.

**70 బంతుల్లోనే 114 రన్స్‌ఆ**

హైదరాబాద్, బెంగళూరు, దిల్లీల్లో పలు మ్యాచ్‌లు ఆడి గెలిచింది. ఆ విజయాలే ఆమెకు భారత జట్టులో స్థానాన్ని కల్పించాయి. బెంగళూరులో ప్రపంచకప్ సెలక్షన్‌కు వెళ్లినప్పుడు 70 బంతుల్లో 114 పరుగులు చేసి తన టాలెంట్?ను నిరూపించుకుంది. అందులో ఆడేందుకు అవకాశం వచ్చాకా ఇంట్లో ఆర్థిక కష్టాలు వెంటాడాయి. దాంతో తన పరిస్థితి గురించి వివరిస్తూ కొంతమంది దాతల్ని సంప్రదించింది. వాళ్ల సహాయంతో భారత్ తరఫున టీ20 ప్రపంచకప్‌లో మెరిసింది.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## # పూరిసేతుపతి షూటింగ్ పూర్తి



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ చపూరిసేతుపతి షూటింగ్ పూర్తయింది. ఇంటెన్స్ మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రారంభమైన ఈ చిత్రం చిత్రీకరణ చివరి రోజు పూరి, విజయ్ సేతుపతి, చార్మీ కౌర్ మధ్య ఎమోషనల్ మూమెంట్స్ కి సంబంధించిన వీడియోను టీం విడుదల చేసింది. వీడియోలో, పూరి, మొత్తం యూనిట్‌తో కలిసి పనిచేయడాన్ని తాను ఎంతగా మిస్ అవుతున్నానో విజయ్ సేతుపతి తెలియజేస్తూ, ఈ ప్రయాణాన్ని మెమరబుల్, ఆనందకరమైన అనుభవంగా చెప్పారు. పూరి, చార్మీ తమ భావాలను పంచుకున్నారు. షూటింగ్ సమయంలో ఏర్పడిన బాండింగ్ ని తెలియజేశారు. విజయ్, పూరి జాకెట్ చాలా బాపుందని అభినందించడంతో ఫేర్ వెల్ కు ఫన్ టచ్ ని జోడించింది.

ఈ చిత్రాన్ని జెబి మోషన్ పిక్చర్స్ జెబి నారాయణరావు కొండ్రోల్లాతో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు, దునియా విజయ్ కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అర్జున్ రెడ్డి, యానిమల్ వంటి చిత్రాలలో బ్లాక్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చిన జాతీయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. బ్రహ్మాజీ , విటివి గణేష్ హిలేరియస్ పాత్రల్లో కనిపిస్తారు.

మొత్తం షూటింగ్ పూర్తయినందున, చిత్ర బృందం ప్రమోషన్‌లను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో విడుదలకు సిద్ధమవుతున్నందున ఈ సిమిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ త్వరలో రిలీజ్ చేయనున్నారు.

## సురేష్ బాబు పతంగ్ విడుదల

న్యూ టాలెంట్‌ను ఎంకరైజ్ చేయడంలో ఎప్పుడూ ముందుండే సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు తాజాగా 'పతంగ్' చిత్ర టీమ్‌తో చేతులు కలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రంను ప్రత్యేక్షంగా వీక్షించి, చిత్ర టీమ్‌ను ప్రశంసించిన ఆయన 'పతంగ్' చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తన సమర్పణలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. పతంగుల పోటీతో రాబోతున్న ఈ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బంద్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, డి.సురేష్‌బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్, అభిరుచి గల నిర్మాత డి.సురేష్‌బాబు సమర్పణలో రిలీజ్ కానుండటం ఆనందంగా ఉంది. ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. సినిమా చూస్తున్నంత సేపు ఆ పంతగుల పోటీ మీలో ఉత్సుకతను కలిగిస్తుంది. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం వుంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం వుంది. డిసెంబరు 25న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.



## ధర్మేంద్ర ఇక లేరు



బాలీవుడ్ హీ-మ్యాన్, షోలే నటుడు ధర్మేంద్ర ఇక లేరు. ఆయన సోమవారం (24 నవంబర్ 2025)న 89 సంవత్సరాల వయసులో మరణించారు. ఈ వార్తను ఆయన కుటుంబ ప్రతినిధి అధికారికంగా ధృవీకరించారు. డిసెంబర్ 8న తన 90వ పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడానికి కొద్ది రోజుల ముందు ధర్మేంద్ర మృతి చెందడం అభిమానులను కలచివేస్తోంది. ఫామ్ హౌస్‌లో నివాసం.. నిజానికి కొద్దిరోజులుగా ధర్మేంద్ర తీవ్ర అనారోగ్యంతో ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కథనాలొచ్చాయి. కొన్ని మీడియా చానెల్ లు అత్యుత్సాహంతో ధర్మేంద్ర మృతి చెందారని కూడా కథనాలు వెలువరించాయి. అయితే ఈ వార్తలను కుటుంబీకులు ఖండించారు. ఈనెల ఆరంభం పదిరోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స తీసుకోగా ధర్మేంద్ర ఆరోగ్యం మెరుగుపడింది. అనంతరం ఇంటికి తిరిగి వచ్చారు. ప్రస్తుతం ఆయన తన మొదటి భార్యతో కలిసి ముంబై ఔటర్‌లోని 100ఎకరాల సొంత ఫామ్ హౌస్ లో నివశిస్తున్నారని కూడా కథనాలొచ్చాయి. మీడియాపై ఫైర్.. ధర్మేంద్ర ఆస్పత్రిలో చికిత్సతో కోలుకున్న అనంతరం అతడిని జుహులోని బంగ్లాకు తీసుకుని వచ్చారు. ఆ తర్వాత మీడియా తప్పుడు కథనాలపై ధర్మేంద్ర సహచరి హేమమాలిని తీవ్రంగా విరుచుకుపడ్డారు. భాధ్యతారాహిత్యమైన కథనాలను ప్రచురించారని విరుచుకుపడ్డారు. హృదయాలను ఏలిన నటుడు.. ధర్మేంద్ర బాలీవుడ్ లో లెజెండరీ నటుడిగా మనసులను గెలుచుకున్నారు. ఆయన దశాబ్దాల కెరీర్ లో దాదాపు 300 పైగా చిత్రాలలో నటించారు. 1960లో దిల్ భీ తేరా హమ్ భీ తేరే చిత్రంతో నటనా జీవితాన్ని ప్రారంభించారు. అర్జున్ హింగోరానీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బలరాజ్ సాహ్నీ, కుంకుమ్ కీలక పాత్రలు పోషించారు. ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ షోలా ఔర్ షబ్నం, బాయ్ ఫ్రెండ్, అన్పధ్, బందిని, పూజా కే ఫూల్ లాంటి చిత్రాలలో ధర్మేంద్ర తన నటనతో ఆకట్టుకున్నారు. అయితే 1964 చిత్రం ఆయే మిలన్ కి బేలాలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రతో గొప్ప గుర్తింపు దక్కింది. అలాగే దేశభక్తి చిత్రం హకీకత్‌లోను తనదైన నటనతో ఆకట్టుకున్నారు. చుప్కే చుప్కే, డ్రీమ్ గర్ల్, ధరమ్ వీర్, మేరా గావ్ మేరా దేశ్ వంటి చిత్రాలలో మరపురాని నటనతో ప్రజల హృదయాలను ధర్మేంద్ర ఏలారు. ధర్మేంద్ర మరణించినా ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించి ఉంటారు. తన అవసాన దశ వరకూ, వయసు ఒక నంబర్ మాత్రమే అని నిరూపించిన ఆయన తన జీవితం తుదికంటా నటిస్తూనే ఉన్నారు. ఇటీవల శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వం వహించిన వార్ డ్రామా ఇక్కిసలోను ధర్మేంద్ర తన పాత్ర చిత్రణను పూర్తి చేసారు. ఇక్కిస్‌లో ఆయన మరణానంతరం కనిపిస్తాడు. ఈ చిత్రంలో షోలే సహనటుడు అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నందా కీలక పాత్రలో నటించాడు. బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మరణం సినీ పరిశ్రమలను దిగ్భ్రాంతికి గురిచేసింది. దిగ్గజ నటుడిని కోల్పోవడంపై అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఇప్పటికే శ్మశానవాటికకు చేరుకున్న వారిలో అమితాబ్ బచ్చన్, ఆమిర్ ఖాన్ ఉన్నారు. ధర్మేంద్ర కుమారుడు సన్నీ డియోల్ తండ్రి అంత్యక్రియలలో దిగులుగా కనిపిస్తున్న వీడియోలు ఇప్పటికేవ వైరల్ అయ్యాయి. ఈషా డియోల్ కూడా విచారవదనంతో కనిపించారు.



## బాలయ్య మూవీలో స్వింగ్ జరా

నందమూరి బాలకృష్ణ గత రెండు మూడు సంవత్సరాలుగా ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. ఆయన నుంచి వచ్చిన సినిమా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా ఉంటుంది అని అభిమానులు చాలా ఆనందంగా కామెంట్స్ చేస్తూ ఉన్నారు. బాలకృష్ణ గత చిత్రం డాకు మహారాజ్ కి మంచి స్పందన వచ్చింది. ఆ సమయంలో ఉన్న పరిస్థితుల కారణంగా సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు చేయలేక పోయింది. కానీ 2025 కి మంచి స్టార్టింగ్‌ను డాకు మహారాజ్ ఇచ్చిందని, కచ్చితంగా ఫ్యాన్స్ మూవీ అంటూ ఆ సినిమా గురించి రిపోర్ట్ వచ్చింది. 2025లోనే అఖండ 2 సినిమాతో బాలకృష్ణ రాబోతున్నాడు. అనుకోని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చిన డాకు మహారాజ్ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టిన విషయం తెల్సిందే. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ... మరో వైపు బాలకృష్ణ తన తదుపరి సినిమాకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. తనకు హిట్ ఇచ్చిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ తదుపరి సినిమాకు రెడీ అవుతున్నాడు. అఖండ 2 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో ఆ సినిమాను ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ జరిగినట్లు సమాచారం అందుతోంది. ఇటీవల సినిమా గురించి అధికారిక ప్రకటన రావడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. బాలకృష్ణను జనాలు ఎలాగైతే చూడాలి అనుకుంటారో గోపీచంద్ మలినేని అలాగే చూపిస్తాడు అనే నమ్మకం ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఒక పీరియాడిక్ మూవీ అని, చారిత్రాత్మక మూవీ అంటూ వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి ఆ విషయమై ఎలాంటి క్లారిటీ మాత్రం రాలేదు. బాలకృష్ణ అఖండ 2 సినిమా రిలీజ్... ఇటీవలే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబోలో రూపొందుతున్న సినిమాలో నయనతార రాణి పాత్రలో కనిపించబోతుంది అంటూ ప్రకటన వచ్చింది. బాలకృష్ణతో మరోసారి నయనతార సినిమా చేసేందుకు సైన్ చేయడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ సినిమా కోసం తమన్నాతో సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. బాలయ్య సినిమాలో మాస్ ఆడియన్స్ కోసం ఐటెం సాంగ్‌ను పెట్టడం చాలా కామన్ విషయం.

## 'దక్షిణ కాళీ' ట్రైలర్

శ్రీనిధి క్రియేషన్స్ పతాకంపై అర్చన అమ్మ వారిగా ప్రధాన పాత్రలో తోట కృష్ణ, చంద్రగిరి సుబ్బు, ప్రియాంక శ్రీ, చంద్రకళ, నటీనటులుగా తోట కృష్ణ దర్శకత్వంలో మీసాల వాణి నిర్మిస్తున్న చిత్రం "దక్షిణ కాళీ". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర ట్రైలర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి



నటుడు శివాజీరాజా, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ఈసీ మెంబర్ పద్మిని ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ.. ఎంత దమ్ముంటే ఒక లేడీ ఈ సినిమా తీస్తారండి. డబ్బు కాదు ముఖ్యం దమ్ము కావాలి. ఆ కాళీమాతే ఆవిడని ఆవహించి ఈ సినిమా తీసిందేమో అన్నట్టుంది ఈ సినిమా ట్రైలర్. అలాగే ఇందులో నటించిన అర్చన అద్భుతంగా నటించింది. హీరో హీరోయిన్స్ చక్కటి నటనను ప్రదర్శించారు. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా డైరెక్టర్ కృష్ణకి, నిర్మాత మీసాల వాణికి ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## ప్రేక్షకుల కేరింతలతో "రాజా సాబ్" థియేటర్స్ మార్మోగుతాయి- డైరెక్టర్ మారుతి

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్



వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా మ్యూజిక్ ప్రమోషన్స్ తో ఈ సెలబ్రేషన్స్ ను బిగిన్ చేశారు మూవీ టీమ్. "రాజా సాబ్" సినిమా ఫస్ట్ సాంగ్ 'రెబల్ సాబ్'ను హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ – మీ మొహాల్లో ఈ నవ్వు చూడటం కోసమే కష్టపడుతున్నాం. మా టీమ్ అంతా పడేది మామూలు కష్టం కాదు. ఈ సినిమాతో పండక్కి మీరంతా కాలర్ ఎగరేసుకుంటారు అని చెప్పను. ఎందుకంటే ఈ సినిమాకు ప్రభా స్‌గారి కటౌట్‌కు అది చాలా చిన్న మాట. మీ మనసుల్లోకి రెబల్ గాడ్ అని ఎలా వచ్చిందో తెలియదు. కానీ నేనిప్పుడు ఆ రెబల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. చిన్న కాలేజ్‌లో చదివే వాడిని, అలాంటిది ఆయన నీకు టాలెంట్ ఉంది రమ్మంటూ తన యూనివర్సిటీలోకి ఆహ్వానించారు. నాకు అర్హత ఉందో లేదో తెలియదు కానీ ఆయన యూనివర్సిటీలోకి వెళ్లాక ఆయనను అర్థం చేసు కుంటూ ప్రతి రోజూ ఆయన ఫోటో జేబులో పెట్టుకుని వర్క్ చేస్తున్నా. ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే ఎలాంటి వాడైనా టాప్ డైరెక్టర్ అయిపోతాడు. అందులో డౌట్ లేదు. కల్మషం లేని మనస్తత్వం, ప్రేమతోనే అందరినీ దగ్గర చేసుకుంటాడు. రెండేళ్లు ఆయనతో ట్రావెల్ చేస్తున్నానంటే నేను అదృష్టవంతుడిని అనుకుంటా. మీ కేరింతలతో "రాజా సాబ్" థియేటర్స్ మార్మోగు తాయి. నేను ప్రతి రోజూ ఆ ఎగ్జైట్ మెంట్ చూస్తున్నా. మీ లాంటి అభిమానులను ఊహించుకునే వర్క్ చేస్తున్నా. దాదాపు 12 ఏళ్ల తర్వాత ప్రభాస్ గారు ఇలాంటి పాట చేశారంటే అది కేవలం మన కోసమే. ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్ గారికి ఫస్ట్ మనమంతా థ్యాంక్స్ చెప్పాలి. ఎంతో ఎఫర్ట్స్ పెట్టి పండక్కి "రాజా సాబ్" సినిమాను మన ముందుకు తీసుకొస్తు న్నారు. ప్రభాస్ ఇచ్చిన కంఫర్ట్, ప్రోత్సాహం వల్లే ఇంత బాగా మూవీని రూపొందించగలిగాను. ముగ్గురు హీరోయిన్స్‌తో ప్రభాస్ పర్ ఫార్మెన్స్, వారి కెమిస్ట్రీ స్క్రీన్ మీదే చూడాలి. అభిమానులు నాపై పెట్టుకున్న హోప్స్‌కు ఒక పర్సెంట్ ఎక్కువే ఇస్తా. మేము ఒక్కొక్క టిగా ఇవ్వబోయో కంటెంట్‌తో మీరంతా రిలీజ్ ముందు వరకు రెబల్ ఆరాలో ఉంటారు.

## బాలయ్య బాబు విశ్వరూపం చూస్తారు

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2, 3 రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'అఖండ 2' ఫైట్స్ ఎంత కొత్తగా ఉండబోతున్నాయి ?**

అఖండకి మించిన అంచనాలు 'అఖండ 2 పై ఉన్నాయి. అఖండలో బాలకృష్ణ పాత్రని అఖండగా పరిచయం చేశారు. ఇందులో డైరెక్టర్ బోయపాటిగారు బాలయ్య విశ్వరూపం చూపించారు. భగవంతుడి శక్తిని తీసుకున్న హీరో పాత్రని ఢీకొనాలంటే ప్రత్యర్థి క్యారెక్టర్ కూడా స్ట్రాంగ్‌గా ఉండాలి. అలాంటి విలన్ క్యారెక్టర్‌లో ఆది పినిశెట్టి గారు కూడా అద్భుతంగా నటించారు. డైరెక్టర్ గారు చాలా కొత్త గెటప్ ఇచ్చారు. అతని దగ్గర నెగిటివ్ ఎనర్జీ ఉంటుంది. పాజిటివ్ ఎనర్జీ అఖండ పాత్రలో ఉంటుంది. అలాంటి రెండు శక్తులు మధ్య యాక్షన్ ని చాలా కొత్తగా కంపోజ్ చేయడం జరిగింది.

అఖండకి మించిన స్పాన్, కాన్వాస్ ఈ సినిమాలో ఉన్నాయి. ఈ సినిమాని పాన్ ఇండియా లెవెల్ లో తీయాలని డైరెక్టర్ గారు మొదటి నుంచే మనసులో పెట్టుకొని ప్రతిదీ చాలా గ్రాండ్ గా తీర్చిదిద్దారు. చాలా హోంవర్క్ చేశారు. ప్రతి చిన్న విషయంలో 100% ఎఫర్ట్ పెట్టారు. అందరం ప్రేక్షకులకి ఒక గొప్ప సినిమాని ఇవ్వాలనే ఉద్దేశంతో చాలెంజిగా తీసుకొని ఈ సినిమా చేయడం జరిగింది. ప్రేక్షకులు అభిమానులు 100% అంచనాలు పెట్టుకుంటే వెయ్యిశాతం ఆ అంచనాలను అందుకునేలా ఈ సినిమా ఉంటుంది.

టీజర్ ట్రైలర్లో గన్ త్రిశూలంతో ఉన్న యాక్షన్ సీక్వెన్స్‌ని చూసే ఉంటారు. మామూలుగా గన్ కే ఒక పవర్ ఉంటుంది. ఆ గన్ కి ఒక త్రిశూలం పవర్, శివుని శక్తి తోడైతే ఎలా ఉంటుందో ఆ పవర్ తో యాక్షన్ సీక్వెన్స్‌ని కంపోజ్ చేయడం జరిగింది.

ఓంకారం శక్తి, శివ శక్తిని గుండెల్లో నింపు కుంటే జీవితం ఎంత ఆనందంగా, అద్భు తంగా జరుగుతుందనే విషయాన్ని డైరెక్టర్ బోయపాటి చాలా అద్భుతంగా చెప్పారు.

**మీ యాక్షన్ కంపోజి షన్ చూసిన తర్వాత బాలయ్య గారు ఎలాంటి కాంప్లిమెంట్స్ ఇచ్చారు?**

బాలయ్య బాబుతో మేము ఎప్పటినుంచో వర్క్ చేస్తున్నాము. మేము అంటే బాబు గారికి చాలా నమ్మకం. మేము సింహ లెజెండ్ లాంటి మాస్ క్యారెక్టర్స్‌కి ఫైట్స్ డిజైన్ చేశాము. అలాంటి ఒక క్యారెక్టర్‌కి ఒక డివైన్ ఎనర్జీ తోడైతే ఎలా ఉంటుందో ఆ ఎనర్జీ ని తీసుకుని మేము ఇందులో ఫైట్స్ కంపోజ్ చేశాం. సినిమాలో యాక్షన్ మీరు చూస్తున్నప్పుడు గూజ్బంప్స్ వస్తాయి.



బాలయ్యగారు ఒక అద్భుతం. మేము మంచులో నాలుగు ఐదు కోట్లు వేసుకుని సూట్ కి వెళ్లేవాళ్లం. బాబు గారు క్యారెక్టర్ తగ్గట్టు స్లీవ్ లెస్‌లో ఆ మంచులో నిలబడి అద్భుతమైన యాక్షన్ చేశారు. ఒక పాత్రలో అంతగా లీనమైపోయే నటుడు, పాత్ర కోసం ప్రాణా లు పెట్టే బాలకృష్ణని లాంటి నటుడు మనకు ఉండడం మనందరికీ గర్వకారణం.

ఈ సినిమా చూసిన తర్వాత బాలకృష్ణ గారి తప్పితే ఈ క్యారెక్టర్ ని ఇంకెవరు చేయలేరని చెప్పొచ్చు. బాలయ్య గారిని షూటింగ్లో ఎదురుగా చూస్తున్నప్పుడు ఒక దైవ శక్తిని చూస్తున్నట్టుగా ఉండేది.

**నిర్మాతల గురించి?**

14 రీల్స్ గోపి కి రామ్ కి ధన్యవాదాలు. అఖండకు మించి డబల్ త్రిబుల్ స్పాన్ ఉన్న సినిమా ఇది. మొదటి నుంచే పాన్ ఇండియా స్థాయిలో అద్భుతంగా ఉండాలని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో అద్భుతంగా తీసుకువెళ్లాలని ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌ని గొప్పగా తీసేలా ప్రోత్సహించారు. మన దేశమే కాదు ప్రపంచ దేశాలు కూడా శివుడు శక్తి ఇంత అద్భుతంగా ఉంటుందా అని గర్వపడేలా ఈ సినిమా ఉండబోతుంది.

## ద్రౌపది దేవీగా రక్షణ ఇందుచూడన్

నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పొరే షన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2'. ఈ మూవీని మోహన్. జి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. హీరోయిన్ రక్షణ ఇందుచూడన్ పోషిస్తున్న ద్రౌపది దేవీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ద్రౌపది దేవిగా రక్షణ ఎంతో గాంభీర్యంగా, ఎంతో హుందాగా కనిపిస్తు న్నారు. ఆమె కట్టూబొట్టూ, ఆహార్యం ఇలా అన్నీ కూడా మెప్పించేలా ఉన్నాయి. వెనకాల బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న సెట్ వర్క్‌ని చూస్తుంటే సినిమా స్కేల్ ఏంటో అర్థం అవుతోంది. భారీ బడ్జెట్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత గొప్పగా ఈ మూవీని నిర్మిస్తున్నా డని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి ఫిలిప్ ఆర్ సుందర్ కెమెరామె న్‌గా, దేవరాజ్ ఎస్ ఎడిటర్‌గా, ఎస్ కే ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇక పోరాట సన్నివేశాల్ని యాక్షన్ సంతోష్ భారీ ఎత్తున కంపోజ్ చేస్తున్నారు.



## మహా శివరాత్రికి 'స్వయంభు'

పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్, ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకులను ఆకర్షించబోతున్నాడు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్‌కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్-ఇండియా విజన్‌తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది. మేకర్స్ భారీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. రెండు సంవత్సరాల ప్రయాణం, 170 రోజుల ఇంటెన్స్ షూటింగ్ తర్వాత ఈ మహత్తర చిత్రీకరణ పూర్తి చేసిందని టీం గర్వంగా ప్రకటించింది. భారతదేశపు వైభవ మైన చరిత్రను, మహోన్నతతను సెలబ్రేట్ చేస్తూ రూపొందుతున్న 'స్వయంభు' చిత్రం ఈ మహాశివరాత్రి ఫిబ్రవరి 13, 2026న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044